ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 275 పేజీలు: 12 వెల: 8.00

జార్ఖండ్‌లో ఇండియా కూటమి సీట్ల పంపకాలు

రష్యాపై క్షిపణులు ప్రయోగిస్తాం: జెలెన్‌స్కీ

9లో

# ఐదేళ్లలో అన్నీ సిమెంటు రోడ్లు



శనివారం పరవాడలో మరమ్మతులు ప్రారంభిస్తూ రోడ్‌రోలర్‌ను నడిపిన సిఎం చంద్రబాబు

## సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు అదృశ్యం

## రహదారుల మరమ్మతులకు రూ. 860 కోట్లు

## 76 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు

## అనకాపల్లి జిల్లా పరవాడలో సిఎం చంద్రబాబు

**అనకాపల్లి, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో వున్న రోడ్లన్నింటినీ వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులుగా రూపొందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. సంక్రాంతికి ఇతర ప్రాంతల నుంచి రాష్ట్రానికి వచ్చేవారు తమ రాష్ట్రంలోని రోడ్లను చూసి గర్వపడే విధంగా రోడ్లు ఉండాలని అధికారులకు స ్పష్టం చేశారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.860కోట్లతో చేపట్టిన గుంతలు లేని రహదారులు కార్యక్రమానికి ముఖ్యమంత్రి అనకాపల్లి జిల్లా పరవాడలో శనివారం శ్రీకారం చుట్టారు. వెన్నెలపాలెం జంక్షన్ వద్ద రోడ్ల మరమ్మత్తుల పనుల శిలాఫలకం ఆవిష్కరించి తానే స్వయంగా యంత్రాన్ని ఆపరేట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సమావేశంలో రాష్ట్రంలో రోడ్లు మౌలికవసతుల కల్పనకోసం కూటమి ప్రభుత్వం చేపట్టనున్న భవిష్యత్తు కార్యాచరణను వివరించారు. సంక్రాంతి సమయంలో రోడ్లపైకి డ్రోన్లను పంపించి గుంతలను తనిఖీ చేయిస్తామని చెప్పారు. సకాలంలో రోడ్ల పనులను పూర్తి చేయని కాంట్రాక్టర్లను వదిలిపెట్ట బోమని స్పష్టంచేశారు. గత ఐదేళ్లలో రోడ్లన్నీ నరకానికి రహదారులుగా తయారయ్యారని >>2



శనివారం విశాఖ రిషికొండలోని ప్యాలెస్‌ను అధికారులతో కలసి సందర్శించిన సిఎం చంద్రబాబు

## పర్యావరణ కాలుష్యాన్ని పెంచిన దీపావళి

### ఢిల్లీ, హర్యానా, యుపిల్లో భారీగా వాయుకాలుష్యం

**న్యూఢిల్లీ, నవంబరు 2:** పంజాబ్, హర్యానా రాష్ట్రాల సరిహద్దుల్లో వరిదుబ్బులు కాల్చడంద్వారా పెరుగుతున్న వాయుకాలుష్య నివారణకు సాక్షాత్తూ సర్వోన్నత న్యాయస్థానం కూడా జోక్యంచేసుకున్నా పరిస్థితుల్లో మార్పులు రాలేదు. ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో దీపావళి సందర్భంగా వాయుకాలుష్యం మరింతగా పెరిగిపోయింది. గడచిన రెండురోజులవరకూ సరిహద్దుల్లో వరి దుబ్బులు మండించడంవల్ల వచ్చిన కాలుష్యానికి దీపావళి తోడయింది. ఢిల్లీలో బాణాసంచా కాల్పులపై నిషేధం ఉన్నప్పటికీ ప్రజలు లెక్కచేయలేదు. పెద్దమొత్తంలో బాంబులు, ఇతర సామగ్రిని కాల్చ చడంతో వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరింది. దీనితో వాయు నాణ్యత దారు >>2

## 'దీపం' పథకం పేద మహిళలకు వరం

### -మంత్రి నాదెండ్ల

**తిరుపతి కార్పొరేషన్, నవంబరు 2, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి, సాధికారతకు కట్టుబడి ఉంటుందని, దీపం 2.0 పథకం పేద మహిళలకు వరం అని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక చెన్నారెడ్డి కాలనీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ ఆవరణ నందు ఏర్పాటు చేసిన దీపం 2.0 కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కూపంలో నెట్టివేశారని అన్నారు. ముఖ్యమంత్రి పేద మహిళలు కట్టెల పొయ్యితో వంట చేయడం వలన వారికి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయనే ఉద్దేశ్యంతో వారికి ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు దీపం 2 పథకం కింద లబ్ధి చేకూరుస్తున్నారని తెలిపారు. 2014 - 2019 సంవత్సరంలో కూడా దీపం పథకం కింద పేద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా నుండి ప్రారంభించారని, ఆ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఈ పథకం పట్ల ఎంతో హర్షం వ్యక్తం చేశారన్నారు. జెసి శుభం బన్సల్ మాట్లాడుతూ దీపం 2 పథకం పేదలకు అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు ఈకేవైసి ఇబ్బందులు ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించి అర్హులైన అందరికీ దీపం 2 పథకం లబ్ధి చేకూరేలా చూడాలని సూచించారు. అనంతరం మంత్రి అధికారులతో కలిసి లబ్ధిదారులకు దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేసారు.



# విజయవాడ, విశాఖలో 'మెట్రో'కు చర్యలు

- రూ. 42,362 కోట్లతో ప్రతిపాదనలు
- విజయవాడలో మొదటిదశ రెండు కారిడార్లు, విశాఖలో మూడు కారిడార్లు
- నిధుల కోసం కేంద్రాన్ని కోరాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, విశాఖపట్టణాల్లో మెట్రోరైలు ప్రాజెక్టులను చేపట్టేందుకు రూ.42,362 కోట్లు సమకూర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపినటు సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 2024 ధరలను అనుసరించి రూ.42,362 కోట్లు సమకూర్చాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. "ఎక్స్" వేదికలో ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు తెలిపారు.ఇందుకు సంబంధించిన అధికారులతో పలు పర్యాయాలు నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో ఆయన కీలకంశాలు తెలిపారు. ఎపి పునర్విభజన చట్టం -2014 ప్రకారం మెట్రోరైలు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇవ్వాల్సి వుంది. విజయవాడలో రెండు దశల్లో మూడు కారిడార్ల పనులను రూ.25,130 కోట్లుకు ప్రతిపాదనల్లో అంచనా వేసారు.విజయవాడలో మొదటి దశలో పండిట్ నెహ్రు బస్‌స్టేషన్ నుంచి గన్నవరం వరకు కారిడార్-2లో పండిట్ నెహ్రు బస్ట్ స్టేషన్ నుంచి పెనమలూరు వరకు నిర్మిస్తారు. మొత్తంగా రెండు మెట్రో కారిడార్ల పొడవు 38.40 కిలో మీటర్లు ఉంటుంది.

వీటికి 2024 ధరల ప్రకారం అంచనా వ్యయం రూ.11,009 కోట్లు, ఇందుకు 91 ఎకరాల భూమి అవసరమవుతుంది.ఇందుకు వ్యయం రూ.1,152 కోట్లుగా ప్రతిపాదనలో అంచనా వేసారు.రెండో దశలో విజయవాడ పండిట్ నెహ్రు బస్‌స్టేషన్ నుంచి అమరావతి పొడవు 27.80 కిలో మీటర్లు ఉంటుంది.అంచనా వ్యయం రూ.14,121 కోట్లుగా ఉంది.అవసరమయ్యే భూమి 61 ఎకరాలుగా ఉంది. వ్యయం రూ.742కోట్లుగా ఉంది.విశాఖలో రెండు దశల్లో నాలుగు కారిడార్ల పనులను రూ.17,232 కోట్లు అవసరమని అంచనా వేసింది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశలో కారిడార్-1లో స్టీల్ ప్లాంటు గేటు నుంచి కొమ్మాది కూడలి,కారిడార్-2 గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు, కారిడార్-3 తాటిచెట్లపాలెం నుంచి చిన వాల్తేరు వరకు ఉంటాయి. మూడు కారిడార్లు పొడవు 46.23 కిలో మీటర్లు ఉంటుంది.అంచనా వ్యయం రూ.11,498 కోట్లు, అవసరమయ్యే భూమి 99.75 ఎకరాలు, వ్యయం రూ.882 కోట్లుగా అంచనా వేసారు.

ఇక రెండవ దశలో కొమ్మాది నుంచి బోగాపుపురం విమానాశ్రయం వరకు మెట్రో లైను 30,67 కిలో మీటర్లు నిర్మిస్తారు.ఇందుకు అంచనా వ్యయం రూ.5,734 కోట్లు,ఇందుకు అవసరమయ్యే భూమి 6.13 ఎకరాలు అసవసరమవుతుంది, వ్యయం రూ.23కోట్లుగా అంచనా వేసారు. ఎపి పునర్విభజన చట్టం -2014 ప్రకారం మెట్రో రైలు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రమే నిధులివ్వాలని, రెండు నగరాల్లో కలిపి 258 ఎకరాల భూసేకరణకు అయ్యే రూ.2,799 కోట్లు మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిసింది. >>2



## 25 నుంచి శీతాకాల పార్లమెంటు

### వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించే అవకాశం

**న్యూఢిల్లీ, నవంబరు 2:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈనెల 25వ తేదీనుంచి ప్రారంభం అయి డిసెంబరు 20వ తేదీవరకూ జరుగుతాయని వెల్లడి అయింది. ఈసారి శీతకాల సమావేశాల్లో వన్‌నేషన్, వన్ ఎలక్షన్ ప్రతిపాదనపై చర్చలు తీవ్రస్థాయిలో జరిగే అవకాశం ఉంది. అలాగే వక్ఫ్‌సవరణ చట్టాల బిల్లుపైనా చర్చలుజరిగే అవకాశం ఉంది. అంతకుముందే హోం మంత్రి >>2



శనివారం కర్నూలు-బళ్లారి రహదారిపై రాస్తారోకో చేస్తున్న ప్రజలు

# యురేనియం తవ్వకాలపై ప్రజల తిరుగుబాటు

## ఆత్మహత్యలకైనా వెనుకాడబోమని హెచ్చరిక

### 12 గ్రామాల ప్రజలు మూడు గంటలు రాస్తా రోకో

### మద్దతు తెలిపిన ఎమ్మెల్యే విరూపాక్షి

**దేవనకొండ,నవంబరు 2,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాల అనుమతులు నిలుపుదల చేయాలంటే రోజురోజుకు ఉప్పెనలా ఉద్యమం ఎగసిపడుతుంది. శనివారం కప్పట్రాళ్ల స్టేజ్ వద్ద యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా కర్నూలు-బళ్లారి రహదారిపై 12గ్రామాల నుండి వేలాదిమంది ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి 3గంటల పాటు రాస్తారోకో చేపట్టారు. టిడిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సిఎం డౌన్..డౌన్.. అంటూ నినాదాలు చేశారు. ఈ రాస్తారోకోకు మద్ద తుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య, నెల్లిబండ, బంటుపల్లి,కరివేముల,తెర్నేకల్,కప్పట్రాళ్ల,కోటకొండ,బండపల్లి,బేతపల్లి,చెల్లెలచెలిమిల,జిల్లెడుబుడకల సర్పంచ్‌లు,ఎంపిటిసిల,వైసిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ 2017లోనే ప్రజలను మభ్యపెట్టి కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టు పరిధిలో యురేనియం పరిశోధనలకు 9బోర్ల తవ్వకాలకు టిడిపి ప్రభుత్వంలోనే చేపట్టడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయన్నారు.

యురేనియం తవ్వకాలు చేపడితే వాయుకాలుష్యంతోపాటు ప్రజలు తీవ్రఅనారోగ్యాలకు గురవుతారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి యురేనియం తవ్వకాలపై అనుమతులు రద్దు చేయాలని లేనిపక్షంలో ప్రజలతో కలిసి తవ్వకాలు నిలుపుదల చేసేంతవరకు పోరాడుతామన్నారు. రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతూ కప్పట్రాళ్ల ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు జరుగకుండ ప్రజలపక్షాన ఉండి పోరాడుతామని పేర్కొన్నారు. పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్ ఆందోళన కార్యక్రమానికి వచ్చి ఎమ్మెల్యే విరుపాక్షి ప్రజలతో >>2

# స్టార్టప్ హబ్‌గా ఎపి

## పెట్టుబడులకు అనుకూల వాతావరణం

## జాప్యం లేకుండా అనుమతులు: మంత్రి లోకేష్



**విజయవాడ నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాబోయే రోజుల్లో ఎపి స్టార్టప్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారవుతోందని రాష్ట్ర విద్య, ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందన్నారు. అమెరికాలో పర్యటిస్తున్న నారా లోకేష్ యూఎస్-ఇండియా బిజినెస్ కౌన్సిల్, ఇండియాస్పోరా, సేల్స్‌ఫోర్స్‌తో పాటు గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో వేర్వేరుగాసమావేశమై మాట్లాడారు. సువిశాలమైన తీరప్రాంతం విస్తృతమైన రోడ్లు, జల, వాయు రవాణా మార్గాలతో పాటు ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉంది. కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునేవారికి ఇదే మించి సమయం అన్నారు.

పరిశ్రమలకు అవసరమైన వాతావరణం ఏర్పరుస్తున్నాం. జాప్యం లేకుండా అనుమతుల కోసం ఆర్థికాభివృద్ధి బోర్డును పునరుద్దరించాం. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా అనంతపురంలో ఆటోమొబైల్, కర్నూలులో రెన్యుబుల్ ఎనర్జీ విశాఖలో ఐటీ ఫార్మా, వైద్య పరికరాల తయారీ ప్రకాశంలో బయోవ్యాయల్ గోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని నిర్ణయించాం. అంతర్జాతీయ స్థాయి నిపుణులను తీర్చిదిద్దేందుకు ఎఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. అన్నివిధాలా అనుకూల వాతావరణం నెలకొన్న ఏపీలో పెట్టుబడులు పెట్టాలి అని వారిని కోరారు. ఈ గవర్నెన్స్ పబ్లిక్ సర్వీసెస్ స్మార్ట్‌సిటీ కార్యక్రమాల అమలుకు మీ సహకారం కోరు తున్నాం. విశాఖపట్నంలో ఆర్ అండ్ డి సెంటర్‌ను ఏర్పాటుచేయండి అని సేల్‌ఫోర్స్ ప్రతిని >>2

## చిన్నారిని చిదిమేసిన కిరాతకుడు

### మూడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య



హంతకుడు సుశాంత్(ఫైల్)

**వడమాలపేట, నవంబరు 2 ప్రభాతవార్త:** అభం, శుభం తెలియని మూడేళ్ల బాలికకు మాయ మాటలు చెప్పి తీసుకెళ్లి అత్యాచారం చేసి చంపేసిన దారుణ సంఘటన తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఏఎం పురం పంచాయతీలోని యానాది కాలనీలో జరిగింది. బంధువు వరుసకు మామ అయిన యువకుడే చాక్లెట్లు కొనిస్తానని తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టాడు. బాధితుల, పోలీసుల కథనం మేరకు... శుక్రవారం గ్రామంలో బంధువుల ఇంటికి స్లాబ్ వేస్తుండగా పాప తండ్రితో పాటుగా, బంధువులతో కలసి నాగరాజు అలియాస్ సుశాంత్ పనికి వెళ్లారు. స్లాబ్ పూర్తయిన తరువాత ముగ్గురు కలసి మద్యం సేవించారు. ఇంటికి వస్తుండగా పాప తండ్రి కిందపడడంతో గాయపడ్డాడు.

అతనికి కట్టుకట్టించేందుకు పాపతల్లి సాయంత్రం పుత్తూరు సమీపం ఈసలాపురంకు తీసుకెళ్లారు. ఆ సమ యంలోవారికుమార్తె మూడు సంవత్సరాల చిన్నారి ఇంటిముందు ఆడుకుంటూఉంది. మద్యం మత్తులో ఉన్న సుశాంత్ (22) >>2

# ఇక హిందువులకే కొండపై కొలువు!

## టిటిడిలో కీలక ప్రక్షాళనకు సిద్ధం

## పవిత్రతకే ప్రాధాన్యమివ్వనున్న కొత్త బోర్డు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచప్రఖ్యాతి గాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో రానున్న రోజుల్లో కీలక నిర్ణయాలు దిశగా అడుగులు పడనున్నాయా! ఇప్పటికే వ్యవస్థ నిర్వీర్యం అయ్యి తిరుమల పవిత్రతను దెబ్బతీశారనే ఆరోపణలతో పూర్తిస్థాయిలో వ్యవస్థలో కీలక ప్రక్షాళన చేపడతారా అనే ప్రశ్నలకు టిటిడి ఉద్యోగుల్లో అవుననే సమాధానం వినిపిస్తోంది. అంతేగాక దేవదేవుని పవిత్రతను దెబ్బతీసిన, పలు రకాలుగా వడ్డీకాసులవాని ఖజానాకు గండివేసిన వారిపై చర్యలకు ఉపక్రమిస్తారా అనే వ్యాఖ్యల చర్చ మొదలైంది. కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రతను మరింతగా కాపాడేందుకు నూతనంగా ఏర్పాటుకానున్న ధర్మకర్తలమండలి కీలక నిర్ణయాలు తీసుకుని, ఆదిశగా పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు చర్యలు తీసుకోనుందనే విషయం వినిపిస్తోంది. ఇప్పుడు ఈ విషయాలన్నీ టిటిడి బోర్డు తాజాచైర్మన్‌గా నియమితులైన బిఆర్ నాయుడుకూడా తనఅనుచరులతో, మఠాధిపతులు, పీఠాధిపతులతో చర్చించి ఆ దిశగా అడుగు లేసేందుకు సన్నద్ధమవుతున్నారనేది తెలుస్తోంది. ఇప్పటికే గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో టిటిడి పాలనవ్యవహారాలు భ్రష్టుపట్టించారనే ఆవేదన కూడా వెలిబుచ్చారంటే పరిస్థితి ఏంటనేది తెలుస్తుంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ఏడుకొండల వెంకన్నకు ఉన్న ఆస్తులను గుర్తించి పరిరక్షించాలనే తొలిప్రాధాన్యతతో బాటు తిరు >>2



రిషికొండ ప్యాలెస్‌లోని ఓ దృశ్యం

# కొండపై కొలువు!

>>మలలో హిందూ ఉద్యోగులే పనిచేయాలనే ఆయన ఆలోచనతో ఉన్నారు. టిటిడి వైద్య సంస్థలు, ఆస్పత్రుల్లో అవసరమైన కనీస వైద్యసదుపాయాలు మెరుగుపరచడం, ఉద్యోగులకు నాణ్యమైన వైద్యసేవలందించే దిశగా ఆయన పనితీరు సాగించనున్నారనేది ఇప్పటికే టిటిడిలో చర్చ మొదలైంది. శ్రీవేంకటేశ్వరస్వామి ప్రథమ సేవకుడిగా ప్రమాణస్వీకారంచేసిన తరువాత వారం రోజుల్లో టిటిడిలో కీలక ప్రక్షాళన చేపట్టేందుకు కూడా ఆయన కార్యాచరణ రూపొందించుకున్నారనేది తెలుస్తోంది. ఇప్పటికే పలురకాలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు, ఉద్యోగులు, ఇంజనీరింగ్ విభాగం పనితీరు, నిధులు వ్యయం, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగం దర్యాప్తు అంశాలపై స్వయంగా ఛైర్మన్ హోదాలో ఆయన పర్యవేక్షించనున్నారనేది సమాచారం. సామాన్యభక్తులకు గంటలోపే దర్శనం చేయించాలనే ప్రణాళికలు కూడా ఆయన మదిలో ఉన్నట్లు టిటిడి ఉద్యోగులు చెబుతున్నారు. మరీ రానున్న బుధవారం 6వతేదీ ఛైర్మన్‌గా బిఆర్‌నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. టిటిడిలో అధికారులుకూడా ఒకింత ఆలోచనలో పడ్డారు. ఇప్పటివరకు 2019వ సంవత్సరం నుండి శ్రీవాణి ట్రస్ట్ పేరుతో నిధుల సేకరణ, ఆలయాల పునరుద్ధరణ, నిర్మాణాలు, హిందూ ధర్మపరిరక్షణకు నిధులు వినియోగంపై ఆరా తీసి ట్రస్ట్‌నే రద్దుచేసే యోచనలో నూతన బోర్డు కార్యాచరణ రూపొందించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. 10,500 రూపాయలు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల పేరుతో విరాళాలు సేకరిస్తున్న టిటిడి ఇందులో 500 రూపాయలు విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్‌కు పోతే మిగిలిన 10వేల రూపాయలు ట్రస్ట్ పేరుతో నిధులు జమ ఎంతవరకు పారదర్శకత అనే కోణంలో కూడా నూతన బోర్డు విచారణ చేపట్టే ఆలోచన చేయనుంది. అంతేగాక గత ఐదేళ్ళ ప్రభుత్వంలో, వైసిపి పెద్దలతో, గత అధికారులతో సఖ్యతగా మెలిగి ఇప్పుడు కీలక స్థానాల్లో ఉన్న వారిపై నిఘా ఉంచనున్నారనే సమాచారం ఇప్పుడే హాట్‌టాపిక్‌గా మారింది.

# కిరాతకుడు

>> చెంచమ్మను చాక్లెట్లు తీసిస్తానని సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో తీసుకెళ్లాడు. పాఠశాల వెనుక ఉన్న పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి, చంపి, అక్కడే పూడ్చి పెట్టేశాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు పాప కనిపించకపోవడంతో వెతికి, అందరిని విచారించారు. సాయంత్రం సుశాంత్‌తో పాటు చూశామని గ్రామస్తులు తెలపడంతో అతన్ని అడిగారు. నేను చాక్లెట్లు కొనిచ్చి ఇంటి వద్దనే వదిలానని బుకాయించాడు. ఎంత అడిగినా చెప్పకపోవడంతో వడమాలపేటకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుశాంత్‌పై అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఎస్‌ఐ ధర్మారెడ్డి ఏఎంపురం గ్రామానికి వెళ్లి అతన్ని తీసుకొచ్చారు. అతిగా మద్యం సేవించి ఉండడంతో అతన్ని నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. అర్ధరాత్రికి పోలీసులు తమ పద్ధతిలో విచారించడంతో నిజం చెప్పాడు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చిన్నారి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం పాప తండ్రి స్వగ్రామానికి తీసుకెళ్లారు. నిందితుడు సుశాంత్‌పై పలు కేసులు నమోదు చేశారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి**

చిన్నారిపై అత్యాచారం హత్య ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని ఆదేశించారు. బాధిత కుటుంబానికి పది లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వం కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.

# తిరుగుబాటు

>> మాట్లాడి సోమవారం జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో మాట్లాడిస్తామని చెప్పడంతో ప్రజలు ఆందోళన విరమింపచేశారు. 3గంటల పాటు రాస్తారోకో చేపట్టడంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

**తవ్వకాల అనుమతులు రద్దు చేయాలి : టిడిపి నాయకుడు మల్లెపల్లె రంగడు**

కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు చేపట్టేందుకు వచ్చిన అనుమతులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యురేనియం తవ్వకాలు చేపట్టడం వల్ల మానవాళి, వన్యప్రాణులకు ఎంతో ముప్పు వాటిల్లుతుందన్నారు.

**తవ్వకాలు జరిపితే పచ్చని పొలాలు నాశనమవుతాయి : మర్యాద రంగన్న,రైతు**

కప్పట్రాళ్ల ఫారెస్ట్ సమీపాన పంటపొలాల్లో బోర్లు వేసుకుని జీవనం కొనసాగిస్తున్నాం. యురేనియం తవ్వకాలు చేపడితే తమ పచ్చని పొలాలు బీడుభూములుగా మారిపోతాయి. దీంతో రైతాంగానికి తీవ్రవ నష్టం వాటిల్లుతుందన్నారు.

# కాలుష్యాన్ని పెంచిన దీపావళి

>> ణంగాపడిపోయింది. ప్రస్తుతం ఢిల్లీ ఎన్సీ ఆర్‌ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ సూచీ 300కిపైగానే నమోదవుతోంది. ఎయిర్‌క్వాలిటీ అండ్ వెదర్‌ఫోర్‌కాస్టింగ్ అండ్ రీసెర్చ్ (సఫర్) సంస్థప్రకారం ఇది అధ్వాన్నమైన స్థాయిలోఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీతోపాటునేషనల్ క్యాపిటల్ రీజియన్‌లోప్రజలు విషయవాయువులే పీలుస్తున్నారు. దీనివల్ల తీవ్ర అనారోగ్యసమస్యలను ఎదుర్కొంటున్నారు. దీపావళి రాత్రి అధికస్థాయిలో వాయుకాలుష్యం నమోదయింది. పలుప్రాంతంలో ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ గరిష్టంగా 999 పాయింట్లకుచేరింది దీనితో ఢిల్లీ, ఎన్సీఆర్‌ప్రజలు తీవ్ర ఆరోగ్యసమస్యలు ఎదుర్కొన్నారు. 69శాతం కుటుంబాల్లోకనీసం ఒకరులేదా అంతకంటే ఎక్కువ మంది గొంతునొప్పి, దగ్గుతోసహా కాలుష్యసంబంధిత శ్వాసకోస వ్యాధులతో బాధపడుతున్నట్లుసర్వే వెల్లడించింది. ఢిల్లీ ఎన్సీ ఆర్‌ప్రాంతంలో 21 వేలకంటే ఎక్కువమ ందిపై నిర్వహించినసర్వేలు 62శాతంకుటుంబాల్లో ఎక్కువమంది కళ్ల మంటలు ఎదుర్కొన్నారు. 46శాతంమంది ముక్కుకారడం వంటిసమస్యలు చెప్పారు. 31శాతంమంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు లేదా ఆస్తమా ఉన్నట్లు తెలిపారు. మరో 31శాతంమంది తలనొప్పిని ఎదుర్కొన్నారు. 23శాతం మంది ఏకాగ్రతను కోల్పోతున్నట్లు చెపితే 15శాతం మంది నిద్ర సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. 31శాతం మంది మాత్రం కాలుష్యం కారణంగా ఎలాంటి ఇబ్బందులనునివేదించక పోవడం విశేషం.



శనివారం పరవాడలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

# ఐదేళ్లలో అన్నీ సిమెంటు రోడ్లు

>> చెప్పారు. వీటన్నిటికీ యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు పూర్తి చేసి రెండు నెలల్లో గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దే బాధ్యత రోడ్లు భవనాల శాఖపై పెట్టామన్నారు. రోడ్లు నాగరికతకు చిహ్నామని రోడ్లు బాగుంటేనే పరిశ్రమలు రావడంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు వచ్చాయని మంచి రోడ్లు కూడా వస్తాయని అది పరవాడ గ్రామం నుంచే ప్రారంభం అవుతుందన్నారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో అన్ని రోడ్ల అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో రూ.76వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని వీటిని రెండున్నర సంవత్సరాల కాలంలో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. దీనికి అదనంగా మరో రూ50వేల కోట్లు ఖర్చుచేసి భోగాపురం మూలపేట అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు విజయవాడ ఈస్ట్ బైపాస్ వంటి రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వచ్చే ఐదు ఏళ్లలో మొత్తం రూ1.25 లక్షల కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం జరగబోతున్నట్లు వెల్లడించారు దేశంలోనే అతిపెద్ద సముద్రతీరం మన రాష్ట్రానికి ఉందని తద్వారా మూలపేట నుంచి కృష్ణపట్నం వరకు అనేక పోర్టులు వచ్చే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోను ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయనున్నామని తద్వారా యువతకు అధిక ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. ఆయా గ్రామంలో లభించే వనరుల ఆధారంగానే చిన్నపాటి వ్యాపారాలు పరిశ్రమలను ఏర్పాటు చేయించే విధంగా చర్యలు చేపడతామన్నారు. వచ్చే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ఎడమ కాల్వ ద్వారా అనకాపల్లి జిల్లాకు నీటిని అందిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు విశాఖ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల మనోభావాలకు సంబంధించిన ప్రాజెక్టు అని దీనిని లాభాల బాటలోకి నడిపే విధంగా అవసరమైన చర్యలు చేపట్టటందుకు కేంద్రంతో చర్చిస్తామన్నారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో గ్రామాల్లో పెద్ద ఎత్తున సిమెంట్‌రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు గ్రామాల్లో సిమెంట్‌రోడ్డు లేని వీధి అనేది లేకుండా చేస్తామన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో 24వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేస్తూ వచ్చే ఐదేళ్లలో అన్ని రోడ్లను సిమెంట్ రోడ్లుగా మారుస్తామన్నారు. మద్యం పాలసీ అమలు విషయంలో రాజీపడబోమని ఎక్కడ బెల్ట్ షాపు పెట్టినా బెల్ట్‌తీస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్ అండ్ బి కాంట్రాక్టర్‌లకు చెల్లించాల్సి వున్న రూ.1061 కోట్ల బిలు లల బకాయిలు చెల్లించడంతోపాటు రోడ్ల మరమ్మత్తులకు రూ.860కోట్లు మంజూరు చేయడం ద్వారా తమ శాఖ తలెత్తుకునేలా చేశారని చెప్పారు. అనంతరం రాష్ట్రంలో 26 జిల్లాల్లో రోడ్ల పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈకార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు బండారు సత్యనారాయణమూర్తి సుందరపు విజయకుమార్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# స్టార్టప్ హబ్‌గా ఎపి

>> ధులను కోరారు. శాన్‌ఫ్రాన్సిస్కోలని గూగుల్ ప్రాంగణాన్ని లోకేష్ సందర్శించారు. ఈ సందర్భంగా గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్, ప్రతినిధులు బికాస్ కోలే రావు సూరపునేని, చందు తోటలతో లోకేష్ భేటీ అయ్యారు. గూగుల్ ప్రతినిధులు తమ సంస్థ పనితీరు ఇతర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ వ్యూహాత్మక ప్రాంతం. విజనరీ నాయకుడు చంద్రబాబు నేతృత్వంలో ఏఐ ఆధారిత ఈ గవర్నెన్స్ స్మార్ట్‌సిటీ కార్యక్రమాలను అమలుచేస్తోంది. ప్రభుత్వ కార్యకలాపాలను డిజిటలైజ్ చేయడం ద్వారా మెరుగైన పౌరసేవలు అందించేందుకు ఏఐ టూల్స్ ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ కల్పించండి. స్మార్ట్‌సిటీల్లో జియో స్పేషియల్ సేవల్లో భాగంగా రియల్‌టైమ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, విపత్తుల నిర్వహణ పట్టణ ప్రణాళికతో సహా స్మార్ట్‌సిటీ కార్యక్రమాలను గూగుల్ మ్యాప్స్‌తో అనుసంధానించడానికి ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయండి ఏపీలో డిజిటల్ ఎడ్యుకేషన్ యువత నైపుణ్యాభివృద్ధికి ఏఐ ఆధారిత శిక్షణ ఇవ్వండి. డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మించడం, ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడం స్మార్ట్‌సిటీ సామర్థ్యాలను మెరుగుపరచడంలో మాతో భాగస్వామ్యం వహించండి అని మంత్రి లోకేష్ కోరారు.

**విజయవంతంగా ముగిసిన మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన**

అమెరికాలో మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల యాత్ర విజయవంతంగా ముగిసింది. వారం రోజుల పర్యటనలో 100 కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. పరిశ్రమల ప్రతినిధుల్లో రాష్ట్రంలో పెట్టుబడులపై నమ్మకం కలిగించారు. ఎపిలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలతో పాటు సిఎం చంద్రబాబు విజన్‌ను ఆయన ఆవిష్కరించారు. ఐదేళ్ల విధ్వంసక పాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఎపిని పునరుద్ధరించడమే లక్ష్యంగా లోకేష్ పర్యటన సాగింది. ఆయన ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి.

ఈ భేటీలు ఫలితంగా జనవరిలో దావోస్‌లో జరిగే పెట్టుబడుల సదస్సులో పెద్దఎత్తున ఒప్పందాలు జరిగేఅవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని లోకేశ్ తెలిపారు. చివరి రోజున న్యూయార్క్‌లోని విట్ బై హోటల్‌లో పారిశ్రామివేత్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ఛైర్మన్ పూర్ణ ఆర్ సగ్గుర్తిని కలవడానికి ట్రాఫిక్ రద్దీలో కాలినడకన వెళ్లారు.

బ్లూప్రింట్‌తొవచ్చే పరిశ్రమలకు ఎటువంటి జాప్యం లేకుండా వెనువెంటనే అనుమతులు ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఎనకమిక్ డెవలప్‌మెంట్‌బోర్డు చురుగ్గాపని చేస్తోందని తెలిపారు. పెట్టుబడులకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఏపీని ఒకసారి సందర్శించాల్సిందిగా పారిశ్రామికవత్తేలకు లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 03-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
విదియ రా.10.06
అనూరాధ పూర్తి
వర్జ్యం ఉ.10.18-12.03
దు.ఉ.4.08-4.54
శుభసమయం : ఉ.6.00-7.00
సా.5.40-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కీలక నిర్ణయాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం అన్ని విధాల మంచిది. వస్తుకొనుగోలు.

**వృషభం:** గృహనిర్మాణ యత్నాలు నిదానంగా సాగుతాయి. జీవిత భాగ స్వామ్యంతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**మిథునం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆచితూచి అడుగువేయటం అన్ని విధాలా మంచిది.

**సింహం:** భూ వివాదాలు ఎదురై చికాకులు కలిగించినా పరిష్కరించు కొంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**కన్య :** కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచయాలు.

**తుల :** పారిశ్రామిక వైద్యరంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృశ్చికం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆచితూచి అడుగువేయటం మంచిది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** మిత్రుల నుండి కొంత సాయం అందుకొంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మకరం:** కుటుంబ సమస్యల నుండి బయట పడతారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెట్టిన సోదరుల సాయం అందిస్తారు. శుభవార్తలు.

**మీనం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'మెట్రో'కు చర్యలు

>> 2014-10 తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా విజయవాడ,విశాఖలో మెట్రోరైలు ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రయత్నం జరిగిందని సిఎం చంద్రబాబు వెల్లడించారు. సమగ్ర ప్రాజెక్టు నివేదికలు(డిపిఆర్) కేంద్రం ఆమోదానికి వెళ్లాయి. మెట్రో రైలు కొత్త విధానం ప్రకారం వాటిని సవరించాలని కేంద్ర,పట్టణ,గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ సూచించింది. అయితే గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు సాగనివ్వ లేదని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. విజయవాడ,విశాఖలో మెట్రోరైలు ప్రాజెక్టులు ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం మూడు నెల్లోనే డిపిఆర్‌లు తయారు చేయించింది. ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక పరిమితులు,నిధుల కొరత దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టుకు అయ్యే ఖర్చు మొత్తం కేంద్రమే భరించాలని విజ్ఞప్తి చేసింది.

# పార్లమెంటు

>> అమిత్‌షా మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే ఆమోదింపచేసుకుంటామని ప్రకటించిన సంగతి తెలిసిందే. గుర్‌గావ్‌లోని బాద్‌షాపూర్‌ప్రాంతంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ సవరణ బిల్లుకు ఈ శీతాకాల సమావేశాల్లోనే ఆమోదం పొందడం జరుగుతుందన్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 02/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 210825
2nd Prize Rs.7000/- 81424
3rd Prize Rs.3500/-
06957 13691 26926 41154 41956
45416 62073 63024 82290 85716
4th Prize Rs.200/-
0173 1469 2717 3155 4355
5444 5882 7047 7721 9361
5th Prize Rs.100/-
1177 1307 2910 3490 3518
3607 6423 6968 7886 8658
6th Prize Rs.50/-
0008 1289 3724 5443 6601 8240
0102 1340 3757 5615 6673 8339
0153 1390 3878 5761 6794 8529
0194 1572 3905 5883 6802 8535
0315 1604 3914 5945 7162 8651
0357 1651 3924 5994 7166 8671
0401 1856 4001 6004 7198 9060
0457 1894 4109 6095 7206 9102
0460 2022 4282 6097 7230 9196
0829 2222 4454 6179 7407 9382
0874 2618 4614 6354 7458 9402
0904 3123 4675 6394 7753 9446
1011 3190 4953 6397 7816 9540
1030 3217 5007 6402 7887 9586
1070 3412 5076 6482 8089 9817
1136 3522 5119 6529 8092
1244 3603 5241 6576 8222

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 610873
2nd Prize Rs.7000/- 74427
3rd Prize Rs.3500/-
18337 19251 44944 56674 64333
65714 66428 67980 94296 95869
4th Prize Rs.200/-
0580 1413 2570 3081 4593
5949 6628 6983 7814 8019
5th Prize Rs.100/-
0118 0422 0956 1668 2505
2809 3386 3715 7018 8249
6th Prize Rs.50/-
0066 1441 2930 4493 6901 8610
0305 1574 3047 4619 6953 8683
0394 1627 3139 4659 7093 9001
0533 1715 3245 4765 7146 9205
0645 2087 3262 5264 7253 9206
0678 2109 3881 5361 7313 9272
0695 2123 3919 5449 7354 9338
0758 2167 3921 5476 7355 9426
0776 2294 3970 5759 7393 9486
0895 2368 3979 5944 7643 9540
1127 2422 4087 5987 7924 9600
1145 2425 4088 6071 8132 9613
1171 2534 4101 6092 8188 9770
1225 2562 4189 6490 8243 9922
1279 2568 4254 6733 8256 9990
1307 2615 4257 6834 8409
1404 2905 4305 6876 8551

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 977238
2nd Prize Rs.7000/- 64698
3rd Prize Rs.3500/-
33732 34190 41078 42969 44434
67406 73150 82567 89890 96924
4th Prize Rs.200/-
1868 2075 2351 3681 4650
7362 7857 8779 9676 9924
5th Prize Rs.100/-
0620 1431 2820 3591 4054
4317 6755 7958 8373 8381
6th Prize Rs.50/-
0171 1305 4087 5082 6805 7967
0419 1349 4105 5110 6888 7971
0559 1568 4122 5226 6907 8010
0579 1601 4131 5283 6986 8550
0630 1619 4325 5393 7075 8966
0631 1952 4344 5566 7076 9159
0633 2413 4394 6018 7163 9327
0671 2541 4462 6031 7185 9462
0705 2751 4555 6202 7402 9469
0782 2782 4622 6265 7529 9476
0893 2794 4654 6393 7547 9682
0948 2973 4682 6405 7558 9714
0963 3296 4696 6416 7566 9880
1068 3411 4711 6444 7638 9929
1120 3459 4784 6471 7688 9981
1208 3638 4890 6668 7692
1278 3917 4891 6728 7918

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 477839
2nd Prize Rs.7000/- 01878
3rd Prize Rs.3500/-
22538 23901 23998 29352 33403
36192 82172 83684 90526 97820
4th Prize Rs.200/-
1535 3641 5589 5800 6544
7176 7800 8090 8711 9991
5th Prize Rs.100/-
0383 1870 2583 3397 3774
5710 8284 8413 8912 9976
6th Prize Rs.50/-
0163 1632 3033 4931 6840 8179
0166 1676 3061 5174 6858 8286
0176 1876 3069 5241 6884 8363
0186 1897 3121 5267 6894 8456
0363 2272 3620 5477 6900 8474
0523 2316 3635 5490 6946 8667
0726 2419 3682 5497 7097 8678
0769 2449 3793 5664 7137 8682
0804 2478 3911 5794 7201 8716
0847 2523 4045 5917 7275 9076
0942 2585 4111 5951 7358 9086
0982 2776 4420 5996 7364 9102
1032 2783 4717 6007 7415 9363
1036 2785 4741 6065 7426 9473
1265 2814 4765 6352 7732 9873
1339 2868 4887 6545 8040
1379 2884 4912 6712 8061

KUMARAN SERIES Dr No:18
1st Prize Rs.100000/- 723946
2nd Prize Rs.7000/- 49687
3rd Prize Rs.3500/-
09500 11745 40481 50602 55019
70766 77287 84072 89909 93972
4th Prize Rs.200/-
1910 2137 2529 3449 4251
4307 4886 5501 8646 8745
5th Prize Rs.100/-
2980 4213 5276 6682 6727
6883 7076 7736 7866 8105
6th Prize Rs.50/-
0233 1436 3042 4489 6052 7667
0272 1449 3085 4751 6182 7674
0339 1702 3192 4878 6259 7728
0342 1890 3242 4879 6265 7964
0415 2005 3254 4889 6320 8254
0425 2009 3280 4949 6388 8341
0494 2017 3289 5137 6422 8559
0508 2028 3291 5145 6661 8671
0520 2250 3433 5178 6821 8965
0580 2436 3582 5179 6856 8970
0610 2441 3754 5641 6967 9001
0683 2486 3812 5689 7154 9570
0841 2501 4043 5797 7163 9640
1184 2525 4083 5805 7227 9885
1213 2605 4257 5931 7325 9990
1337 2714 4358 5984 7455
1344 2753 4444 6019 7581

VISHNU SERIES Dr No:18
1st Prize Rs.100000/- 338546
2nd Prize Rs.7000/- 78465
3rd Prize Rs.3500/-
07441 07666 27599 30727 36989
44519 46324 53558 60281 79163
4th Prize Rs.200/-
1320 5288 6424 6566 6942
7002 8060 8078 9080 9709
5th Prize Rs.100/-
0247 3124 3535 3961 4246
5142 5759 6360 6526 6936
6th Prize Rs.50/-
0108 1722 3198 4916 6862 8627
0112 1858 3448 4978 6996 8699
0242 1869 3503 5124 7075 8902
0334 1894 3726 5186 7143 8907
0383 2088 3778 5232 7189 8923
0453 2100 3977 5252 7199 9150
0478 2118 4009 5369 7258 9156
0559 2287 4150 5375 7309 9182
0679 2360 4189 5418 7330 9384
0752 2407 4229 5714 7332 9401
1076 2645 4349 5748 7468 9411
1084 2694 4441 5815 7481 9658
1327 2754 4510 5825 7494 9775
1334 2783 4620 5992 7628 9797
1350 2792 4696 6115 8073 9799
1508 2857 4797 6341 8471
1536 3181 4891 6770 8578

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:18
1st Prize Rs.100000/- 511363
2nd Prize Rs.7000/- 21859
3rd Prize Rs.3500/-
08271 16024 17357 36722 44594
66637 66930 75449 75549 76731
4th Prize Rs.200/-
1918 2941 3831 5149 5184
5513 5867 6088 7146 8432
5th Prize Rs.100/-
1197 2521 3463 5037 5318
6366 9229 9374 9649 9714
6th Prize Rs.50/-
0193 2195 3735 5405 6695 8117
0248 2223 3857 5479 6792 8352
0309 2240 4020 5487 6854 8359
0413 2289 4203 5556 6868 8443
0425 2449 4219 5557 7143 8649
0788 2595 4403 5710 7264 8688
0942 2998 4425 5712 7266 8822
0962 3016 4459 5713 7312 9035
1136 3085 4479 5760 7385 9145
1152 3089 4683 5773 7521 9244
1304 3200 4717 5864 7559 9281
1608 3370 4790 5878 7594 9334
1849 3551 4972 5908 7632 9650
1903 3581 5066 5958 7739 9937
2008 3622 5175 6159 7829 9986
2015 3678 5311 6479 8062
2022 3720 5403 6597 8109

THANGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 939300
2nd Prize Rs.7000/- 13739
3rd Prize Rs.3500/-
02383 05102 06005 13653 23820
30981 37898 39322 57006 58348
4th Prize Rs.200/-
0301 0397 0418 1414 4220
5324 6506 9053 9139 9183
5th Prize Rs.100/-
0455 1201 1761 4966 5756
6197 6582 6716 7961 9879
6th Prize Rs.50/-
0018 1817 3800 5272 7270 8958
0099 1920 3844 5291 7518 9076
0120 2164 3894 5380 7693 9149
0173 2215 4011 5448 7718 9223
0213 2270 4065 5454 7770 9257
0281 2280 4214 5706 7804 9293
0367 2427 4347 5839 7857 9393
0644 2450 4355 6138 7984 9492
0669 2891 4489 6299 7999 9508
0903 3043 4519 6332 8110 9547
0942 3078 4559 6385 8180 9720
1032 3097 4600 6532 8190 9722
1091 3302 4731 6556 8203 9787
1249 3403 4862 6657 8294 9808
1293 3523 4888 6667 8335 9935
1636 3624 5013 6734 8375
1745 3648 5142 7255 8426

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 288726
2nd Prize Rs.7000/- 34644
3rd Prize Rs.3500/-
13823 19232 21509 27367 47516
47682 49561 60146 69218 76550
4th Prize Rs.200/-
1031 2433 3279 3451 4310
4565 5817 7229 8486 9126
5th Prize Rs.100/-
0072 0426 1712 3545 3808
5851 6829 8403 8631 9912
6th Prize Rs.50/-
0004 2067 3360 5139 6434 8489
0009 2076 3513 5163 6632 8694
0328 2212 3566 5259 6710 8776
0371 2219 3661 5276 6748 8780
0443 2278 3695 5327 6754 8885
0617 2347 3926 5516 6877 8959
0713 2405 3945 5543 6906 9119
0907 2416 4452 5583 6974 9329
0967 2567 4455 5791 7385 9539
1006 2649 4658 5833 7607 9544
1085 2841 4686 5843 7757 9585
1179 2906 4775 5889 7802 9690
1209 2942 4999 6089 8104 9711
1278 2973 5006 6138 8163 9847
1637 3024 5041 6158 8189 9999
1833 3356 5077 6175 8457
1914 3357 5100 6372 8466

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 158447
2nd Prize Rs.7000/- 16188
3rd Prize Rs.3500/-
11961 15638 21558 32079 50893
52641 93331 94885 96321 97724
4th Prize Rs.200/-
2652 2965 3210 3769 6127
6829 7648 8586 9162 9244
5th Prize Rs.100/-
0504 4017 4126 4437 4849
4918 6313 8053 8734 9678
6th Prize Rs.50/-
0225 2090 4107 5594 7055 9030
0272 2203 4400 5740 7175 9185
0280 2211 4404 5750 7223 9192
0288 2323 4709 5783 7329 9203
0397 2460 4713 5889 7403 9286
0676 2545 4729 5986 7468 9298
0698 2561 4777 6066 7680 9328
0879 2697 4931 6347 7824 9531
0908 2897 4971 6371 7937 9595
0977 3084 4979 6419 7948 9602
1213 3103 5005 6445 7959 9696
1400 3242 5111 6598 8097 9767
1541 3261 5150 6670 8442 9935
1701 3375 5429 6748 8605 9958
1816 3551 5432 6907 8632 9969
1923 3674 5512 6950 8691
2011 3998 5587 7027 8890

SWARNALAXMI SERIES Dr No:18
1st Prize Rs.100000/- 173842
2nd Prize Rs.7000/- 95983
3rd Prize Rs.3500/-
16452 27128 38584 38943 51376
51933 62420 62668 73174 84407
4th Prize Rs.200/-
0556 0563 1826 2469 3810
5324 6381 6454 7503 9376
5th Prize Rs.100/-
1231 1662 2692 5346 6877
8001 8255 8499 9247 9655
6th Prize Rs.50/-
0089 1299 3006 4412 6897 8367
0122 1356 3293 4428 7054 8637
0155 1469 3324 4501 7070 8901
0205 1562 3357 4508 7084 8912
0306 1636 3360 4850 7087 9061
0493 1705 3418 5099 7100 9165
0578 1871 3435 5461 7298 9254
0629 2029 3523 5528 7353 9276
0689 2292 3635 5632 7360 9295
0716 2406 3730 5788 7504 9378
0718 2561 3785 6206 7782 9399
0856 2594 3832 6394 7862 9601
0919 2602 3871 6434 8028 9645
1027 2603 3886 6436 8167 9891
1048 2716 3900 6467 8246 9975
1133 2915 4162 6518 8305
1273 2947 4281 6740 8327

LION SERIES Dr No:18
1st Prize Rs.100000/- 761317
2nd Prize Rs.7000/- 83672
3rd Prize Rs.3500/-
15146 15805 26347 26886 37565
48445 59671 61967 72630 94175
4th Prize Rs.200/-
2248 2776 3318 4761 5227
5757 6381 6485 6901 9369
5th Prize Rs.100/-
0858 1524 1825 2133 2181
3079 3513 6386 6727 8364
6th Prize Rs.50/-
0069 2760 4324 5329 6601 8421
0467 2768 4361 5351 6622 8480
0492 2861 4379 5356 6652 8489
0506 2955 4432 5711 6690 8598
0868 2981 4449 5751 6725 8654
0944 3036 4527 5764 6787 8712
0980 3050 4531 5919 7037 8746
1064 3252 4807 5939 7147 8889
1092 3259 4833 5977 7219 9200
1156 3389 4864 6039 7374 9449
1224 3763 4877 6066 7724 9685
1348 3770 4950 6214 7761 9838
1368 3872 5056 6251 7835 9860
1567 3897 5145 6369 7953 9891
1859 3918 5149 6397 8053 9896
2556 3957 5174 6416 8084
2711 4179 5182 6532 8230


# బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలపై దేశద్రోహం కేసులు

**ఢాకా, నవంబరు 2:** హిందూ మైనార్టీలే లక్ష్యంగా బంగ్లాదేశ్ యంత్రాంగం వ్యవహరిస్తున్నదనేందుకు తాజాగా వారిపై నమోదుచేసిన దేశద్రోహం కేసులే ఉదాహరణ. ఇటీవల ఛత్తోగ్రామ్‌లో మైనార్టీలకు రక్షణ కల్పించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాషాయ జెండా ఎగురవేసారు. మరో 20 మందివరకూ గుర్తుతెలియనవ్యక్తులపైనా గతనెల 25న కేసునమోదుచేసారు. తమ 8 డిమాండ్ల అజెండాకు బంగ్లాదేశ్‌లోని అవామీ లీగ్ భారత ప్రభుత్వం సాయంగా నిలిచాయని పుండరీక్‌ధామ్ ప్రెసిడెంట్‌కేసు బాధితుడు అయిన చిన్మయ్‌కృష్ణదాస్ బ్రహ్మాచారి తెలిపారు.

తమ నిరసన బంగ్లా ప్రభుత్వా నికి వ్యతిరేకం కాదని అన్నారు. తీరాచూస్తే ఆయనపై దేశద్రోహంకేసులు నమోదు చేసారు. అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న డొనాల్డ్‌ట్రంప్ సైతం ఎన్నికల ప్రచారంలో ఈ దేశద్రోహం కేసులు, హిందూ మైనార్టీలపై దాడులను ఖండించారు. ఇలా ఉండగా హోంమంత్రిత్వ శాఖ అనుమతి ఉంటే తప్ప పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి దేశద్రోహం కేసును తనంతతాను నమోదు చేయలేరని పరిశీలకులు చెపుతున్నారు.

# అయ్యప్పభక్తులకు రూ.5 లక్షల ప్రమాదబీమా

## కేరళ ప్రభుత్వ నిర్ణయం

**తిరువనంతపురం, నవంబరు 2:** అయ్యప్పదర్శనానికి వచ్చే భక్తులకోసం కేరళలోని సీఎం పినరయి ప్రభుత్వం ఉచిత బీమా కవరేజిని వర్తింపచేయాలని నిర్ణయించింది. సీఎం పినరయి విజయన్ నేతృత్వంలోనిప్రభుత్వం ఆలయానికి వెళ్లేక్రమంలోప్రాణాలుక ఒల్పోయిన భక్తులకు రూ.5 లక్షల బీమాను వర్తింపచేస్తారు. అలాగే మృతదేహానిన స్వగ్రామానికి తరలించేందుకు అధికారులే ఏర్పాట్లుచేస్తారు. దేవాలయాలను నిర్వహించే ట్రావెన్‌కోర్ దేవస్వాం బోర్డు ఈస్పెసల్ బీమా కవరేజి పథకానికి బీమా ప్రీమియం చెల్లిస్తుంది. రెండునెలల మకరవిళక్కు ఈ ఈనెల 16వ తేదీప్రారంభం అవుతుంది. డిసెంబరు చివరి వారం వరకూ కొనసాగుతుంది. కొద్దిసేపు ఆలయాన్ని మూసివేసి మళ్లీ జనవరి మూడో వారం వరకూ భక్తులకోసం ఆలయాన్ని తెరుస్తారు. ఈసారి రికార్డుస్థాయిలో 14 వేలమంది పోలీసు సిబ్బంది వలంటీర్లు భద్రతలో మొహరించాలని నిర్ణయించారు. సమీక్ష సమావేశానికి పలువురుమంత్రులతోపాటు అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

యాత్రీకులకోసం పార్కింగ్ సదుపాయాన్ని 10వేల స్లాట్లకు పెంచారు. టెంపుల్‌టౌన్ పరిసరాల్లో ఉన్న అన్ని రెస్టారెంట్లలో అన్నిదక్షిణభారత భాషల్లోరేట్‌కార్డులు ఏర్పాటుచేస్తారు. ఆలయ పట్టణం పరిసరాల్లోభక్తులకు వైద్యసేవలు అందుతాయి. శబరిమలైకు వచ్చే ఒక్కభక్తుడు కూడా స్వామివారి దర్శనం కాకుండా తిరిగి వెళ్లకుండా ఉండేలా ఏర్పాట్లుచేస్తామని మంత్రి విఎన్‌వాసవన్ తెలిపారు. వర్చువల్ బుకింగ్ క్యూ మొదలయింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోనివారికి రోజుకు పదివేల దర్శనం టికెట్లు ఇస్తామన్నారు. భక్తులు శబరిమల యాత్రను సజావుగా జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తారు. సముద్రమట్టానికి 914 కిలోమీటర్ల ఎత్తులో పశ్చిమకనుమల పర్వత శ్రేణుల్లో శబరిమల ఆలయం ఉంది. పతనంతిట్ట జిల్లాలోని పంబానుంచి నాలుగు కిలోమీటర్లదూరంలో ఉంటుంది.

# శివయ్యకు కోటి బిల్వార్చన అమ్మవారికి లక్ష కుంకుమార్చన

## ఆధ్యాత్మిక చింతనలో శ్రీకాళహస్తీశ్వరాలయం



**శ్రీకాళహస్తి,నవంబర్ 2 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా ధార్మిక నిలయంగా విరాలజిల్లుతుంది. తిరుపతికి సుమారు 34 కిలో మీటర్ల దూరంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీకాళహస్తి ధార్మిక నిలయంగా ఉంది.ఇక్కడి ఆలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలు నిర్వహించటంతో దివ్యక్షేత్రం 'శివనామస్మరణతో పునీతమౌతుంది.' కాశిలో మరణం,శ్రీకాళహస్తిలో కాలుమోపటం మోక్షానికి మార్గమని గ్రంథాలు చెబుతున్నాయి.ఈ నేపథ్యంలో దివ్యక్షేత్రంలో ఈ ఏడాది కార్తీక మాసం స్వామికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన స్వామికి బిల్వాలతో పూజించటం ఇష్టమని చెబుతారు.ఈ నేపథ్యంలో శనివారం స్వామి సన్నిధిలో 'కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలు' ప్రారంభించారు.గతంలో అలంకార మండపంలో ఉత్సవర్లకు మాత్రమే నిర్వహించే వారు.అయితే ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దాంతో ఓ భక్తి భావానికి అవకాశం కల్పించింది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ఉదయం శాస్త్రోక్తంగా కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలు ప్రారంభ మయ్యాయి. ఆలయంలోని సహస్రలింగేశ్వరుని సన్నిధి వద్ద కైలాసగిరి కొండకోనల్లోంచి తెచ్చిన బిల్వాలతో స్వామికి అర్చన చేయటం అలాగే దాతలు, దేవస్థానం భాగస్వామ్యంతో అందుబాటులో ఉంచిన కుంకుమలతో పూజలు ప్రారంభించారు. ఈ పూజలు27 రోజులు జరుగుతాయి. ఇందుకు గాను 25 మంది వేదపండితులను వివిధ ప్రాంతాల నుంచి రప్పించారు.తమిళనాడులోని కాంచిపురం,ఇతర వేదపాఠశాలలు,అలాగే రాష్ట్రంలోని మూల మూలల్లో గల వేద పాఠశాలల నుంచి వేదపండితులను రప్పించారు. ఉదయం శ్రీకా రానికి ఆలయ ఇఒ ఆదేశాలతో డెప్యూటీ ఇఒ కృష్ణారెడ్డి దంపతులు హాజరు కాగా ఆలయ ప్రధానార్చకులుడాక్టర్ స్వామినాథన్ గురుకుల్, నిరంజన్ గురుకుల్ పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షణలో కోటి బిల్వార్చన, కుంకుమార్చనలు ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా సహస్రలింగేశ్వరుని ఆలయం ఎదురుగా కలశ స్థాపన గావించారు. స్వామి అమ్మవార్లను ఆవాహన గావించుటకు వేద మంత్రాలను పఠించారు. దీక్షాధారణ గావించారు. తరువాత వేద పండితుల వేద మంత్రాలతో ఆలయం దద్దరిల్లింది.ఈ కార్యక్రమాల్లో ఆలయానికి చెందిన పౌరోహితులు అర్ధగిరి స్వామి పూజలను పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్‌లు పూజల ఏర్పాటును జరిపించారు.ఆలయ వేదపండితులు మారుతీ శర్మ,అర్ధగిరి స్వామి, సంగమేశ్వరశర్మ, విశ్వనాథ్ శర్మ, అవినాష్ శర్మ, శ్రీనివాస శర్మ, హేమంత్ శర్మ, కృష్ణమాచార్యులు, చైతన్య, జ్యోషులతో పాటు వంద మంది వేదపండితులు వేద మంత్రాలను పఠించారు. నిరంజన్ గురుకుల్ బిల్వాలతో కుంకుమలతో పూజించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చనలకు సంబందించి పౌరోహితులు అర్ధగిరి స్వామి వివరిస్తూ స్వామి వారికి కోటి బిల్వార్చన,అమ్మవారికి కోటి కుంకుమార్చనలు నిర్వహించాలని ఇఒ చంద్రశేఖర్ ఆజాద్ నిర్ణయించారన్నారు.



### తిరుపతి జిల్లాలో అత్యాచారం, హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించనున్న హోంమంత్రి అనిత

### బాధిత కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా స్వయంగా అందజేత

**విజయవాడ నవంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఏఎం పేట ఎస్టీ కాలనీలో అత్యాచారం . హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని హోంమంత్రి అనిత ఆదివారం పరామర్శించనున్నారు. అభం శుభం తెలియని చిన్నారికి చాక్లెట్లు ఆశ చూపి దారుణానికి పాల్పడిన నిందితుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తానని బాధిత కుటుంబాన్ని కలిసి స్వయంగా ఆమె భరోసా అందించనున్నారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కుఉ అందజేయనున్నారు.

## గోరంట్ల మాధవ్‌పై మహిళా కమిషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ పోలీసులకు ఫిర్యాదు



**విజయవాడ.నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ మాజీ పార్లమెంటు గోరంట్ల మాధవ్‌పై ఏపీ మహిళా కమీషన్ మాజీ చైర్మన్ వాసిరెడ్డి పద్మ విజయవాడ పోలీసులకు ఫిర్యాదుకు చేసారు.అత్యాచార బాధితుల పేర్లను గోరంట్ల మాధవ్ బయటకు చెప్పడం దుర్మార్గమని వాసిరెడ్డి పద్మ ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో పోలీసు అధికారిగా వ్యవహరించినప్పటికి మాధవ్ ఈ కనీస నైతిక బాధ్యతను విస్మరించడం సరికాదన్నారు. ఈ విషయంలో స్పష్టమైన అధికారిక ఆదేశాలు. న్యాయస్థానాల ఆదేశాలను గౌరవించని రీతిలో గోరంట్ల వ్యవహర సరళి ఉందన్నారు. ఆయనపై ఇండియన్ క్రిమినల్ ప్రోసీజర్ కోడ్‌ను అనుసరించి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే తాజాగా ఆమె టీడీపీలో చేరే దిశలో ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు. ఆ దిశలో ఆమె విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ద్వారా టీడీపీ అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

## పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుంది

### మంత్రి కొలను పార్థసారథి

**విజయవాడ నవంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారధిఅన్నారు. ఆయన జయంతి వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం చేయటం లేదని ప్రతిపక్షాలు విమర్శించటం శోచనీయం అని మంత్రి విమర్శించేరు. విజయవాడలో శనివారం తెలుగు దేధం పార్టీ నాయకుల శ్రీ గొట్టిపాటి రామకృష్ణ ఆధ్వర్యంలోని జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడరు. రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు స్వంత జిల్లా నెల్లూరుకు ఆయన పేరు పెట్టడం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానీయులు సేవలకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించటంలో ముందు ఉంటారనిమంత్రి వివరించేరు. బలహీన పార్టీ బలహీన వర్గాల వారికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పార్టీ అద్యక్ష పదవిని బలహీన వర్గాల వారికి ఇవ్వటం గొప్ప విషయమని మంత్రి అన్నారు. మంత్రి వర్గంలోను, ఇతర పదవులు కూటా యించటం లోనూ బీసీ లకు అధిక ప్రాధాన్యత ముఖ్య మంత్రి ఇచ్చారని మంత్రి పార్థసారధి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష మందికి పార్టీ సభ్యత్వం ఉండాలని ముఖ్యమంత్రి లక్ష్యం పెట్టుకున్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి పార్థ సారథి విజ్ఞప్తి చేసేరు. శాసన సభ్యులు గద్దే రామ్మోహన్ రావు , ఆర్టీసీ , చైర్మన్ కొనకల్ల నారాయణ గొట్టిపాటి రామకృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శివ కేశవుల కటాక్షంతో అందరూ సుభిక్షంగా ఉండాలి!

### - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జగ్గంపేటగ్రండేపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త:** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబికా సమేత మల్లిఖార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయాల వద్ద జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు కార్తీక మాస ప్రథమ రోజు ద్వాదశ జ్యోతిర్లింగాలకు పంచామృతాభిషేకం నిర్వహించి రుద్రాభిషేకం, రుద్ర యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ శివ కేశవుల కటాక్షంతో అందరూ సుభిక్షంగా పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ కార్తీక మాసం తొలిరోజు ఈ యొక్క పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కూడా ఎప్పుడు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటునానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు, ప్రత్తిపాడు జనసేన పార్టీ ఇంచార్జి వరుపుల తమ్మయ్య బాబు, నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి, జ్యోతుల నెహ్రూ కుమార్తె సునీత అల్లుడు తోట సర్వారాయుడు దంపతులు, మారిశెట్టి భద్రం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 2, ప్రభాతవార్త:** విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస ప్రారంభం పురస్కరించుకుని పంచామృత అభిషేకం నిర్వహించారు. మండలం కత్తిపూడిలో గల శివాలయంలో కార్తీకమాస ప్రారంభం పురస్కరించుకొని ఆలయ చైర్మన్ మంచాల సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ర్యాలీ సుబ్రమణ్య కుమార్ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసం నెల రోజులు స్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని ప్రతీరోజూ ఉదయం 6 గంటలకు స్వామికి పంచామృత రుద్రాభిషేకం నిర్వహిస్తామని, సోమవారం రోజున తెల్లవారుజామున మూడు గంటల నుండి అభిషేకాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజున జ్వాలా తోరణం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్తీక మాసం ప్రారంభ రోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామికి అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఫొటో జర్నలిస్టులకు అవార్డుల ప్రదానం

**విజయవాడ నవంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ ఫోటో జర్నలిజం దినోత్సవాల్లో భాగంగా ఏపీ సృజనాత్మక సంస్కృతి సమితి, ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాయాగ్రహకుల పోటీల్లో విజేతలకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావు, పీఏఐ చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, క్యాన్సర్ వైద్య నిపుణులు డా.సుబ్బారావు, సీనియర్ ఫోటోగ్రాఫర్ షంషుద్దీన్‌లు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఛాయా చిత్రాలు గతానికి,వర్తమానానికి వారధులన్నారు. కళ్ళెదుటి దృశ్యాల్లో సజీవకతను నిలిపేది ఫోటోగ్రాఫరులు అన్నారు.సామాజికంశాలపై వారు గురిపెట్టి తీసే ఫోటోగ్రాఫ్స్ ప్రజలను ,ప్రభుతను జాగృతం చేస్తారన్నారు.విజేతలైన ఫోటోగ్రాఫర్లతో పాటు ఫోటీలో పాల్గొన్న వారంతా అభినందనీయులన్నారు.

### ఛాత్ పండుగ సందర్బంగా దేశవ్యాప్తంగా ఏడువేలకుపైగాప్రత్యేకరైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 2,ప్రభాతవార్త** ప్రతి ఏటా కార్తీక మాసలంలో తూర్పు ఉత్తరప్రదేశ్,బీహార్,జార్ఖండ్ రాష్ట్రాల ప్రజలు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకునే ఛత్ పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ఏడువేలపైచిలుకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 4నుండి 8వ తేదీ వరకు జరుపుకునే ఛత్ పండుగ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే 854ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతుంది. గత ఏడాది దేశవ్యాప్తంగా 4,500 ఛత్ పండుగ ప్రత్యేక రైళ్లను సమర్థవంతంగా నడిపిన రైల్వేశాఖ ఈ ఏడాది 7,296ప్రత్యేక రైళ్లను నడుపుతుండగా దక్షిణ మధ్య రైల్వే గత ఏడాది 626ప్రత్యేక రైళ్లను నడుపగా,ఈ ఏడాది 854రైలు సర్వీసులను నడుపుతుంది. ఇందులో భాగంగా ఈ నెల 1న 29రైలు సర్వీసులను నడుపగా,ఈ నెల 2న శనివారం మరో 32ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

### - రాష్ట్ర ఎన్జీవో నేతలు కె.వి శివారెడ్డి, ఎ.విద్యాసాగర్

**విజయవాడ నవంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనమండలికి జరగనున్న పట్టభద్రుల ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టభద్రులైన ఉద్యోగులు సంసిద్ధం కావాలని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కె.వి శివారెడ్డి పిలుపునిచ్చారు.వారి కుటుంబ సభ్యులు ఈ నెల 6వ తేదీ లోపు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కులు వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. అందుకు వారందరు భాగస్వాములు కావాలని గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి అభ్యర్థుల ఎన్నికల సంఘం నోటిపికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీవో హోమ్ నందు పశ్చిమ కృష్ణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను రాష్ట్ర అధ్యక్షుడు కె.వి శివారెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఓటు వజ్రాయుధం లాంటిదన్నారు. పట్టభద్రుల ఓటర్ల నమోదుకు ఈ నెల 6వ తేదీ చివరి రోజు కావడంతో ఓటును నమోదు చేసుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా పట్టభద్రులపై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదు చేసుకొని గత ఎన్నికలలో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నట్లే పట్టభద్రుల ఎంఎల్‌సిలో కూడా మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. కృష్ణా గుంటూరు తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలోని పట్టభద్రుల ఓటును నమోదు చేసుక నేందుకు స్థానిక హోమ్‌లలో ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఉద్యోగులతో పాటు పట్టభద్రు లైన ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగి ంచుకోవాలని కేవీ శివారెడ్డి కోరారు. హెచ్ఓడి మరియు డైరెక్టర్ పనిచేసే ఉద్యోగులు కూడా ఓటరుగా నమోదు కావాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును నమోదు చేసుకొనేందుకు ఎన్జీవో హోమ్‌లో ఏర్పాటు చేసిన ఫలిసిటేషన్ ఈ కేంద్రంలో ఓటు నమోదు చేసుకునే ప్రతి పట్టభద్రుడు వారి సిర్టఫికెట్ల జిరాక్స అను ధృవీకరించేందుకు గెజిటెడ్ ఆఫీసర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్రంలోని జిరాక్స్ మిషన్‌ను అందుబాటులో ఉంచి ఉచితంగా జిరాక్స్ కాపీను అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ఓటు హక్కు ఉందికదా అని చాలా మంది గ్రాడ్యుయేట్ అభ్యర్థులు అనుకుంటున్నారని ఐతే ఇప్పుడు నమోదు చేసుకొన్న ఓటు ద్వారా మాత్రమే పట్టభద్రుల ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంటుందనే విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ టరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఉద్యోగులు ఓటు హక్కు ద్వారా నియంతృత్వ పోకడలు కలిగిన ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి ఉద్యోగుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జిరగిందన్నారు. అదే స్పూర్తితో ఫిబ్రవరి లో జరగనున్న కృష్ణా గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎన్నికలలో మంచి అభ్యర్థిని ఎన్నుకునేందుకు డిగ్రీ ఉత్తీర్ణులైన ప్రతి ఉద్యోగి వార కుటుంబ సభ్యులు ఓటరుగా నమోదు చేసుకోని ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని ఎ.విద్యాసాగర్ కోరారు.

కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర సంఘ కోశాధికారి కె. రంగారావు జిల్లా కార్యదర్శి సభ్యులు డి.సత్యనారాయణ రెడ్డి పి. రమేష్. జి రామకృష్ణ ఎం. నాగేంద్ర నగర శాఖ కార్యవర్గ సభ్యులు సీవీఆర్ ప్రసాద్ షేక్ నాజీరుద్దీన్ వివి ప్రసాద్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఏపీ ఎన్జీజీవో నేతలు కె.వి శివారెడ్డి ఎ.విద్యాసాగర్

## 4నెలల్లోనే రహదారుల మరమ్మతుల కోసం రూ.860కోట్లు మంజూరు : మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,నవంబర్ 2,ప్రభాతవార్త :** నేడు రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులున్నా గుంతలులేని రహదారుల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే ఏకైక సంకల్పంతో రూ.860కోట్లు ఆర్ అండ్ బి శాఖకు కేటాయించడం గర్వకారణమని రాష్ట్రరోడ్లు భవనాలు,పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖమంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.ఇంత భారీ ఎత్తున నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబు ఆర్ అండ్ బి శాఖ రుణపడి ఉంటుందన్నారు.గత ప్రభుత్వం రోడ్లకు సంబంధించి ఏడాదికి రూ.1060కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని నేడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 4నెలల స్వల్పకాల వ్యవధిలోనే రూ.860కోట్లు రోడ్ల మరమ్మత్తులకు కేటాయించడం అసాధారణ నిర్ణయమన్నారు.కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతున్న తీరును రాష్ట్ర ప్రజలందరూ గమనించాలన్నారు.రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాలు వెంటాడుతునా న్న, ఎన్డీయే కూటమి,కేంద్రప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమపథకాలు అందించడంలో ఎక్కడా రాజీపడని విధంగా పాలన అందిస్తున్న ఘనత చంద్రబాబుదేనన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గ నిర్దేశకంలో రోడ్ల నిర్మాణంలో పిపిపి విధానం అమలు తీరును పరిశీలిస్తున్నా మని,ఆ నివేదికల ఆధారంగా 2నెలల్లో పిపిపి విధానంలో ఎన్ని కిమీ మేర రోడ్లు రాష్ట్రంలో చేపట్టవచ్చో అధ్యాయనం చేసి,టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని మంత్రి జనార్ధన్‌రెడ్డి తెలిపారు. -గత ప్రభుత్వంలో ఆర్ అండ్ బి కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి గతంలో ఆర్ అండ్ బి కాంట్రాక్టర్లు అంటే తల ఎత్తుకుని తిరిగే పరిస్థితి...కానీ వైసీపీ ప్రభుత్వంలోకాంట్రాక్టర్లకు చేసిన పనులను కూడా బిల్లులు చెల్లించకపోవడంతో చాలామంది కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి జనార ్ధన్‌రెడ్డి అన్నారు.ఈనాడు కాం ట్రాక్టర్లను పార్టీ పేరుతో వేధించకుండా పాత పెండింగ్ బిల్లులు రూ.200కోట్లు చెల్లించిన ఘనత చంద్రబాబు కే దక్కుతోందన్నారు.

నాడు వైసీపీ ప్రభుత్వం 2019కి ముందు కాంట్రాక్టర్లు చేసిన పనులపై విజిలెన్స్ ఎంక్వైయిరీలు అంటూ కోర్టు ఆర్డర్ ఇచ్చిన తర్వాత కూడా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిన పరిస్థితులు సైతం చూశామన్నారు.

నాడు ఆర్ అండ్ బి,నీరు చెట్టు,ఇతర ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్ల విషయంలో ఏ బిల్లులు ఇచ్చిన పాపాన వైసీపీ ప్రభుత్వం పోలేదన్నారు.

పార్టీలకు అతీతంగా పెండింగ్ బిల్లులు రూ.200కోట్లు విడుదల చేయడంతో కాంట్రాక్టర్లలో తిరిగి భరోసా కల్పించి,వారికి పునర్జన్మ కల్పించిన పరిస్థితి ఎన్డీయే కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవకు బిఆర్‌నాయుడు -6న ప్రమాణస్వీకారం

### - ఏర్పాట్లలో టిటిడి అధికారగణం



**తిరుమల,నవంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆయనకు దేవుని పట్ల ఉన్న ప్రగాఢ భక్తివిశ్వాసం....సామాజిక సేవచేయాలనే తపన.....దేవదేవుని చెంత సేవకుడిగా సేవచేసుకునే భాగ్యం కలగడం జీవితంలో మరచిపోలేనని చిత్తూరు జిల్లా వాసి అయిన టిటిడి బోర్డు నూతన ఛైర్మన్ బిఆర్ నాయుడు చెబుతున్నారు. తాను నిస్వార్థంగా ఆ దేవుని చెంత భక్తుల సేవలో తరించాలనే కోరిక నెరవేరిందని భావిస్తున్నారు. ఏడుకొండలవాడా గోవిందా అంటూ తిరుమలకొండెక్కి వచ్చే భక్తులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించే దిశగా పనితీరు సాగించడం తన మొదటి ప్రాధాన్యతగా చెబుతున్నారు. భక్తుల సేవకు అంకితమవడం తనకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కల్పించిన అవకాశంగా భావిస్తున్నారు. టిటిడి ఛైర్మన్ హోదాలో అటు అధికారులతో ఇటు పాలకమండలి సభ్యులతో కలసి అందరిలో ఒకడిగా సేవలందించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేసేందుకు సిద్ధమవుతున్నారు. టిటిడి ఉద్యోగుల సంక్షేమానికి, సామాన్యభక్తులకు మెరుగైన స్వామివారి దర్శనం కల్పించడమే ప్రాధాన్యతాంశంగా పేర్కొంటూన్నారు. నిత్యం ఏడుకొండలవాడా గోవిందా...ఆపదమొక్కులవాడ గోవింద అంటూ తిరుమలకు వచ్చే భక్తులకు వసతి, దర్శనం మరింత సులభతరం చేసేలా సంస్కరణలు చేయడానికి సుముఖత చూపుతున్నారు. ఈనెల 6వతేదీ బుధవారం తిరుమలలో టిటిడి ఛైర్మన్‌గా నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## శ్రీవారి సేవలో విజిలెన్స్ రిజిష్ట్రార్ శ్రీనివాస శివరామ్



**తిరుమల,నవంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉంటుందని హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్)శ్రీనివాసశివరామ్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులతో కలసి తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - శ్రీవారిసేవలో సినీనటి హేమమాలిని



**తిరుమల,నవంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ,ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, స్వామివారి దయతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించినట్లు సినీనటి హేమమాలిని తెలిపారు. ఐదేళ్ళ వయసులో తిరుమలకు వచ్చానని, చాలా కాలం తరువాత శనివారం శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సినీనటి ఈషాడయల్, మాగుంట శ్రీనివాస్, హేమమాలిని ముగ్గురు కలసి శనివారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.


## వెంకన్నకు దేశవ్యాప్తంగా వేల కోట్ల ఆస్తులు

**ప్రభాతవార్త ప్రతినిధి -తిరుమల:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన హిందూ దేవుడుగా ఖ్యాతిచెందాడు. పలురకాలుగా దాతలు, భక్తులు తమ మొక్కుల్లో భాగంగా కానుకలుగా ఇచ్చిన ఆస్తులు రోజురోజుకూ రెట్టింపవు తున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 85వేలకోట్ల రూపాయలు విలువ చేసే 960 ఆస్తులు ఉన్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం గుర్తించింది. ఈ ఆస్తులకు సంబంధించి పూర్తిగా పరిరక్షించే విషయంలో జియోఫెన్సింగ్ కూడా చేపట్టారు. దేశవ్యాప్తంగా 7,123 ఎకరాల్లో ఆస్తులు విస్తరించివున్నాయి. కాశ్మీరీ నుంచి కన్యాకుమారి వరకు అనేక రాష్ట్రాల్లో భక్తులు తమ కానుకలుగా శ్రీవారికి ఆస్తులను రాసిచ్చారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణా, తమిళనాడు, కర్నాటక,కేరళ,మహారాష్ట్ర, ఒరిస్సా ఇలా పలు ప్రాంతాల్లో వెంకన్న ఆస్తులు కలిగివున్నాడు. ఆపదమొక్కులవాడు, అనాథ రక్షకుడు... తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం నిత్యం దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తులు లక్షమంది వరకు ఉంటుండగా కానుకల రూపంలో హుండీకి సమర్పిస్తున్న ఆదాయం సరాసరి 4కోట్ల రూపాయల వరకు చేకూరుతోంది.

అత్యంత ధనవంతుడుగా వడ్డీకాసుల వెంకన్న కీర్తింపబడుతున్నాడు. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో పలు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులుకున్నట్లు గుర్తించారు. 2014 సంవత్సరం నుంచి ఇప్పటికీ టిటిడి ఏ ఒక్క ఆస్తిని వదులుకోలేదని వెల్లడించారు. టిటిడికి సంబంధించి శ్రీవారికి ఆస్తులు వివిధ జాతీయబ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో 14వేల కోట్లరూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా ఉండగా ఒక్క ఎస్వీఆన్నప్రసాదం ట్రస్ట్‌లోనే 1,600కోట్ల రూపాయలు ఉండటం విశేషం. అంతేగాక 15టన్నుల బంగారుకూడా శ్రీవారి ఖాతాలో నిల్వ ఉంది.

## వరుససెలవులు.. వారాంతం భక్తులతో తిరుమల కిటకిట

### -వెంకన్న సర్వదర్శనానికి 24గంటలు



**తిరుమల,నవంబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు...వారాంతంకావడంతో మూడురోజులుగా తిరుమల భక్తజనసంద్రంగా మారింది. శనివారం ఈ రద్దీ మరింతగా పెరిగింది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూ కాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఏటిజిహెచ్ వరకు చేరాయి. వెలుపల లైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 20గంటలు సమయం కేటాయించారు.. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో ఐదారుగంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. దీంతో టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. భక్తజనంతో నిజంగానే కలియుగవైకుంఠం భక్తజనసంద్రంగా మారింది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ,క్యూలైన్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

తెలుగు రాష్ట్రాల్లో రబీ (యాసంగి) సాగుపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఈ సీజను మార్చి లేదా ఏప్రిల్‌వరకూ కొనసాగనుంది. తెలుగు రాష్ట్రాలతోపాటు, దేశ వ్యాప్తంగా ఈఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వచ్చాయి. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఖరీఫ్‌లో సాగు ప్రధానంగా వర్షాధారంగా పండించే పంటలసాగు ఆలస్యమైంది. కొన్ని చోట్ల అదునులో ఏ పంటలు విత్తుకోలేకపోయారు.మరోవైపు అప్పుడప్పుడూ కురిసిన కుండపోత వర్షాలతో పలు పంటలు వరద ముంపు, ఇసుక మేటలకు గురై రైతులు నష్టాలపాలయ్యారు. ఈవిధంగా ఖరీఫ్‌లో వర్షాభావం,అప్పుడప్పుడూ కురిసిన భారీవర్షాలతో పంటనష్టాలను చవిచూసిన అన్నదాతలు రబీ సీజన్‌పైనే ఆశలు పెట్టుకున్నారు. ఖరీఫ్‌లో వేసిన పంటలు ప్రస్తుతంచివరి దశకు చేరుకోవడం,అలాగే ఏపంటా వేయకుండా ఖాళీగా ఉన్న ప్రాంతాలతో పాటు, రబీ సీజనులో నీటి వసతిఉంటే రబీపంటలుగా పప్పు దినుసులు, నూనెగింజల పంటలను విత్తుకుంటే మంచిది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అపరాల సాగువిస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. గత కొంత కాలంగా ఆకర్షణీయంగా ఉన్న మార్కెట్ ధరలు,సంప్రదాయ పంటల కన్నా స్వల్పకాలంలో అందివచ్చే పంటలే మేలని వ్యవసాయ నిపుణులు సైతం సూచిస్తుండటంతో రైతులు రబీలో వీటి సాగుకు మొగ్గు చూపుతున్నారు.మరోవైపు రబీ పంట దిగుబడులకు సకాలంలో, తగినంత వర్షాలు కీలకంగా ఉంటాయి. రబీ పంటల సాగులో అకాల వర్షాలు రావడం వంటి పరిణామాలు సంభవించి పంటలు దెబ్బతినడం సర్వసాధారణంగా జరుగుతోంది. అయితే బోర్ల కింద కూడా వరిసాగు చేపట్టడం వల్లనీటి వినియోగంతోపాటు,విద్యుత్ వినియోగం పెరిగి యాసంగి పంట చివరి దశలో ఎండిపోవడం గత కొన్ని సం॥లుగా పరిపాటిగా మారింది. మరో పక్క కష్టాల్లోకొట్టుమిట్టాడుతున్నఅన్నదాతలకు యాసంగి పంటలకు ఏమేరకు మద్దతు ధర వస్తుందనేది కలవరానికి గురి చేస్తోంది.

# రబీపైనే అన్నదాతల ఆశలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశ వ్యాప్తంగా రబీ సీజను ప్రారంభమైంది. వర్షాభావ పరిస్థితులు, భారీ వర్షాల నేపథ్యంలో ఖరీఫ్ సాగుకు దూరంగా ఉన్న రైతులు రబీకి సిద్ధమవుతున్నారు. దీంతో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాలువల కింద రబీ సాగు పనుల్లో రైతులు ఇప్పటికే నిమగ్నమయ్యారు. తెలంగాణలో ఈ యాసంగి (రబీ) సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 75 నుండి 78లక్షల ఎకరాల వరకూ వివిధ పంటలు సాగవుతాయని అంచనా. గత ఏడాది కంటే 5.35 శాతం ఎక్కువగా సాగయ్యే అవకాశం ఉంది. గత యాసంగి సీజనులో రాష్ట్రంలో 71లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఈసీజనులో దాదాపు 7లక్షల ఎకరాలు ఎక్కువగా సాగయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే గత ఏడాది 55.30 లక్షల ఎకరాలకు సాగు నీటి సదుపాయం అందించగా, ఈసారి 57 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించేందుకు నీటి పారుదల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. దీనికి తగినట్లుగా రైతుకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉంచేలా చర్యలు చేపట్టారు. ఎరువుల విషయానికి వస్తే యాసంగి పంటల సాగు కోసం అన్ని రకాల ఎరువులు కలిపి దాదాపు 19.60లక్షల టన్నుల వరకూ అవసరం అవుతాయి. గత ఏడాది ఇదే సీజనులో 15.99 లక్షల టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించింది. ఈసారి అంతకంటే 3.61 లక్షల టన్నులు అదనంగా కావాలని కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రతిపాదనలు పంపించింది. ఇందులో ప్రధానంగా 9.8 లక్షల టన్నుల యూరియా, 1.6 లక్షల డిఏపి, 7వేల టన్నుల ఎంఒపి, కాంప్లెక్స్ 7వేల టన్నులు, ఎంఎస్‌పి 6 వేల టన్నులు వొప్పున వ్యవసాయ శాఖ ప్రతిపాదించింది. గత యాసంగిలో కేంద్రం సరఫరా చేసిన ఎరువుల్లో కొన్ని నాసిరకంగా గుర్తించారు. ఎరువుల బస్తాల నుండి 10 వేల నమూనాలను తీసి ల్యాబ్‌లో పరీక్షించగా, అందులో 11 శాంపిల్స్ నాసిరకంగా ఉన్నాయని నిర్ధారణ జరిగింది. మరి ఈసారి కేంద్రం సరఫరా చేసే ఎరువులు ఎలా ఉంటాయనేది చూడాలి. ఇక ఆంధ్రప్రదేశ్ వచ్చే రబీలో రాష్ట్రంలో 57.65 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాలని వ్యవసాయశాఖ నిర్దేశించింది. తద్వారా 94.69 లక్షల టన్నుల మేర దిగుబడులు వస్తాయని అంచనా. ప్రధానంగా 18.97 లక్షల ఎకరాల్లో వరి, 11.17 లక్షల ఎకరాల్లో శనగ, 8.44 లక్షల ఎకరాల్లో మినుము, 5.23లక్షల ఎకరాల్లో మొక్క జొన్న, 2.74లక్షల ఎకరాల్లో జొన్నలు, 2.51లక్షల ఎకరాల్లో వేరుశనగ, 2.46లక్షల ఎకరాల్లో పెసర, 1.77లక్షల ఎకరాల్లో పొగాకు పంటలు సాగు చేయనున్నారు. రబీలో 94.96 కోట్ల రూపాయల సబ్సిడీతో 8.89 లక్షల క్వింటాళ్ల విత్తనాలు



అవసరం అవుతాయి. రాష్ట్రవ్యాప్తంగా 2.64 లక్షల క్వింటాళ్ల సెనగ విత్తనం అవసరం కాగా, ఇప్పటి వరకూ 26 వేల క్వింటాళ్లను పంపిణీకి చర్యలు చేపట్టింది. అలాగే 50,076 క్వింటాళ్ల వరి, 45.647 క్వింటాళ్ల వేరుశనగ, 16,249 క్వింటాళ్ల మినుము విత్తనాలను ఏర్పాట్లు చేసింది. సీజనులో 20.05 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా వేయగా, ఇప్పటికే 6.95 లక్షల టన్నులు ఎరువులు ఉండగా, కేంద్రంనుండి ఇటీవల 1.47లక్షల టన్నులు వచ్చాయి. ప్రస్తుతం అందుబాటులో 8.42లక్షల టన్నుల ఎరువులు ఉన్నాయి. మరోపక్క ఈ రబీలో రైతులకు రూ.1 లక్ష కోట్ల రుణాల పంపిణీ లక్ష్యంగా బ్యాంకర్లు నిర్దేశించారు. ఇందులో రూ.68,060 కోట్ల పంట రుణాలు, రూ.32,390 కోట్ల టర్మ్ రుణాలు ఉన్నాయి. గత ఏడాది రాష్ట్రంలో 3.60 లక్షల మంది కౌలు రైతులకు రూ.4,100 కోట్లపంట రుణాలు పంపిణీ చేయగా, ఈ ఏడాది కనీసం 5 లక్షల మందికి రూ.5 వేల కోట్ల ఇవ్వాలని నిర్ణయించాయి. కాగా అకాల వర్షాల వల్ల పంట నష్టంతో తెలంగాణలో యాసంగి సాగు ముందే ప్రారంభించాలన్న చర్చ సాగుతోంది. ప్రతీ ఏటా యాసంగిలో అకాల వర్షాలు దెబ్బతిస్తున్నాయి. గత యాసంగిలో అకాల వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో చేతికి అందివచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇందులో మక్కలు, మామిడి, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. ఈ వర్షాలకు వరి రైతులే ఎక్కువగా నష్టపోయారు. వడగళ్లతో పొలంలోనే కంకి నుండిధాన్యం గింజలు రాలిపోవడం, ధాన్యం ఆరబోసిన సమయంలో వర్షాలతో తడవడం, కొట్టుకుపోవడం వల్ల నష్టం సంభవించింది. మొత్తంగా అకాల వర్షాల కారణంగా దాదాపు 8,700 కోట్లరూపాయల వరకూ రైతులు నష్టపోవాల్సి వచ్చింది. మరోపక్క నిజామాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు మినహా తెలంగాణలో వానాకాలం (ఖరీఫ్) సీజన్ లో కొన్ని జిల్లాల్లో వివిధ కారణాలతో జూన్ రెండో వారం మొదలు సెప్టెంబరు మొదటి వారం వరకూ వరినాట్లు వేస్తున్నారు. నారు, వరినాట్ల సమయంలో వర్షాలు, సాగు నీరు ఆలస్యం కావడం లేదా ఎక్కువ వర్షాలు కురిసి సాగుకుభూమి సిద్ధం కాకపోవడంతో ఆలస్యంగా వేసిన పంట డిసెంబరు, జనవరి నెలల్లో చేతికి వస్తోంది. ఆ తర్వాత యాసంగి సాగు కోసం ఫిబ్రవరిలో నాట్లు వేస్తుండటంతో పంట కాలం మే, జూన్ వరకూ పోతోంది. ఇది అకాల వర్షాలు, వడగళ్లు పడే అవకాశాలు ఎక్కువగా ఉండే కాలం. దీనికి తగినట్లుగా వానా కాలం పంట చేతికి వచ్చాక భూమి ఆరక ముందే యాసంగి పంటలు వేస్తే దిగుబడి సరిగా వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి.గతంలో పంజాబ్ రైతులు ఇలాంటి సమస్యను ఎదుర్కొన్నారు. అందుకే రైతులు కొంతకాలం ఖరీఫ్, రబీ సాగుకు కొంత కాలం భూమికి విరామం ఇస్తుంటారు. అయితే తెలంగాణలో సాగు సమయం మించిపోతుండటంతో వానా కాలం, యాసంగి సాగుకు పెద్దగా విరామం ఇవ్వడంలేదు. కాగా తెలుగు రాష్ట్రాల్లో వరి సాగుకు నీరు, ఖర్చులు,ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులుతాయని ఉద్యాన శాఖ ఇప్పటికే ఒక ప్రతిపాదన చేసింది. ఎకరం పొలంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చని చెబుతోంది. సీతాఫలం సాగుకు ఎకరానికి రూ.57,900 ఖర్చవుతుండగా, దిగుబడి అయితే 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. అయితే సీతాఫలంపై ఎకరం పొలానికి రూ.2.80 లక్షల ఆదాయం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి రూ.2.20 లక్షలు మిగులుతుంది. అదే వరి పంటను సాగు చేస్తే ఎకరానికి నికర ఆదాయం రూ.12,500 మాత్రమే వస్తుంది. వరి సాగుకు ఎకరానికి రోజుకు 60వేల లీటర్ల నీరు అవసరం ఉం డగా, రూ.25వేలవరకూ సాగుకు ఖర్చవుతుంది. అలాగే పత్తికి ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, ఎకరానికి రూ.30 వేల పెట్టుబడితో నికరంగా 14 వేల రూపాయలు రైతుకు మిగులుతుంది. అల్లంకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు, 69 వేల రూపాయలు ఖర్చవుతుంది. ఇది పోను నికరంగా రూ.2,16,000 ఉంటుంది. బెండకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, 50 వేల రూపాయల వ్యయం కాగా, 1,03,000 రూపాయల నికర ఆదాయం లభిస్తుంది. ఈ నేపథ్యంలో రైతులు రబీ పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు. ●

---

తమిళనాడు

# కొత్త 'దళపతి'!

**ఎ.వి.వి ప్రసాద్**

ప్రారంభం ప్రభంజనమే అనిపించింది. తమిళ అగ్ర నటుడు విజయ్ రాజకీయాల్లోకి తన రాక సూచికగా నిర్వహించిన తొలి బహిరంగ సభ తమిళ రాజకీయ యవనికపై ఒక కొత్త దృశ్యాన్ని ఆవిష్కరించింది. తమిళనాటనే గాక దక్షిణాది ప్రాంతాలన్నిటిలోను అతడు చిరపరిచితుడైన సినీనటుడు కావడం,ఉత్తరాదిన కూడా అప్పుడప్పుడు మెరుస్తూండడంతో ఆ బహిరంగ సభ కొత్త చర్చలకు తెరలేపింది. తమిళగ వెట్రికజగం (టివికె) పేరుతో ఎనిమిది నెలల క్రితం ప్రారంభించిన ఈ పార్టీ అప్పటి నుండి రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నా, గత ఆదివారం (27, అక్టోబరు) నిర్వహించిన మహాసభతో పెద్ద సంచలనమే సృష్టించిందనవచ్చు. విల్లుపురం జిల్లాలోని విక్రంవాండిలో భారీఏర్పాట్లతో నిర్వహించినసభకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచే గాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షల సంఖ్యలో వచ్చిన అభిమానులను చూస్తే అతడికి గల 'ఫాలోయింగ్' ఎంతటిదో అర్థమవుతుంది. దాదాపు 50 నిమిషాల పాటు అతడు ఎంతో ఉద్వేగంతో చేసిన ప్రసంగం వింటే, అతడి తాజా ప్రయత్నం వెనుక ఎంత నిబద్ధత ఉన్నదో స్పష్టమవుతోంది.సినిమాలలో 'దళపతి'గా తెచ్చుకున్న ప్రజాదరణను రాజకీయాలలో పరీక్షించుకోవడం కోసం పార్టీని స్థాపించినట్లు కనిపించినా, 'తమిళ ప్రజల పక్షపాతి'గా తాను రాజకీయాల్లోకి వచ్చానని, ఏదో ఒక 'వాదం' కోసం కాదనీ, తాను ఎవరికీ 'ప్రత్యామ్నాయం' కాదనీ విజయ్ చెప్పిన తీరుచూస్తే అతడి మాటల్లో నిజాయితీ కనిపించిందనే విశ్లేషకులు అంటున్నారు.సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చి ఎంతగానో రాణించిన ఎమ్జీఆర్, ఎన్టీఆర్‌లే తనకు స్ఫూర్తి అని అంటున్నప్పుడు దిక్కులు పిక్కటిల్లేలా అభిమానుల నుంచి జయజయధ్వానాలు మిన్నుముట్టాయి. తమిళనాడులో అవినీతి ప్రబలిపోయిందనీ, రాజకీయ కుటుంబాలు రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశాయనీ, 'ద్రవిడ' పేరు చెప్పి ప్రజలను వంచించే పార్టీలు పాలిస్తున్నాయనీ, అందుకే 'ఎవరోఒకరు వచ్చి రాష్ట్రాన్ని రక్షించరా!' అని ప్రజలు ఎదురు చూస్తున్నారు గనుకనే తాను సినిమా తెరనుంచి రాజకీయ తెరపైకి వచ్చాననీ ఆయన అంటుంటే అక్కడకు వచ్చిన అందరి మనసులు ఉర్రూతలూగాయి. సినిమాలలో విజయ్ తెరపై కనిపించగానే ప్రేక్షకులు ఏదో పూనకం వచ్చినట్టు ఊగిపోతారు.భారీగా కరతాళ ధ్వనులు చేస్తుంటారు. అదే 'ఫాలోయింగ్' ఈ సభలోను కనిపించడం విశేషం. అవినీతి ముసుగులో వచ్చే రాజకీయం తనకు తెలీదనీ, సినిమాలలో ఎంతో 'డిమాండ్' ఉన్న సమయంలో దానిని వదిలేసి ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చాననీ అంటున్నారు. పెరియార్, కామరాజ్‌ల రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తానని అంటూనే 'ద్రవిడ కార్డు' రాజకీయం తాను చేయబోననీ, అట్టడుగు వర్గాల ప్రజలను ఉన్నత స్థాయికి తేవడానికే తాను ఇప్పుడు నిలబడ్డాననీ అన్నారు. సభలో ఆయన అన్న ప్రతిమాటకు అభిమానుల నుంచి లభించిన హర్షధ్వానాలను బట్టి



నటుడు విజయ్

చూస్తే తమిళుల భావి ఆశాజ్యోత విజయ్ అనే అనిపిస్తుంది. అయితే తమిళనాడులో ఇప్పుడు అటువంటి 'రాజకీయ శూన్యత' ఉన్నదా?అన్నది కూడా ఆలోచించాల్సిన విషయమే. మరో 14 నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న డిఎంకె పార్టీకూడా సామాన్యమైనదేమీ కాదు. అర్థశతాబ్దంపైగాద్రవిడ వాదంతో పెనవేసుకుపోయి అనేకసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీ.దాని అధినేత ఎం కరుణానిధి ఇప్పుడు లేకపోయినా ఆయన వారసునిగా ఎం.కె స్టాలిన్ కూడా గత మూడున్నరేళ్లుగా మంచి 'రేటింగ్'తోనే ముందుకు సాగుతున్నారు. అర్థశతాబ్దం నుంచి పలుమార్లు అధికారంలో ఉన్న 'స్టార్ పొలిటీషియన్' ఎమ్జీఆర్ స్థాపించిన అన్నాడిఎంకె పార్టీ కూడా జయలలిత ఉన్నంత వరకు పెద్ద సంచలనాలే సృష్టించింది. అటు కాంగ్రెస్ డిఎంకె పార్టీని, ఇటు బిజెపి అన్నాడిఎంకె పార్టీని పట్టుకొని వేలాడుతున్నాయి గానీ వాటికి అంతగా ప్రాధాన్యం లేదనే చెప్పాలి. ఇక వామపక్షాలు నామమాత్రమే.అంటే రెండుప్రధాన పార్టీలైన డిఎంకె, అన్నాడిఎంకె మధ్య మాత్రమే అధికార పంపిణీ జరుగుతోంది. వాటికి ప్రత్యామ్నాయంగారంగంలోకి దిగాలని పలువురు అగ్రనటులే గతంలోకూడా ప్రయత్నించారు. ముఖ్యంగా ఎమ్జీఆర్‌కు సమ ఉజ్జీఅయిన శివాజీ గణేశన్ భారీ ఫాలోయింగ్‌తోనే పార్టీపెట్టారు కానీ దానిని అధికారంవైపు నడపలేకపోయారు. మరో అగ్రనటుడు విజయ్‌కాంత్ గట్టి పోటీ ఇచ్చారు కానీ ఆయన కూడా అసెంబ్లీలో కొన్నిసీట్లకే పరిమితమయ్యారు. 'సూపర్‌స్టార్' క్రేజ్ సాధించిన రజనీకాంత్ 'రాజకీయాల్లోకి వచ్చేస్తున్నా'నంటూ చాలా సార్లు ఊరించి రకరకాల కారణాల వల్ల మళ్లీ వెనక్కి తగ్గారు.అదే సమయంలో మరో అగ్రనటుడు కమల్‌హాసన్ కూడా పార్టీపెట్టి విఫల యత్నంచేశారు. ఇంకా శరత్‌కుమార్ వంటి మరి కొందరు సీనియర్‌నటులు కూడా రాజకీయ ప్రవేశంచేశారు కానీ వారుకూడా పేరుకే పరిమితమయ్యారు. కొందరు పార్టీ పెట్టి ప్రధాన పార్టీలతో పొత్తు పెట్టుకొని రెండుమూడు అసెంబ్లీ సీట్లు సాధించడానికే పరిమితమయ్యారు కానీ 'రాజకీయ తెర'పై పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. జయలలిత మరణానంతరం అన్నాడిఎంకె పార్టీలో 'వర్గపోరాటం' పెరిగిపోయి ఎన్నికల్లో తగినంతగా రాణించలేకపోతోంది. తమిళనాట గొప్పచరిత్రను సృష్టించిన కరుణానిధి, ఎమ్జీఆర్, జయలలిత, వారికి ముందు అన్నాదురై కూడా సినిమా రంగం నుంచివచ్చి రాజకీయాలనుఏలిన వారే. ఇప్పుడు విజయ్ కూడా తాను అంతటి 'శక్తిమాన్' అంటున్నారు. ప్రజాదరణ అధికంగానే ఉన్న డిఎంకెను ఓడించి 2026ఎన్నికల్లోఆయన ఎంతమేరకు ఆశించిన ఫలితాన్ని సాధించగలరో ఎదురు చూడాల్సిందే. విజయ్ మరో ఎమ్జీఆర్ అవుతారో, లేక మరో కమల్‌హాసన్, విజయ్ కాంత్‌లా మిగిలిపోతారో చూడాలి. ప్రస్తుతానికైతే ఆయన ఒక రాజకీయ సంచలనమే. దక్షిణాదిలో 'ద్రవిడ రాజకీయం' చాలా భిన్నమైనది. అది చివరికి ఎటువంటి ఫలితాలనిస్తుందో మరి! ●

---

ఉత్తరకొరియా

# పెద్దన్నకు సవాల్ విసురుతున్న కిమ్

**గన్ని మోహన్**

మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు, ఒకరినొకరు అంతంచేసుకోవాలన్న కక్షలు కార్పణ్యాలు, మరోపక్క ఉక్రెయిన్‌పై రష్యా నిరంతర దాడులుఇలా ప్రపంచంలో ఏదో ఒకచోట ఉద్రిక్తతలు, హింస చెలరేగుతున్న తరుణంలో నియంత రాజ్యంనుంచి ప్రయోగించిన నిషేధిత క్షిపణి ప్రయోగాలు ఇప్పుడు అగ్రరాజ్యాలను కలవరపెడుతున్నాయి.ఉత్తరకొరియా నియంతగా ముద్రపడిన అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ ఐక్యరాజ్యసమితి ఆంక్షలు విధించినా లక్ష్యపెట్టకుండా సుదూర లక్ష్యాలు ఛేదించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించి అమెరికా, జపాన్ లాంటి దేశాలకు సవాల్ విసిరారు. పొరుగుననే ఉన్న దక్షిణకొరియాను తమకు శతృదేశమేనని ప్రకటించి సరిహద్దులనుసైతం బాంబులతో పేల్చేసిన కిమ్‌మరింత రెచ్చగొట్టేవిధంగా ఆ దేశంలోకి చెత్తబెలూన్లు పంపించి అలజడి సృష్టించారు. ఇప్పుడు ఏకంగా సుదూర లక్ష్యాలు ఛేదించే క్షిపణుల ప్రయోగాలపై దృష్టిపెట్టినట్లు కిమ్ పోకడలు అద్దంపడుతున్నాయి. పైగా శతృదాడులను తిప్పికొట్టేందుకు మనకున్న సంకల్ప బలాన్ని మరెవ్వరూ నిలువరించలేరని కిమ్‌ప్రకటించారు. ఇదే సరైన సైనిక చర్య అని అందువల్లనే మనం అణ్వాయుధ సంపత్తిని బలోపేతం చేసుకుంటున్నామని, ఈవిధానాలు మనం ఎప్పటికీ మార్చుకోకూడదని ప్రకటించిన కిమ్ లక్ష్యం అమెరికాయే అని ఆయన చర్యలు స్పష్టంచేస్తున్నాయి. అత్యంత భారీ వార్‌హెడ్స్ మోస్తూ అమెరికా భూభాగంలోకి ప్రవేశించే క్షిపణులను ఉత్తరకొరియాఅభివృద్ధి చేస్తున్నట్లు అమెరికావద్ద ఇప్పటికే సమాచారం ఉంది. అధ్యక్ష ఎన్నికల్లో తలమునకలవుతున్న అమెరికాకు ప్రస్తుత క్షిపణి ప్రయోగంపై అంతగా ఫోకస్ పెట్టనప్పటికీ కిమ్ చర్యలను ఓ పక్క గమనిస్తూనే ఉంది. కిమ్ ఆదేశాలతోప్రయోగించిన ఈ ఖండాంతర క్షిపణి ఏడువేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి తూర్పు తీరం వైపు సముద్రంలోపడిపోయింది. ఈవిషయం ఉత్తరకొరియాపై డేగకన్నుతో ఉన్న దక్షిణకొరియా, జపాన్‌లు కూడా ధృవీకరించాయి. ఐక్యరాజ్యసమితి దీర్ఘకాలికంగా విధించిన ఆంక్షలను సైతం ఉత్తరకొరియా నియంత ధిక్కరించాడని ఈక్షిపణి ప్రయోగం చెపుతోంది. చివరిసారిగా గత ఏడాది ఒక ఖండాంతర క్షిపణిని ప్రయోగించింది. ఆ క్షిపణి 73 నిమిషాలు ప్రయాణించి వెయ్యికిలోమీటర్లు వెళ్లిందని అప్పట్లోనే దక్షిణకొరియా అంచనా వేసింది. తాజా క్షిపణిని ఉత్తరకొరియా రాజధాని ప్యాంగ్యాంగ్ నుంచి ఉదయం 7.10 గంటలకు ప్రయోగిస్తే సుమారు గంటా26 నిమిషాలు ప్రయాణించి ఉత్తరకొరియా తూర్పువైపు సముద్రంలో కూలిపోయింది. రానున్న కాలంలో అమెరికా వరకూ చేరుకునే విధంగా ఇప్పుడు ఉత్తరకొరియా క్షిపణి తయారీలో నిమగ్నం అయిందని ఈ చర్యలు వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో పొరుగుననే ఉన్న తన శతృదేశంగా కిమ్ భావిస్తున్న దక్షిణ కొరియాపైనా దాడిచేసేందుకు కొన్ని అణుక్షిపణులు కూడా ఉత్తరకొరియా సిద్ధంచేస్తున్నట్లు దక్షిణకొరియా అటు ఐక్యరాజ్యసమితిని, ఇటు అమెరికాను కూడా హెచ్చరించింది. రష్యాతో అంటకాగుతున్న కిమ్ ఉక్రెయిన్‌పై యుద్ధానికి సహకరించేందుకు వేలకొద్దీ సైనికులను కూడా రష్యాకు పంపించారు. అమెరికాకు బద్ధశతృవులుగా ఉన్నదేశాలతో దోస్తీ చేయడంకిమ్‌కు వెన్నతో పెట్టిన విద్య.తన ముందు తరాలనుంచి కూడా ఇదే ధోరణిలో వెళుతున్న ఉత్తరకొరియా ఆర్థికవృద్ధిలో పూర్తిగా వెనుకబడినా అణుక్షిపణుల తయారీలో మాత్రం వెనకడుగు వేయడంలేదు. ప్రస్తుతం చేసిన క్షిపణి పరీక్షలు అమెరికాను లక్ష్యంగా చేసుకునే ప్రయోగించి నట్లు తెలుస్తోంది. డొనాల్డ్‌ట్రంప్ అధ్యక్షుడుగా ఉన్న కాలంలో అప్పటి దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జాయ్ ఇన్ మధ్యవర్తిత్వంతో జరిపిన ముఖాముఖి భేటీ సత్ఫలితాలివ్వలేదు. సరికదా కిమ్ తన వైఖరిని కూడా మార్చుకోలేదు. దక్షిణకొరియా తీరంలో ఉన్న అమెరికా సేనలు తక్షణమే వెను దిరగాలని, తమ దేశంపై విధించిన ఆంక్షల న్నింటినీ ఎత్తివేస్తేనే అమెరికా షరతులను అంగీకరిస్తామని తెగేసి చెప్పిన కిమ్ అప్పటినుంచి తన అణు పరీక్షలను మరింత ముమ్మరం చేసారు. ఈ ప్రయోగాల్లో ఐక్యరాజ్యసమితి ఆదేశాలు సైతంకిమ్ బేఖాతరు చేసాడు. సుదూర లక్ష్యం ఛేదించే తమ ఖండాంతరి క్షిపణి హాస్వాంగ్-19 ఎన్నడూ లేనంత దూరానికి గతంలోఎప్పుడూ ఎగరనంత ఎత్తులో ప్రయాణించిందని పైగా ఈ పరీక్షలను కిమ్ స్వయంగా పర్యవేక్షించాడని దక్షిణ కొరియా వేగులు చెపుతున్నారు. రష్యా, అమెరికా వద్ద ఉన్న ఖండాంతర క్షిపణుల పొడవు 20 మీటర్లు మాత్రమేనని తమహాస్వాంగ్ పొడవు 28మీటర్లు ఉన్నందున లక్ష్యఛేదన మరింత కచ్చితత్వంతో ఉంటుందని ఉత్తర కొరియా అధినేత సంబరపడుతున్నాడు. అయితే పొడవయిన క్షిపణులశతృదేశాల నిఘారాడార్లకు సులువుగా చిక్కుతాయని దక్షిణ కొరియా విశ్వసిస్తోంది. ఈ పరీక్షలతో అమెరికాను చేరుకోగల ఖండాంతర క్షిపణుల అభివృద్ధి చేయడంలో సాంకేతిక పరిమితులను కూడా అధిగమించా మని ఉత్తరకొరియా భావిస్తున్నా, సులువుగా రాడార్లకు చిక్కుతాయని అందువల్ల వాటిని ధ్వంసం చేయడం కూడా సులువేనని దక్షిణ కొరియా చెపుతోంది. కానీ ఈ పరీక్షలను చూస్తుంటే కిమ్ రష్యా, చైనాలకు దగ్గరవుతూ ఇతర ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాలన్నింటినీ దూరం పెడుతున్నట్లు కనిపిస్తోంది. కిమ్ వైఖరిని అత్యంత నిశితంగా పరిశీలిస్తున్న దక్షిణకొరియా వేగులు మాత్రం ఇప్పటి వరకూ చైనా,రష్యాలతో మాత్రమే కిమ్ అత్యంత సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రత్యేకించి అమెరికా అంటేనే ఒంటికాలుపై లేచి ఆగ్రహిస్తున్న కిమ్‌ఎప్పటికైనా అమెరికాకు కంట్లో నలుసుగానే కొనసాగుతాడని నిస్సందేహంగా చెప్పవచ్చు. మరిన్ని దుందుడుకు పరీక్షలకు వెళ్లకముందే అంతర్జాతీయ వేదికలు కిమ్‌ను కట్టడిచేయకపోతే ఎంతటి వినాశనానికి అయినా వెనుకాడబోడు.అందుకుతాజాగా నిర్వహించిన పరీక్షలే ప్రత్యక్ష ఉదాహరణ. ●



కిమ్‌జాంగ్ ఉన్

---

# ఉపాధ్యాయ విద్యాసంస్థలను విస్మరిస్తే ఎలా?



మల్లాడి శ్రీనగేష్

ఉపాధ్యాయ విద్యకు పునాది, పట్టుకొమ్మలైన జిల్లా విద్యా శిక్షణాసంస్థలు, డైట్‌లు బి.ఇ.డి. కళాశాలల ఉనికి తెలుగు రాష్ట్రాల్లో ప్రశ్నార్థకంగా మారింది. ఉపాధ్యాయ శిక్షణా కళాశాలల్లో, డైట్‌లలో 100 శాతం సిబ్బంది లేమితో ఉపాధ్యాయ విద్యకు తీరని నష్టం కలిగించటం రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కోలుకోలేని స్థితిలోఉంది. ఆయా జిల్లాల్లో డైట్‌లలో డి.ఎల్.ఇ.డి. కోర్సుల్లో అడ్మిషన్లు ఉన్నప్పటికీ, బి.ఇ.డి. కళాశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిని తమ భవిష్యత్తుగా ఎంచుకొని నాణ్యమైన డిగ్రీని పొందటానికి అష్టకష్టాలు పడుతున్నప్పటికీ కళాశాలల్లో అధ్యాపకుల కొరత, భర్తీ కాని సబ్జెక్టువారీ సిబ్బంది, కళాశాలల్లో అరకొర సౌకర్యాలు వంటి కీలకాంశాలు ఉపాధ్యాయవిద్యలోనాణ్యతా ప్రమాణాలకు గొడ్డలిపెట్టుగా పరిణమించాయి. పదోన్నతులు లేదా సర్వీస్ నిబంధనల వివాదాలు విద్యార్థులను విపత్కర పరిస్థితుల్లోకి నెట్టేశాయి. అధ్యాపకులు లేదా ఉపన్యాసకులు లేకపోతే పాఠాలు ఎవరు చెబుతారు. భవిష్యత్తరాల విద్యార్థులను ఎవరు తీర్చిదిద్దుతారు. ఇప్పటికే అభ్యసనాలేమితో ఎంతోమంది విద్యార్థులు పాఠశాలలకు దూరమౌతున్నారు. ఒక తరగతిలో ఉత్తీర్ణత సాధించినప్పటికీ, ఆ విద్యార్థి ఆ తరగతి సామర్థ్యాలు కనబరచలేని దుస్థితిలో, గడచిన తరగతి సామర్థ్యాలు ప్రదర్శించటానికి కూడా కొట్టుమిట్టాడుతున్నారు. ఒక విద్యార్థి 5వ తరగతిలో ప్రవేశించినా కనీసం 3వ తరగతి పాఠ్యాంశాన్ని చదవలేని స్థితిలో వున్నారని కనీస గణిత సామర్థ్యాలు కూడా కొరవడ్డాయని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ మధ్య కాలంలోనే కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ నివేదిక 2022 ప్రకారం, 3వ తరగతి చదువుతున్న 58 శాతం విద్యార్థులు క్యాలెండర్లోని నెల, తేదీ రోజులను గుర్తించలేని స్థితిలో ఉన్నారు. మాతృభాషలో చదవటం, క్షుణ్ణంగా చదవటం అన్న అంశాలను విశ్లేషిస్తే జాతీయస్థాయిలో 11శాతం మందికి ఈ విషయాలలో కనీస సామర్థ్యాలు లేవని వెల్లడైంది.37శాతం మంది కనీస స్థాయిలో ఉండగా,42 శాతం మంది కొంచెం మెరుగ్గా వున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలను పరిశీలిస్తే 30 శాతం మంది విద్యార్థులకు తెలుగు భాష చదవటంలో కనీస సామర్థ్యాలు కూడా లేవని నేషనల్ ఎడ్యుకేషనల్ అండ్‌రీసెర్చ్ (ఎన్.సి.ఆర్.టి.),కేంద్ర విద్యాశాఖల నివేదికలో వెల్లడైంది. ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలి.పిల్లల అభ్యసనా సామర్థ్యాలను ఎలా మెరుగుపరచాలి,భావితరాలను ఎలాబాగు చెయ్యాలి. దీనికి కారణం విద్యలో నాణ్యత లేకపోవటంకాదు. అభ్యసనాసామర్థ్యాల సాధనలో వెనుకబడిన విద్యార్థులను మెరుగుపరచటానికి, మారుతున్న కాలంలో అంతర్జాతీయ ప్రమాణాల ఒరవడిని అందరి విద్యార్థుల్లో అనుసంధానం చేయటానికి, సమ్మిళిత విద్యకు సరిపడవ్యూహాల రచనలో సహకరించు ఉపాధ్యాయ విద్యకు పట్టుకొమ్మలైన డైట్, బి.ఎడ్. కళాశాలల ఉనికి ఎక్కడ? డైట్, రాష్ట్రస్థాయి విద్యా శిక్షణా పరిశోధనాసంస్థలలో సుశిక్షితులైన అధ్యాపకుల, ఉపన్యాసకుల నియామకాలు లేక ఏళ్లు గడుస్తుంటే ఈ ప్రశ్నలకు పరిష్కారమెక్కడ? ఉపాధ్యాయ విద్యను ప్రోత్సహించని, విద్యార్థుల భవిష్యత్తుకు పటిష్టమైన వ్యవస్థను సమకూర్చని ఏ ప్రభుత్వమైనా ప్రగతిగురించి ప్రస్తావించటం నేల విడి సాము చేయటమే అవుతుంది. పాఠశాల విద్యకు ఉపాధ్యాయుల నైపుణ్యం,బోధనా ప్రక్రియలు, మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దటానికి కావలసిన శిక్షణలు, పూర్వ ఉపాధ్యాయ, సర్వీసులో వున్న ఉపాధ్యాయులకు అందించాల్సిన బోధనా మెళకువలు, శిక్షణలు, విద్యావ్యవస్థ పునర్నిర్మాణానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై పరిశోధన, పరిపాలన, కర్రిక్యులమ్ పునఃసమీక్ష, జాతీయ విద్యావిధానం 2020లో పొందుపరచిన కీలక అంశాలపై అవగాహన, జాతీయ విద్యాచట్రంలో నూతనంగా ప్రతిపాదించిన అంశాలు, తదనుగుణంగా రాష్ట్ర కర్రిక్యులమ్ రచన, పాఠ్యపుస్తకాల పునఃసమీక్ష వంటికీలకాంశాలు ఇప్పటి ప్రభుత్వాలకు కీలకం అని చెప్పకతప్పదు. ఈ దిశగా తదనుగుణమైన ప్రణాళికలు రూపొందించి వ్యవస్థను బలోపేతం చేయకపోతే బాలలకు నాణ్యమైన విద్య అందించటంలో న్యాయం చేయటం కష్టతరమే! ఎందుకనగా జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం పూర్వప్రాథమిక విద్యను ప్రత్యేకాంశంగా ప్రాథమిక విద్యతో అనుసంధానం చేయటం అందుకు విద్యాశాఖ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ సమన్వయంతో ప్రణాళికలు చేపట్టడం ఇవన్నీ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖకు ముందున్న ప్రధానాంశం. దీనికితోడు విద్యాశాఖకు ప్రత్యక్షంగా కనిపించే విద్యార్థుల్లో కొరవడిన తరగతివారీ విద్యా సామర్థ్యాల సాధన కూడా విద్యావ్యవస్థకు ముందున్న ముఖ్యమైన సవాలే! విద్యార్థులను పాఠశాలకు తీసుకురావటం,బడిలో చేర్పించటం మాత్రమే పాఠశాలల లక్ష్యం కారాదు. బడిలో చేరిన విద్యార్థి చదువు, తరగతివారీ విద్యా సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులను వినూత్న బోధనా విధానాలపై శిక్షణలను అందించటం, అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను తీర్చిదిద్దటం ప్రధాన లక్ష్యంగా పాఠశాల యాజమాన్యాలు గుర్తెరగాలి. ఈ సమస్యలను సమూలంగా పరిష్కరించాలంటే ఉపాధ్యాయులను తీర్చిదిద్దే



రాష్ట్రస్థాయి ఎస్.సి.ఆర్.టి.లను, బి.ఎడ్. కళాశాలలను, డైట్‌లను బలోపేతం చెయ్యాలి. ఆయా కళాశాలల్లో ఖాళీగావున్న ప్రొఫెసర్ల, అధ్యాపకుల, ప్రిన్సిపాల్ ఖాళీలను భర్తీ చేసి ఉపాధ్యాయ శిక్షణా సంస్థలను, వ్యవస్థను బలోపేతం చెయ్యాలి. నిజానికి తెలంగాణా రాష్ట్ర విభజన తర్వాత జిల్లాలను పునర్వ్యవస్థీకరించినప్పటికీ కొత్త జిల్లాల్లో డైట్‌లు ఏర్పాటు చేయలేదు సరికదా 2022 లో అప్పటి ప్రభుత్వం, ఖాళీగా వున్న డైట్ ఉపాధ్యాయ సిబ్బందిని నియమించటానికి ఏకీకృత సర్వీసు నిబంధనలు ఒక అడ్డుగోడగా నిలిచినప్పటికీ కళాశాలల్లో, డైట్ సంస్థల్లో నియామకాలు తప్పని సరిగా గుర్తించి తక్షణమే బి.ఇ.డి., డైట్‌లలో నియామకాలు జరపా లని, ఉపాధ్యాయ విద్యనుబలోపేతం చెయ్యాలని నిర్ణయిం చారు. కాని అప్పటికీ, ఇప్పటికీ నిర్ణయాలు కార్యరూపం దాల్చలేదు. ఉపాధ్యాయ విద్యను ప్రధాన ఎజెండాగా రూపొందించలేదు. సర్వీసు నిబంధనల సమస్య ఉన్నదన్నది వాస్తవమే. కాని సంవత్సరాల తరబడి తగిన పరిష్కారాలను యోచించకపోతే పాఠశాల విద్యలో పోటీని ఎలా ఎదుర్కోవాలి. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల నైపుణ్యాలు ముఖ్యంగా జాతీయ విద్యావిధానం సూచించిన 21వ శతాబ్దపు నైపుణ్యాలను విద్యార్థులకు అందించటానికి కావలసిన ఉపాధ్యాయ శిక్షణ, కావలసిన సాంకేతికతను ఉపాధ్యాయ విద్యలో సమ్మిళితం చేయటం ఎలా అనే అంశాలు పెద్ద చర్చనీయాంశంగా వున్నవిషయం విద్యారం గంలో వున్న ప్రతిఒక్కరికీ విదితమే. కాని సర్వీస్ నిబంధ నలు ఉన్నందువలన సాధ్యమైన మార్గాలను అన్వేషించి సిబ్బంది నియమాలకు ప్రభుత్వం చొరవ చూపాలి. ఉపా ధ్యాయ విద్యను పటిష్టపరచాలి. ఈ పరిస్థితికి ప్రధాన కారణం సుశిక్షితులు, నైపుణ్యమున్న ఉపాధ్యాయ శిక్షణా సంస్థలలో బి.ఎడ్. లేదా టీచర్ ట్రైనింగ్ వృత్తి అర్హతను సాధించకపోవటమే ప్రధాన కారణం. ఎందుకనగా ప్రతి బాలుడు లేదా బాలిక సహజంగానే సహజమైన ప్రతిభను కలిగి వుంటారు. ఆ ప్రతిభను వెలుగులోనికి తేవటానికి రాయిని సైతం శిల్పంగా చెక్కే నైపుణ్యమున్న శిల్పిలా ఉపాధ్యాయుడికీ నేర్పరితనం ఉండాలి కదా! ఈ లోపమే పాఠశాలకు వచ్చే విద్యార్థికి శాపంగా పరిణమించి ప్రతిభ వున్నా తన పయనం పరీక్షలమయమైపోతోంది. ఈ పరిస్థి తులను తక్షణమే తీర్చిదిద్దాలి. ప్రైవేట్ కళాశాలలపై పటి ష్ఠమైన పర్యవేక్షణ, నిఘా ఉంచాలి. అపుడే ప్రభుత్వ కళా శాలలకు ఉనికి, ఉజ్వల భవిష్యత్తు. విద్య ఉమ్మడి జాబితా లో ఉందని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కుమ్ములాడితే మనం నిలబడిన కొమ్మను మనం నరుక్కున్నట్టే. అందుకే ప్రభు త్వాలు స్వార్థ ప్రయోజనాలకన్నా విద్యార్థి ప్రయోజనాలకు ప్రాధాన్యతనివ్వాలి. భావి భారతాన్ని నిర్మించటంలో విద్యావ్యవస్థకు మొదటి పీట వెయ్యాలి. అప్పుడే ప్రగతి సాధ్యమౌతుంది. కలల సాకారానికి ఓ చక్కటి మార్గం సుగమమౌతుంది. ●

# గుంతలు లేని రోడ్లే మా ప్రభుత్వ లక్ష్యం


**చందర్లపాడు నవంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. చందర్లపాడు మండల పరిధిలోని చందర్లపాడు నుంచి పొక్కునూరు



వెళ్ళు ప్రధాన రహదారి మరమత్తులకు శనివారం కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిపాలించిన గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రాన్ని 5 సంవత్సరాలు పరిపాలించిన వైసిపి వారు రాష్ట్రాన్ని గుంతల మయంగా మార్చారని వాటిపై గుప్పెడు మట్టీ కూడా వెయ్యకపోగామరమ్మతులు కూడా చేయని చేతకాని ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమేనని ఎద్దేవా చేశారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గొప్ప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రోడ్ల మరమ్మత్తుల కోసం 8 కోట్లు కేటాయించి వచ్చే సంక్రాంతి నాటికి నియోజకవర్గంలో ఉన్న రోడ్లు మొత్తం కూడా పరిశుభ్రంగా మరమ్మత్తులతో పాటు గ్రామీణ ప్రాంతాలలో నూతన రోడ్లు కూడా వేయనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఏది ఏమైనప్పటికీ నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ పట్టినట్లు అని చెప్పవచ్చు ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ జనసేన కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి కోట వీరబాబు వాసిరెడ్డి ప్రసాదరావు మేకల సుధాకర్ ఉన్నం నరసింహారావు అధికారులతో పాటు తెలుగుదేశం ఉన్నం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుహృద్భావ వాతావరణంలో ఏకమైన రెండు ప్రధాన పార్టీల జిల్లా అధ్యక్షులు రఘురామ్, ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 2, ప్రభాతవార్త :** రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనేదాన్ని రుజువుచేస్తూ రెండు ప్రధాన పార్టీలకు చెందిన సుదీర్ఘకాల ప్రత్యర్థులు సుహృద్భావ వాతావరణంలో కలుసుకుని కరచాలనాలు, ఆలింగనాలతో మమేకమయ్యారు.



అనూహ్య రాజకీయ పరిణామాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడిన మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను జనసేన పార్టీలో చేరటం, పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించటం గురించి అందరికి తెలిసిందే. మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్ నాయకత్వంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలు, విజయవాడ ఎంపితో సహా సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన విషయం విదితమే. అయితే టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి అద్భుత విజయాన్ని సొంతంచేసుకుని ప్రభుత్వ పరిపాలనలో కూడా భాగస్వాములు కావటం జరిగింది. జగ్గయ్యపేట అసెంబ్లీ నుండి కూటమి అభ్యర్థిగా శ్రీరాం రాజగోపాల్, వైఎస్ఆర్‌సిపి నుండి సామినేని ఉదయభాను పోటీచేయటం రాజగోపాల్ విజయం సాధించటం సర్వవిదితమే. తర్వాత జరిగిన పరిణామాల్లో ఉదయభాను జనసేనపార్టీ జిల్లా నేత కావటంతో ఇప్పుడు వీరంతా మిత్రులుగా మారారు. ఉదయభాను జనసేనలో చేరి నెల దాటినా స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏతో కలిసి ఇంత వరకు పాల్గొనలేదు. హఠాత్తుగా శనివారం రఘురామ్ నివాసానికి పట్టణంలోని తన ముఖ్యబలగంతో వెళ్ళిన ఉదయభానుకు రఘురామ్, ఆయన సోదరుడు శివరామ్, టిడిపి పలువురు కౌన్సిలర్లు, నాయకులు స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీలో చేరిన తర్వాత మూడు దశాబ్దాల పైబడిన చరిత్రలో ఏనాడు పార్టీ మారని నెట్టెం రఘురామ్ జిల్లా జంటిల్‌మెన్‌గా గుర్తింపు పొందారు. టిడిపికి జగ్గయ్య పేట నియోజకవర్గంలో జవసత్వాలు అందించేందుకు తన స్థానాన్ని శ్రీరాం రాజగోపాల్‌కు అప్పగించి మూడు సార్లు రాజగోపాల్ విజయం సాధించటంలో కీలకపాత్ర వహించిన రఘురామ్ హుందాగా తనకు టిడిపి అధిష్ఠానం అప్పగించిన జిల్లా అధ్యక్ష కర్తవ్యాలను నిర్వర్తిస్తున్నారు. ఈక్రమంలో ఉదయభాను, రఘురామ్ మర్యాద పూర్వక కలయిక ఇరుపార్టీల కార్యకర్తలకు ఊరట కలిగిస్తోంది. కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల్లో జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన ఉదయభాను తిరిగి జనసేనలో కూడా జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించటం, ఏడు దశాబ్దాల వయసులో కూడా యువకునిగా కష్టపడుతున్న ఉదయభాను జనసేన పార్టీ శ్రేణుల నుండి విశేషమైన స్థానం సంపాదించారు. ఈసందర్భంగా రఘురామ్, ఉదయభాను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ లక్ష్యాలను సాధించే దిశగా తమ కృషి కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వకాలంలో జరిగిన అన్యాయాలు, నష్టపోయిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టే క్రమంలో తాము కూడా క్రియాశీలక భూమిక వహించనున్నట్లు ప్రకటించారు. ఉదయభాను మాట్లాడుతూ జిల్లా పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తాను జిల్లా అంతటా పర్యటిస్తున్నానని, ఇప్పటికి ముగ్గురు ఎంఎల్‌ఏలను కలుసుకున్నానని, రాబోవు రోజుల్లో అందరు ఎంఎల్‌ఏలను ప్రజాప్రతినిధులను కలుసుకుని అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషిచేస్తానని అన్నారు.

## విద్యుత్ చార్జీల బాదుడు నుండి కాపాడండి : సిపిఎం

**ఎ కొండూరు, నవంబరు 2, ప్రభాతవార్త :** కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాలు పెంచిన కరెంట్ చార్జీల బాదుడు నుండి ప్రజలను కాపాడాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ మైలవరం తిరువూరు జాతీయ రహదారిపై శనివారం నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పాత ప్రభుత్వ విధానాల వృద్ధిలో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తూ... అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడవక ముందే ప్రజలపై ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.8వేల కోట్లు భారాన్ని మోపడమే గాక ఇంకా రూ.11వేలకోట్లు ప్రజలపై బాదుడుకు సిద్ధంగా ఉందని



వెంకటేశ్వరరావు ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న సమయంలో వ్యవసాయ మోటార్లకు మీటర్ల విధానాన్ని వ్యతిరేకించి అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని వ్యవసాయ మోటార్లకు మీటర్ల విధానాన్ని తీసుకురామని తీరా అధికారం చేపట్టాక ఆ విధానాన్ని పక్కన పెట్టి ప్రజలను రైతులకు తీరని మోసం చేసిందని ఓడెక్కే దాక ఓడ మల్లన్న ఓడ దిగాక బోడి మల్లన్న అన్నచందంగా కూటమి ప్రభుత్వ వైఖరి ఉందని, ఈ ద్వంద్వ వైఖరిని మానుకుని ప్రజలపై మోపే ట్రూఅప్ చార్జీల కరెంట్ చార్జీల భారాన్ని వెనక్కి తీసుకోవాలని, పెరిగిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పాసం ఆనందరావు మాట్లాడుతూ ఈ నెల 8 నుండి 15 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భారాలపై ప్రజా పోరు ఉద్యమంతో ప్రజల్లోకి వెళతామని విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలని ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శ్రవజయంతి సందర్భంగా ఆటోలు పోటీలు

**నందిగామ నవంబర్ 2 ప్రభాతవార్త:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి వేడుకల లో భాగంగా శ్రీ సత్యసాయి నేషనల్ లీగ్ పోటీల లో భాగంగా నందిగామ సమితి స్థాయిలో కాకాని వెంకటరత్నం కళాశాల నుండి ఒక టీం ఆదివారం ఎన్‌టిఆర్ జిల్లా స్థాయిలో విజయవాడలో జరిగేలీగ్ పోటీలకు వెళ్లే టీం సభ్యులకు కాకాని వెంకటరత్నం కళాశాల కమిటీ అధ్యక్షులు యర్రంరెడ్డి బాబూరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉమామహేశ్వర గుప్తా కమిటీ సభ్యులు వాసిరెడ్డి శివరామ కృష్ణప్రసాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాయప్ప ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సమితి కన్వీనర్ వాసుదేవరావు వాసిరెడ్డి నాగేశ్వరరావు ఎన్‌టిఆర్ జిల్లా సనాతన సారథి ఇన్నారెడ్డి సంధ్యేశ్వరరావు బిల్డర్ కళాశాల పూర్వ విద్యార్థి హనుమంతరావు మహిళా సేవాదళ్ పద్మజ శర్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా మంద వజ్రయ్య

**కంచికచర్ల నవంబర్ 2 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల విజయవాడ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోశనివారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా 62 అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలను నియమించడం జరిగిందన్నారు. దానిలో భాగంగా నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా మంద వజ్రయ్య అనేనన్ను నియమించడం జరిగిందని అని మీడియాకు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన సమన్వయకర్త మంద వజ్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల నాపై ఎంతో నమ్మకంతో నన్ను కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినందున ప్రత్యేక అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఈ నియామకానికి సహకరించిన ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ కు ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు మొవ్వ మోహనరావుకు నందిగామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలెటి సతీష్ కు పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. నాపై ఎంతో నమ్మకంతో నాకు నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమించినందుకు నందిగామ, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నూతనులు సలహాలను పాటిస్తాను, కాంగ్రెస్ పార్టీకి నందిగామ నియోజకవర్గంలో పూర్వవైభవం తీసుకువస్తానని రాబోయే స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి నందిగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# విజయవాడ వార్త



# నేడు గాజుల అలంకరణలో దుర్గమ్మ

### -దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా కార్తీకమాస పూజలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 2, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ వారు ఆదివారం నాడు గాజుల అలంకరణలో భక్తులను అనుగ్రహిం చనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణ మంతా గాజులతో ముచ్చటగా అలంకరిం చారు. ఇఒ కెఎస్ రామారావు ఏర్పాట్లు పర్యవేక్షిం చారు. దుర్గమ్మ వారి ఆలయంలోని ఉపాలయాలైన శ్రీ కామధేను మాత, శ్రీ నటరాజస్వామివారి ఆలయ ప్రాంగణంలో కూడా గాజుల అలంకరణ చేశారు.



**శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు శనివారం వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని ఇఒ వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి



సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 3న శ్రీ అమ్మవారికి గాజుల అలంకరణ ఉత్సవం, ఈనెల 5న నాగుల చవితి సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ స్వామివార్లకు పంచామృతాభిషేకం, భక్తులచే ప్రతిరోజూ సాయంత్రం 6.30గంలకు ఆర్జితసేవగా దీపోత్సవం, ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 4, 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానపథకానికి రు.1,11,116ల విరాళాన్ని విజయవాడకు చెందిన నందిగం వేంకట రమణ, మధు తమ కుటుంబసభ్యులతో కలిసి శనివారం ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**3న గాజుల ఉత్సవ ఏర్పాట్లపై ఇఒ పరిశీలన:** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 3న నిర్వహించబోయే గాజుల ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు ఇఒ కెఎస్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా దండలుగా రూపొందించిన గాజులను పరిశీలించారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో శనివారం సాయంత్రం కళావేదికపై నృత్యనీరాజనం సమర్పించారు. విజయవాడకు చెందిన శ్రీ నటరాజ ఇన్స్టిట్యూటషన్స్ ఆచార్యులు ఎంఎస్ఎం సాత్విక నేతృత్వంలో ఆమె శిష్యబృందం భజమానస, వినరోభాగ్యము, అయిగిరి నందిని, నగుమోము, నమ:శ్శివాయ, బాలకనకమయ, శివశివ యనరాదా, కులుకుల నడవర, కొండలలో నెలకొన్న, బ్రహ్మాంజలి లకు అనుగుణంగా కళాకారులు ఎంఎస్ఎం సాత్విక, నందిత, విజయ, దీప్సిక, వాణి, భార్గవి, కన్యాల, జ్ఞానదీపిక, పల్లవి, అనితలు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి అలరించారు.

## ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలి : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 2,ప్రభాతవార్త:** ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను రోడ్డుపై నిలిపివేయకుండా ప్రజలకు ట్రాఫిక్ సంబంధిత అంతరాయం కల్గకుండా చూడాలని కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శనివారం ప్రధాన కార్యాలయం లోని తన ఛాంబర్‌లో ట్రాఫిక్ సిబ్బంది,ట్రావెల్స్ అసోసియేషన్ సభ్యులతో ట్రాఫిక్ నియంత్రణపై సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ట్రావెల్స్ నుండి సంయుక్తంగా ఈ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రసన్న కుమార్,ఇతర ట్రాఫిక్ సిబ్బంది,ఆంధ్రప్రదేశ్,తెలంగాణ బస్ ఆపరేటర్ల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన నందిగామ ఎమ్మెల్యే

**వీరులపాడు నవంబర్ 2 ప్రభాతవార్త:** మండల కేంద్రం జుజ్జూరు గ్రామంలో ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామిశెట్టి మౌనికకకు సీఎంఆర్ఎఫ్ నిధుల నుండి రూ.77900/- చెక్కుని స్థానిక ఎంఎల్ ఏ తంగిరాల సౌమ్య శనివారం ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నిరుపేదకుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికంగా ఆదుకుంటున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు నందిగామలో తమ కార్యాలయం వద్ద ప్రత్యేకమైన కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు కాపారాంబాబు, ఐటీడీపీ నందిగామ నియోజకవర్గ అధ్యక్షులు కొమ్మూరి శేషు, జనసేన నాయకుల పసుపులేటి వరకుమార్ గోపిసెట్టి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాల వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**వత్సవాయి నవంబర్ 2 ప్రభాతవార్త:** వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాలకు చెందిన వారికి జగ్గయ్యపేట సాహసం సభ్యులు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కన్నెవీడు గ్రామానికి చెందిన మొగిలి చందు 25000 చిన్నమోదుగుపల్లి గ్రామానికిచెందిన నేలవెల్లి కృష్ణారావు 50000, వేమవరం గ్రామానికి చెందిన కట్ట పోచమ్మ 100000 , పోలంపల్లి గ్రామానికి చెందిన వంకాయలపాటి రమేష్ 50000 దోచేపాలెం గ్రామానికి చెందిన గరిమల్ల షేక్ హుస్సేన్ బి. 6208 వత్సవాయి గ్రామానికి చెందిన గరిమల్ల జయలక్ష్మి 25000, వత్సవాయి గ్రామానికి చెందిన కట్ట సీత



96077 ఇందుకుపల్లిగ్రామానికి చెందిన తేలకుంట్ల గోపి 80000 పోలంపల్లి గ్రామానికి చెందిన కంచర్ల నాగమణి 53070 చిన్న మోదుగు పల్లి గ్రామానికి చెందిన కట్ట తిరుపతయ్య 118881 వారికి సీఎం సహాయ నిది నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా పనిచేయాలి : కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 2,ప్రభాతవార్త:** ప్రజల నుండి నిత్యం ఫిర్యాదులు వస్తేనే పనిచేసేలా కాకుండా ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా ఉండేటట్లు పనిచేయాలని,ప్రతి సచివాలయం పరిధిలో నిత్యం పర్యవేక్షిస్తూ సంయుక్త పరిశీలనలో ప్రజల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సచివాలయం సెక్రటరీలను ఆదేశించారు. శనివారం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 286 సచివాలయాల ప్రణాళిక,శానిటరీ, ఎమినిటీస్,సెక్రటరీలతో సంయుక్త పర్యవేక్షణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గత రెండు వారాలుగా చేస్తున్న సంయుక్త పర్యవేక్షణలో సెక్రటరీలు గుర్తించిన సమస్యలేంటి అనే విషయాలపై చర్చించారు. సంయుక్త పరిశీలన చేస్తున్నప్పటికీ ప్రజలకు ఇంకా సమస్యలు ఎందుకున్నాయి వంటి విషయాలపై విశ్లేషించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మూడు సర్కిళ్ళలోనూ సర్కిల్‌కి ఒక సచివాలయం బృందంతో వారు ఈ సంయుక్త పరిశీలనలో ఏమి



గమనించారు,ఎటువంటి సమస్యలను పరిష్కరించారు,ప్రజా స్పందన ఎలా ఉంది అన్న అంశాలపై ఆయన వివరాలడిగి తెలుసుకున్నారు.అనధికార కట్టడాలు,ఖాళీ స్థలాలు,వ్యర్థాలను ఇంటి వద్దనే వేరు చేయడం లాంటి విషయాలపై సెక్రటరీలతో చర్చించి ప్రజలకు ప్లాన్ లేనిదే ఇల్లు కట్టరాదని, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు వేయకూడదని, తడి చెత్త పొడి చెత్తను ఇంటి వద్దనే వేరు చేయడం లాంటి అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తే ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించగలరన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు వస్తేనే కాదు,ఫిర్యాదులు రాకుండా పనిచేయాలని సచివాలయ సిబ్బందికి స్ఫూర్తిని నింపి,సెక్రటరీలు అందరూ వారి సచివాలయం పరిధిలో ఉన్న సమస్యలపై ఇళ్ళపై ఖచ్చితమైన అవగాహన ఉండాలని తెలిపారు. సమావేశంలో అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్)డాక్టర్ డి.చంద్రశేఖర్,చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్‌రెడ్డి,చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,ఇంఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు,జోనల్ కమీషనర్లు రమ్యమ కీర్తన,ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,డిప్యూటీ సిటీ ప్లానర్లు,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు,అసిస్టెంట్ సిటీ ప్లానర్,అసిస్టెంట్ ఇంజనీర్లు,సచివాలయం స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లను పంపిణీ చేసిన 'వసీం బేగ్'

### -కమీషనర్ ఆదేశాల మేరకు పంపిణీ చేసిన వైనం

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 2,ప్రభాతవార్త:** మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళికాధికారి,స్పెషల్ ఆఫీసర్ వసీం బేగ్ 12వ డివిజన్‌లో నెలవారీ పెన్షన్లను పంపిణీ చేశారు. ఆయనతో పాటు సచివాలయ సిబ్బంది కూడ పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న ఎస్ఐ చల్లా కృష్ణ

**ఎ కొండూరు, నవంబరు 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న తిరువూరు సర్కిల్ ఎ కొండూరు పోలీస్‌స్టేషన్ ఎస్సై సిబ్బంది లా అండ్ ఆర్డర్ విషయంలో ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ మండల ప్రాంత ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. ఈ సర్కిల్ పోలీస్‌స్టేషన్ విజయవాడ పోలీస్ కమీషనర్ పరిధిలోకి వెళ్లిన తర్వాత ప్రస్తుత ఎస్సై చల్లా కృష్ణ సిబ్బంది విధి నిర్వాహణలో కులం కార్డు మతం కార్డు పార్టీల కార్డులు వినియోగించుకుని రాజకీయ పబ్బం గడుపుకుంటూ కేసుల రాజీ పరిష్కారం కొరకు ప్రయత్నించే నాయకుల పట్ల ఎస్సై ఎటువంటి రాజీ లేకుండా తనదైన శైలిలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా



చట్టప్రకారం విధి నిర్వాహణలో తమకు నిజం ద్వారా న్యాయం దొరుకుతుందని పలువురు ఫిర్యాదిదారులు మనోభావాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ స్టేషన్ జిల్లా కమీషనరేట్ పరిధిలోకి వెళ్లటం మైలవరం సిఐ పరిధి నుండి తిరువూరు సర్కిల్ పరిధిలోకి మారడంతో పాటు కొత్తగా వచ్చిన ఎస్సై చల్లా కృష్ణ చట్ట ప్రకారం పనిచేస్తుండటటం కింద సిబ్బందిని కూడా ఎప్పటికప్పుడు ఎస్సై విధి నిర్వాహణలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై సమీక్షిస్తూ ఇంకా ఇతర నేరాలు చైన్ స్నాచింగ్ బైక్ రేజింగ్ పేకాట కోడి పందాలు గంజాయి జూదగాళ్ల ఆటలకు కళ్లెం వేస్తూ వారి గుండెల్లో ఎస్సై సింహస్వప్నంలా మారడంతో వారి జూదాలకు నేరాలకు అసాంఘీక శక్తులకు చెక్ పడిందని మండల ప్రజలు ఎస్సై విధి నిర్వాహణను ప్రశంసిస్తున్నారు.

## నూతన టిటిడి చైర్మన్‌తో బొల్లినేని మర్యాదపూర్వక కలయిక

**తిరువూరు, నవంబరు 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ వ్యాప్తంగా అత్యంత పవిత్రంగా ఉన్నటువంటి తిరుమల తిరుపతి దేవస్థానానికి నూతన చైర్మన్‌గా టివి5 ఛానల్ అధినేత బొల్లినేని రాజగోపాల్ నాయుడుని నియమించడం జరగింది. ఆక్రమంలో బొల్లినేని వంశస్థులు సోదరులు తిరువూరు నియోజకవర్గ టిడిపి నాయకులు బొల్లినేని రాజా, హైదరాబాద్ పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ బొల్లినేని ఆంజనేయులు, చిత్తూరు డిసిసిబి మాజీ డైరెక్టర్ బొల్లినేని మోహన్ నాయుడు, బొల్లినేని ఫార్మాస్ ఆఫ్ బెంగుళూర్ అధినేత బొల్లినేని విశ్వనాధ నాయుడు తదితరులు శనివారం హైదరాబాదులోని బిఆర్ నాయుడు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలియచేశారు.

## కర్నాటక ఆలయ సందర్శనకు భారత్ గౌరవ్ రైలు యాత్ర

**విజయవాడ, నవంబర్ 2, ప్రభాత'వార్త' :** కర్నాటకలోని ఆలయాల సందర్శనకోసం మొట్టమొదటిసారిగా భారత్ గౌరవ్ రైలుయాత్రను అందుబాటులోకి తెచ్చినట్లు ఇండియన్ రైల్వేస్ అధికారులు ప్రకటించారు. భారత్‌గౌరవ్ రైలు పథకం కింద మొదటి మరియు ప్రైవేట్ సెక్టార్ సర్వీస్ ప్రొవైడర్ సౌత్‌స్టార్ రైల్, మరియు టూర్ టైమ్స్, భారతదేశం యొక్క అతిపెద్ద టూరిస్ట్ రైలు సర్వీస్ ఆపరేటర్, కర్నాటకకు ప్రత్యేక రైలును ఏర్పాటు చేశామని, ఏపి, తెలంగాణ ప్రజల కోసం గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, నల్గొండ, మిర్యాలగూడ, సికింద్రాబాద్ స్టేషన్లలో ప్రయాణీకులు ఎక్కవచ్చని, 9రోజుల ప్యాకేజ్‌పర్యటన డిసెంబర్ 5న ప్రారంభమవుతుందని, కర్నాటకలోని నవబృందావనం, గోకర్ణ, మురుడేశ్వర్, కొల్లూరు, శృంగేరి, హొరనాడు, ధర్మస్థల, కుకిసుబ్రహ్మణ్య, మైసూర్, శ్రీరంగపట్నం, మేల్కొటే వంటి పుణ్యక్షేత్ర సందర్శనకు ప్రతికోచ్‌లోని ప్రయాణీకులకు, లగేజి భద్రతకోసం సిసి టివి, ప్రత్యేక సెక్యూరిటీ వుంటాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ ప్రయాణం కోసం లీవ్ ట్రావెల్ కన్సెషన్ (ఎల్టీసి) క్లైం చేసుకోవచ్చన్నారు. థర్డ్ ఏసి కి రు.33వేలు, థర్డ్‌ఏసి ప్రీమియం రు.37వేలు, సెకండ్ ఏసికి 40వేలు ప్యాకేజ్ వుందని, ప్రయాణీకులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ట్రైన్‌టూర్.ఇన్ లేదా 9355021516 ద్వారా బుకింగ్ చేసుకోవాలన్నారు.

## భక్తులతో కిటకిట లాడిన శివాలయం



**నందిగామ నవంబర్ 2 ప్రభాతవార్త:** శనివారం కార్తీక మాసం ప్రారంభం కావడంతో నియోజకవర్గంలో నున్న నందిగామ శివాలయం కూడవెల్లి సంగమేశ్వర స్వామి ఆలయం కంచికచర్లలోని శివసాయి క్షేత్రం శివాలయాలల్లో శివనామ స్మరణం మార్మోగినాయి. వేలాది మంది భక్తులు తెల్లవారుజాముల స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించేందుకు భక్తులు ఆలయాల్లో బారులె తీరెరు. ఈ సందబారులు శివాలయాల్లో పరమేశ్వరునికి అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు భావించారు.



# ఏపిని గుంతలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే ఆనందబాబు

**అమృతలూరు, నవంబర్ 2, ప్రభాతవార్త:** రోడ్లకు గుంతలు పూడ్చి జనవరి నాటికి ఎపిని గుంతలు రహిత ఎపిగా రూపుదిద్దేందుకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారంచుట్టారని మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు స్పష్టం చేశారు. శనివారం మిషన్ పాట్ హోల్ ఫ్రీ గుంతల రహిత ఎపి కార్యక్రమాన్ని మూల్పూరు గ్రామంలో ఎమ్మెల్యే ఆనందబాబు పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ మూల్పూరు నుండి జంపని వరకు 4.2కిలోమీటర్లు రోడ్డు గుంతలు పూడ్చేందుకు సిఎం చంద్రబాబు రూ.20లక్షలు మంజూరు చేశారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో 5సం.రాలు రోడ్లు వేసిన దాఖలాలు లేవని, రోడ్లన్నీ



అధ్వానంగా తయారయ్యాయని విమర్శించారు. కనీసం 10కిలోమీటర్లు కూడా ప్రయాణం చేయలేని దుస్థితికి ఎపిని తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పనులు తప్పితే వైసిపి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. సిఎం చంద్రబాబు రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.800కోట్లు నిధులు విడుదల చేశారని తెలిపారు. 2025 కొత్త సంవత్సరం జనవరి నాటికి ఏపిని గుంతలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సిఎం చంద్రబాబు నిర ్ణయం తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బి.మారతీ శేషమాంబ, ఆర్అండ్‌బి డిఇ, కార్యదర్శి కె.సాంబశివరావు, మాజీ జడ్‌పిటిసి శరణు శేషగిరి రాజేంద్రప్రసాద్, విశ్రాంత ఎఇ కృష్ణారావు, గ్రేస్‌పౌండేషన్ అధినేత కైతేపల్లి షాలేంరాజు, నాయకులు యలవర్తి బ్రహ్మానందం, కె.మాధ్యూస్, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీవీ

**ఈపూరు, నవంబర్2, ప్రభాతవార్త:** వరుస్త వైకాపా పాలనలో కనీసం రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చిన పాపాన పోలేదని అధ్వాన్నంగా ఉన్న రోడ్లపై ప్రజలు ప్రయాణం చేయలేక నానా ఇబ్బందులకు గురయ్యారని, ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేక ఉన్నాయని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆవేదన చెందారు. శనివారం మండలంలోని కొండ్రముట్ల గ్రామంలోని రహదారుల్లో ఏర్పడిన గుంతలు పూడ్చే కార్యక్రమంలో ఎమ్మెల్యే జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో



కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ గత పాలకుల వైఫల్యంగా రోడ్లపై ప్రజలు ప్రయాణాలు కూడా చేయలేని పరిస్థితులు తీసుకొచ్చారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబునాయుడు రోడ్ల మరమ్మత్తుల కోసం చేసేందుకుగాను రూ. 826 కోట్లు కేటాయించారని ప్రజలకు మంచి పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## తితిదే ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవికి సగరుల అభినందనలు

**మంగళగిరి, నవంబర్ 2, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగి నూతనంగా నియమితులైన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మంగళగిరి టిడిపి కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో స్థానిక సగర సంఘం నాయకులు కలసి అభినందించారు. నాయకులు జానకీదేవిని దుశ్శాలువాతో సత్కరించి బోకే అందజేశారు. ఇటీవల రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నంద అబద్దయ్యను కూడా సత్కరించారు. అనంతరం సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు



మాటా ్లడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, బిసి మహిళ జానకీదేవికి అత్యున్నతమైన టిటిడి ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా నియమించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సగర సంఘం నాయకులు జుట్టు ఏడుకొండలు, గండికోట అచ్చయ్య, రాజారావు, కలవకొల్లు గోపి, రెడ్డి సుబా ్బరావు, ముద్రబోయిన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మాచర్ల, నవంబరు 2 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీశైలం రోడ్డులో గల అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించే పూజాధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులు ఎ మ్మెల్యేకు వివరించారు.

## అన్నపూర్ణేశ్వరి ఆలయంలో అన్నదానం ప్రారంభం

**మాచర్ల, నవంబరు 2 ప్రభాతవార్త:** పట్టణంలోని సొసైటీ కాలనీలోని మాతా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి దేవాలయంలో శనివారం నుంచి మహా అన్నదాన కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. వేద



పండితులు ఆలయ ప్రాంగణంలో వేద ఆశీర్వచనాలు అందజేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉప ఆలయాల గురించి, ప్రతినిత్యం జరిగే కార్యక్రమాల గురించి, భక్తి నివేదనాల గురించి వేద పండితులు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి వివరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

## పిహెచ్‌సి సిబ్బందిపై డిఎంహెచ్‌వో ఆగ్రహం

**నూజెండ్ల, నవంబర్2, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని సిబ్బంది పనితీరుపై డిఎంహెచ్‌వో బి.రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజెండ్ల పిహెచ్‌సిని ఆకస్మికంగా ఆయన శనివారం తనిఖీ చేశారు. ఈ సయమంలో వైద్యులతో పాటు సిబ్బంది అందుబాటులో లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.



## దీక్షా స్వాములకు సిద్ధి కార్యక్రమం

**వినుకొండ, నవంబర్2, ప్రభాతవార్త:** పట్టణంలోని పెద్ద శివాలయం నందు అయ్యప్ప స్వాముల అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో దీక్షాస్వాములకు సిద్ధి వితరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భగా నిర్వాహక కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది దీక్ష తీసుకున్న స్వాములకు సిద్ధి ఏర్పాటు కార్యక్రమం చేపడుతన్నట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు 600 మందికి మధ్యాహ్నం ఈ



కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో తుమ్మ వెంకటరెడ్డి, రాపర్ల అనిల్‌కుమార్, ఆటో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**తాడేపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త :** అనారోగ్యానికి గురై వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యసేవలు పొంది అర్థికి ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి





మంజూరైన చెక్కులను టిడిపి నాయకులు అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు స్వయంగా లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి పంపిణీ చేశారు. కుంచనపల్లి గ్రామానికి చెందిన కొలగాని నాగేశ్వర రావుకు రూ. 25166/-, ఇప్పటం గ్రామానికి చెందిన తిరుమలశెట్టి ఆదిశేషమ్మకు రూ. 1,62,000/-, కొలనుకొండ గ్రామానికే చెందిన బళ్ళభక్త మార్కండేయులుకు రూ. 97,461/- చెక్కులను అందజేశారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషిచేసిన మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమరా సుబ్బారావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చొరవతో నియోజకవర్గంలోని ఎంతోమంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులు వస్తున్నాయని అన్నారు. జగన్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లులు కూడా చెల్లించకుండా ఎగ్గొట్టిందని ఆరోపించారు. కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ టిడిపి, జనసేన అధ్యక్షులు కానుగోలు కోటేశ్వరరావు, మేకల రాజా, ఇప్పటం గ్రామ టిడిపి జనసేన పార్టీ అధ్యక్షులు శంకరశెట్టి పిచ్చయ్య, గాజుల రాంబాబు, కొలనుకొండ టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కంచర్ల రంగారావు, బళ్ళ నాగరాజు, నూతక్కి నాగేశ్వరరావు, భూక్య శ్రీనివాస్ నాయక్, శ్రీధర్, భూక్య భూపతిరావు, పుసులూరి శ్రీనివాస రావు, కంచర్ల వెంకటేశ్వరరావు, జముడుగాని రత్తయ్య, గాజుల నగేష్, కాటూరి నాగేశ్వరరావు, మేకల రాజా, గడ్డం మురళీకృష్ణ, తోటకూర ప్రవీణ్, అట్లూరి గోపి, కొలగాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ సొమ్ముతో సచివాలయ ఉద్యోగి పరారు

**గురజాల, నవంబరు 2 ప్రభాతవార్త:** మండలంలోని తేలుకుట్ల సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటనారాయణ పింఛన్ సొమ్ముతో




పరారయ్యాడు. గ్రామంలోని 9, 11 క్లస్టర్ పరిధిలో 55 మంది పింఛన్ దారులకు రూ. 2.30 లక్షల పింఛన్ నగదు అందించాల్సి ఉంది. ఈ నగదుతో వెంకటనారాయణ ఈనెల 1వతేదీన పరారయ్యాడు. దీనిపై ఎంపీడీవో గౌసియాబేగం పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా వెంకటనారాయణను జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు శనివారం సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## మండల అభివృద్ధికి కృషి చేయాలి : ఎపిపి మేడం జయరామిరెడ్డి

**నూజెండ్ల, నవంబర్2, ప్రభాతవార్త:** మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపిపి మేడం జయరామిరెడ్డి అన్నారు. నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా ఎంపిపి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సమావేశంలో ఎంపిడివో ఉమాదేవి, తహశీల్ధార్ రమేష్, జెడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



## రైతులు అందించిన ప్రతి సమస్యను పరిష్కరించటం జరుగుతుంది

**యడ్లపాడు, నవంబర్ 2, ప్రభాతవార్త :** రెవెన్యూ గ్రామాలలో నిర్వహించుతున్న రెవెన్యూ సదస్సులలో రైతులు అందజేస్తున్న ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరించటం జరుగుతుందని తహశీల్దార్ విజయశ్రీ పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామ సదస్సులో ఆమె



పాల్గొని ప్రసంగించారు. గ్రామ రెవెన్యూ సదస్సులు పూర్తి అయినాయని తెలిపారు. ఈ సందర్భంగా యడ్లపాడు గ్రామంలో వివిధ రకాల సమస్యలపై మొత్తం 23రాగా, విశ్వనాధ కండ్రికకు సంబంధించి 5అర్జీలు రావటం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు మండల పరిధిలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో వచ్చిన అర్జీలు వివరాలు సందెపూడి 17, జాలాది 37, మైదవోలు59, కారుచోల 55, మద్రిపాలెం 13, విశ్వనాధకండ్రిక 5, వంకాయలపాడు 36, తుర్లపాడు 31, తిమ్మాపురం 41, సొలస 148, ఉన్నవ 41, యడ్లపాడు 23, కొండవీడు 39 అర్జీలు రావటం జరిగిందన్నారు.

## పింఛన్ సొమ్ముతో వెల్ఫేర్ అసిస్టెంట్ పరార్

**ఈపూరు, నవంబర్2, ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ బాణావత్ గోవర్ధన్‌నాయక్ రూ.1,76,000 పింఛన్ సొమ్ముతో పరారయ్యారు. 39 మంది పింఛన్‌దారులకు పంపిణీ చేయకుండా పరారవడంతో పంచాయితీ కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నిరక్షరాసులను అక్షరాసులుగా చేద్దాం

**దుర్గి, నవంబర్ 2, ప్రభాతవార్త :** నిరక్షరాసులను అక్షరాసులుగా తీర్చిదిద్దుదామని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు, వివోఏలకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండలంలో మొత్తం 360 మంది



నిరక్షరాసులను గుర్తించటం జరిగిందన్నారు. వారికి చదవటం, రాయటం నేర్పించేందుకు 36 మంది వాలంటీర్లను నియమించటం జరిగిందని 90 రోజుల్లో చదవటం, రాయటం నేర్పించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శివ ప్రసాద్, ఈఒపిఆర్‌డి సత్యప్రసాద్, సిసిలు చంద్రయ్య, అమర్, బంగారయ్య, శ్యాం, విజయ పాల్గొన్నారు.

# మాచర్ల నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి: కలెక్టర్ అరుణ్‌బాబు

**మాచర్ల, నవంబరు 2 ప్రభాతవార్త:** మాచర్ల నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి స్థల సేకరణకై రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించినట్లు కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. శనివారం మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం మంచికల్లు గ్రామంలో రహదారులు గుంతలు పూడ్చే ప్రారంభ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ చాలాకాలంగా గుంతల రోడ్లతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అది తొలగిపోయి రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రోడ్లు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ అరుణ్‌బాబు పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారానికి వచ్చే వారం ప్రత్యేక రెవెన్యూ సదస్సు



ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి దీపం పథకం ప్రారంభించిందన్నారు. సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా పొందవచ్చన్నారు. బుక్ చేసుకున్న 24, 48 గంటల్లో డెలివరీ అవుతుందన్నారు. నగదు కూడా 24 లేదా 48 గంటల్లో ఆయా ఖాతాల్లో జమ అవుతుందన్నారు. దీపం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హత ఉన్నవారు పింఛన్లు, దీపం పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ సామాజిక అసమానతలు తొలగించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. ప్రజా ప్రతినిధులతో కలిసి సమస్యల పరిష్కారానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. ఇటీవల నకరికల్లు, ఒప్పిచర్ల రోడ్డు ప్రారంభమైందన్నారు. రాష్ట్రంలో 13 రోడ్లు మరమ్మతులకు మంజూరు చేస్తే మనకు నాలుగు రోడ్లు మంజూరు కావడం మంచి విషయమన్నారు. దానికి పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయల కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మురళీకృష్ణ, రోడ్లు, భవనాల శాఖాధికారి రాజానాయక్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మాచర్లలో ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

మాచర్ల, నవంబరు 2 ప్రభాతవార్త: ఆన్‌లైన్ గేముల్లో అప్పులపాలై విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాచర్ల పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనంతపురానికి చెందిన భరత్ మాచర్ల న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పట్టణంలోని విష్ణుప్రియ లాడ్జి వెనుక ఉన్న విద్యార్థుల గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్‌లైన్ ఆటల్లో మోసానికి గురై అప్పులపాలు కావడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## గురజాల డీఎస్పీగా జగదీష్

**గురజాల, నవంబరు 2 ప్రభాతవార్త:** గురజాల డీఎస్పీగా జగదీష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సార్వత్రిక ఎన్నికల్లో గురజాల ట్రైనీ డీఎస్పీగా విధులు నిర్వహించారు. కాగా ఈయనకు ఇక్కడ తొలిపోస్టింగ్ కావడం విశేషం.




## అమరవీరుల ఆశయాల సాధనకు పోరాడదాం

**గురజాల, నవంబరు 2 ప్రభాతవార్త:** అమరవీరుల ఆశయాల సాధనకు పోరాడదామని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు గనిరాజు పిలుపునిచ్చారు. పట్టణంలోని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి స్మారక భవనంలో శనివారం సీపీఐ (ఎంఎల్) ఆధ్వర్యాన జరిగిన అమరవీరుల వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.




పోరాటాల్లో ఎందరో ప్రాణాలను త్యాగం చేశారన్నారు. సమసమాజ స్థాపన కోసం అశువులు బాశారన్నారు. అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, కత్తి జ్యానమ్మ, అచ్చమ్మ, ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**గురజాల, నవంబరు 2 ప్రభాతవార్త:** వెనుకగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన గురజాల పట్టణ శివారులో చోటుచేసుకుంది. మండలంలోని పాత అంబాపురంకు చెందిన లోకసాని నాగిరెడ్డి (38) బ్యాంకు పనులపై ద్విచక్ర వాహనంపై గురజాలకు వస్తుండగా పట్టణ శివారులోని హైవే వద్ద మూలమలుపులో వెనుకగా వచ్చిన టిప్పర్ ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలైన నాగిరెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో 40 రోజులపాటు అయ్యప్ప, భవానీ స్వాములకు భిక్ష కార్యక్రమం

**చిలకలూరిపేటటౌన్, నవంబర్2, ప్రభాతవార్త:** పట్టణంలోని సుభానినగర్‌లో వేంచేసియున్న శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి దేవస్థానమందు అయ్యప్ప, భవానీ దీక్షా తీసుకున్న స్వాములకు 40 రోజులు పాటు భిక్ష కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మాలధారణ చేసినవారందరూ పాల్గొని భిక్ష స్వీకరించాలని ఆలయ ప్రధాన అర్చకుడు వెంకటేశ్వర శాస్త్రి తెలిపారు. శనివారం దేవస్థాన గౌరవాధ్యక్షుడు చల్లా విజయ్‌కుమార్, లోకాభిరామయ్యల ఆధ్వర్యంలో దీక్షాపరులకు అన్నదానాన్ని



ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకుడు వెంకటేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలు అవుపాలు, తేనే, మరియు సుగంధ భరిత ఫలరసాలతో జరుగుతాయని తెలిపారు. భక్తులు ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొని అనంతరం బిక్ష స్వీకరించవలసినదిగా వారు కోరారు.

## అమీన్‌సాహెబ్‌పాలెంలో ఫించన్లు పంపిణీ చేసిన తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు

**నాదెండ్ల, నవంబర్2, ప్రభాతవార్త:** మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా ఫించన్లను తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, సెక్రటరీ మధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగపూర్ణచంద్రరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, విభిన్న ప్రతిభా వంతులకు ప్రతినెలా 1వతేదీనే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వయోజన విద్య శిక్షణ పై అవగాహన కార్యక్రమం

**యడ్లపాడు, నవంబర్ 2, ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడివో హేమలత అధ్యక్షతన



ఉల్లాస్ వయోజన విద్యశిక్షణా కార్యక్రమము శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడివో మాట్లాడుతూ ఉల్లాస్ వయోజనలకు శిక్షణ కార్యక్రమములో మండలంలోని 18పంచాయితీల నుండి చదువు నేర్పించే విద్యా వాలంటీర్లుకు అవగాహన కార్యక్రమం నిర్వహించుతున్నామని, ఇందులో మొదటి విడతగా 15సంవత్సరాలు నుండి 60సంవత్సరాలు లోపు వయస్సు గల చదువురాని అభ్యర్దులు 440మందిని గుర్తించటం జరిగిందని, వీరికి వయోజన విద్య ద్వారా మూడు నెలలు పాటు చదువు నేర్పించి, అక్షర్ జ్ఞాన ం ఇవ్వాలి అని ప్రభుత్వం ముఖ్య ఉద్దేశాన్ని పూర్తి చేయటమే లక్ష్యంగా శిక్షణ అందజేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎమ్ రవీంద్ర కుమార్, ఎసిడిఎస్ సూపర్‌వైజర్ మరియు జిల్లా హెచ్‌డి కో-అర్డినేటర్ డివి ప్రియదర్శిని, సిసిలు, వివోఎలు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, నవంబర్2, ప్రభాతవార్త:** పట్టణంలోని చౌత్రా సెంటర్‌లో గల శివాలయంలో జాష్టి కిన్ను, గట్టినేని సాయి, పూర్ణ గార్ల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. శనివారం ఈ కార్యక్రమాన్ని మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఅయ్యప్ప స్వాములు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## నేడు అవగాహనలో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, నవంబర్ 2, ప్రభాతవార్త :** గత 15సంవత్సరాలుగా ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ ఆదివారం మెదడు నరాల సంబందిత వ్యాధులపై సభ నిర్వహించబడుతుందని సంస్థ కార ్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. నవంబర్ 3వ తేదిన అవగాహన సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ చెరుకూరి పవన్‌కుమార్ ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు. చేస్తుంది.

# వైకాపా రోడ్లను గుంతలు చేస్తే కూటమి ప్రభుత్వం మరమ్మత్తులు చేస్తుంది : ఎమ్మెల్యే



**నరసరావుపేట, నవంబర్ 2 ప్రభాతవార్త :** గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లను ధ్వంసం చేసి గుంటలు చేసిందని సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రోడ్లకు మరమ్మత్తులను చేపట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం నియోజకవర్గంలో రోడ్ల మరమ్మత్తుల కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. అధికారులతో కలిసి ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలయ్యనగర్, ఎన్జీవో కాలనీ, 60 అడుగులరోడ్డు, లింగంగుంట్ల. పెట్లూరివారిపాలెం గ్రామాలలో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు పర్యటించారు. రోడ్ల మరమ్మత్తులతో పాటు డ్రైయినేజీ కాలువల మరమ్మత్తు పనులను వేగంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రజలపై చెత్త పన్ను భారాన్ని వేయడమే గత ప్రభుత్వానికి తెలుసన్నారు. ప్రజలపై భారాలు మోపే ఆ ప్రభుత్వానికి ఓటు తోనే ప్రజలు సాగనంపారన్నారు. పన్నుల భారాన్ని తగ్గించి, రహదారులను నిర్మించి పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. అభివృద్ధిలో అధికారులు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వెంట మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు, ఆర్అండ్‌బి అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో పనిచేయాలి



**నిజాంపట్నం, నవంబరు 2, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసి విద్యార్థుల ఉన్నతికి కృషి చేయాలని ఎంఇఓ శోభాచంద్ అన్నారు. శనివారం మండలంలోని దర్వేష్ పాలెం, కుమ్మరిపాలెం ఎంపియుపి పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. పాఠ్యాంశాలలో ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంఇఓ 2 శేషు , ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటమే ప్రధమ ధ్యేయం

**చెరుకుపల్లి, నవంబరు 2, ప్రభాతవార్త :** గ్రామపంచాయితీలోని అన్ని ప్రాంతాలను



సిసిరోడ్లతో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటమే తమ ప్రధమ ధ్యేయమని బలుసులపాలెం గ్రామపంచాయితీ సర్పంచ్ కొనకాల నాగమల్లేశ్వరి అన్నారు. ఇటీవల పల్లె పండుగలో భాగంగా రూ.15లక్షలతో రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన వారంరోజుల్లో పూర్తి చేయటం పట్ల గ్రామస్థులు, మండలంలోని నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందనలు వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్రస్థాయి పర్యవేక్షణ అధికారులు , మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ సైతం పరిశీలించి అభినందించటం పట్ల గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెదెపా నాయకులు కొనకాల రవికిరణ్ అన్నారు. రూ.15లక్షలతో వారం రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయటంపట్ల అభినందించటమేకాకుండా రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరో రూ.15లక్షలు మంజూరు చేయటం తమ గ్రామాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# డిప్యూటి తహాశీల్దార్‌గా ఉప్పాల రాజేష్



**కొల్లిపర,నవంబరు 2 ప్రభాతవార్త:** మండల డిప్యూటి తహాశీల్ధార్‌గా ఉప్పాల రాజేష్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన దుగ్గిరాలలో డిప్యూటి తహాశీల్ధార్‌గా పనిచేస్తూ బదిలీపై కొల్లిపర మండల డిప్యూటి తహాశీల్ధార్‌గా నియమితులయ్యారు.

# ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన ఉత్పత్తులు

## - జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు

**కొల్లిపర,నవంబరు 2 ప్రభాతవార్త:** పంటలలో నాణ్యమైన ఉత్పత్తులు సాధించాలంటే ప్రకృతి




వ్యవసాయం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని అత్తోట లో ప్రకృతి వ్యవసాయంపై జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి అధ్యక్షతన జరిగిన సభలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వలన రైతులు ఖర్చులు తగ్గించుకోవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి ధర దక్కుతుందన్నారు. అత్తోట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. సమావేశంలో ఆత్మ పీడీ వెంకటేశ్వర్లు, ఏడీఏ సునీత, ఉద్యాణవన శాఖాధికారి జానకి, భూమి భారతి వ్యవస్థాపకుడు యర్రు బాపయ్య, ఉద్యాన వన శాఖాధికారులు, కెఎల్. విశ్వవిద్యాలయం వ్యవసాయ విద్యార్థులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నిద్రతో నేరాల నియంత్రణ



**వేమూరు నవంబరు 2 (ప్రభాతవార్త) :** జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశానుసారం వేమూరు మండలం పెనుమర్రులో శుక్రవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం వద్ద సిఐ పి.ఆంజనేయులు, నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అసాంఘీక కార్యకలాపాలు, వివాదాలు, నేరాలు, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పల్లె నిద్రతో నేరాలను నియంత్రించవచ్చునని అన్నారు. నేర సంబంధిత సమాచారం తెలిస్తే పోలీస్ అధికారులకు లేదా 100, 112నెంబర్లకు కాల్ చేసి చెప్పాలని సూచించారు. గంజాయి, మద్యం రవాణా, క్రయ విక్రయాలకు పాల్పడితే నూతన చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి బస చేశారు. కార్యక్రమంలో పెనుమర్రు, ఉప సర్పంచ్ ఇవి రాజు, టిడిపి నాయకులు మన్నే వేణుగోపాలకృష్ణ, మహిళా పోలీస్, డి.లావణ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన..లో భావకవి చక్రవర్తి దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి

**గుంటూరు కల్చరల్,నవంబర్ 2,ప్రభాతవార్త :** తెలుగులో తిరిగి పోతన కవిత్వాన్ని స్ఫురణకు తెచ్చిన భావకవి చక్రవర్తిగా వక్తగా, మానవతావాదిగా సహృదయుడిగా దేవులపల్లి కృష్ణశా స్త్రి ది ఒక విశేష స్థానమని అవగాహన మనమూ పాడుదాం రండి కార్యక్రమంలో గాయకులు రచయితలు నివాళులర్పించారు. కార్యక్రమంలో సినీదర్శకుడు కృష్ణశాస్త్రి సన్నిహితుడు జయకుమార్ మాట్లాడుతూ కృష్ణశాస్త్రి కవిత్వంలో భావుకత ్వం వెల్లివిరుస్తుం దన్నారు. ఆంధ్రషెల్లీగా ప్రఖ్యాతిగాంచి కృష్ణపక్షం వంటి గొప్పరచనలను తెలుగు పాఠకులకు అందించిన మేటి సాహితీ దురంధరుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి అన్నారు. సీనియర్ గాయకుడు భరత్‌రెడ్డి, గాయనీ గాయకులు అనురాధ, మల్లేశ్వరరావు, కవి జమదగ్ని, ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులున్నా ఏటా రూ2,684 కోట్లతో దీపం-2 పథకం అమలు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,నవంబర్2,ప్రభాతవార్త:** రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నప్పటికి పేదల మేలుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏటా రూ 2,684 కోట్లతో దీపం-2 పథకాన్ని ప్రారంభించారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జగన్‌రెడ్డి చేసిన రూ 14లక్షల కోట్లకు ఏడాదికి వడ్డీలు, వాయిదాలే రూ 70నుంచి 80 కోట్లు అవుతున్న పరిస్థితులలో ముఖ్యమంత్రి చంద్రబాబు లేకపోతే ఈ రాష్ట్రం అధోగతి పాలయ్యేదని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబే ముఖ్యమంత్రిగా లేకపోతే రాష్ట్ర ప్రజలకు ఏ ఒక్క పథకం వచ్చేది కాదని, ఈ గ్యాస్ సిలెండర్లు, ఫించన్లు కూడా వచ్చేవికావని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని చౌత్రా సెంటర్‌లోగల ఆర్యవైశ్య కళ్యాణమండపంలో దీపం-2 పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలెండర్లను మహిళలకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఆర్‌డిఓ మధులతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఉచితగ్యాస్ సిలెండర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్‌సిక్స్ హామీలలో మరో హామీని నెరవేర్చారని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో 61,967 మంది లబ్దిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందించడం జరుగుతుందన్నారు. నవంబర్ నుంచి మార్చి వరకు ఎప్పుడు బుక్ చేసుకున్నా48 గంటల్లోగా వినియోగదారుల ఖాతాలలో నగదు జమ అవుతుందన్నారు. దీపం పథకానికి సిఎం చంద్రబాబు భారీగా ఖర్చుపెడుతున్నారన్నారు. ఏటా రాష్ట్రవ్యాప్తంగా రూ 2,684 కోట్లు ఒక్క పల్నాడు జిల్లాకే ఏడాదికి రూ 163కోట్లు ఖర్చుఅవుతుందన్నారు. కేంద్రం సహకారం రాష్ట్రానికి ఉండబట్టే నిధులు తీసుకురాబట్టి అదంతా సాధ్యమవు తుందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రధాన మోదీ, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్‌లు కలిసి నడవడం వల్లే ఈ పథకాలు వస్తున్నాయన్నారు. సూపర్‌సిక్స్ హామీలను వీలైనంత త్వరలో అమలు చేయాలని సిఎం చంద్రబాబు చూస్తున్నారని అన్నారు. అదే సమయంలో ఆర్థిక వెసులుబాటు, జగన్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడం, అస్తవ్యస్తపాలన గాడిలో పెట్టడం కోసం చంద్రబాబు అవిశ్రాంతంగా కష్టపడుతున్నారని తెలిపారు. రోజు 18గంటలు కష్టపడటం వల్లే ఈ రాష్ట్రం క్రమంగా గాడిలో పడుతుందని అన్నారు. ఫించన్ల విషయంలో కూడా జగన్‌రెడ్డి రూ 10,50లక్షల కోట్లు అప్పుచేసి ఐదేళ్లలో పెంచింది వెయ్యి మాత్రమేనని అన్నారు. అదే చంద్రబాబు ఒక్క సంతకంతో మొదటిరోజేరూ1000 పెంచారన్నారు. జనవరి నుంచి అర్హులైన వారికి కొత్తగా ఫింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. హామీలు అమలుచేస్తూనే పెట్టుబడులు, పరిశ్రమలుతీసుకు రావడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు ఎలా వెళ్లాలో అన్నిరకాలుగా సిఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చేందుకు మంత్రి లోకేష్ 10రోజులపాటు అమెరికాలో పర్యటించారని తెలిపారు. రాక్షసపాలన నుంచి బయటకు తీసుకొచ్చినందుకు రాష్ట్ర ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు కూడా ఉండేవికావని, అటువంటి పాలననుంచి ప్రజలను చంద్రబాబు బయటపడేశారని ప్రత్తిపాటి తెలిపారు.

# క్రీడలతో మానసిక,శారీరక ఆరోగ్యం

**నరసరావుపేట, నవంబర్ 2 ప్రభాతవార్త :** క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఫెడరేషన్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి బాల బాలికల 2024-2025 బాస్కెట్ బాల్ టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే



అరవింద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పోటీలో పాల్గొనాలన్నారు. చదువుతో పాటు క్రీడలు ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమన్నారు. శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం క్రీడల ద్వారా కలుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఆటలలో పిల్లలను ప్రోత్సహించా లన్నారు. క్రీడాకారులతో కలిసి ఈ సందర్భంగా ఆయన కొద్దిసేపు వాలీబాల్ ఆడారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులతో ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు ముచ్చటించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

**మాజీమంత్రి యర్రం నాయుడుకు నివాళి తెలిపిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు :** మాజీమంత్రి కింజరపు యర్రంనాయుడుకు స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వారు జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో వారు చేసిన సేవలు తమకు ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

**సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ:** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శనివారం పంపిణీ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సుబ్బయ్యపాలెం గ్రామానికి చెందిన గాడిపర్తి మల్లేశ్వరికి అందజేశారు. రూ.58 వేల విలువైన చెక్కును బాధిత కుటుంబానికి అందించారు. పేద కుటుంబాలకు వైద్యపరంగా ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థిక సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

# బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేస్తే జరిమానా : సిఐవిజయ్‌చరణ్



**నరసరావుపేట క్రైం, నవంబర్ 2 ప్రభాతవార్త :** పట్టణంలోని బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం నిషేధమని, ఆ విధంగా ఎవరైనా పాల్పడితే వారికి జరిమానా విధించడం జరుగుతుందని వన్‌టౌన్ సి.ఐ. విజయ్‌చరణ్ శనివారం హెచ్చరించారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధూమపానం చేయడం వలన వారి ఆరోగ్యంతో పాటు సమీపంలోని వారి ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు నేషనల్ టుబాకో కంట్రోల్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేసే వారికి రూ.200లు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిధిలో సిగరెట్ల విక్రయాలు నిషేధమన్నారు. మైనర్లకు సిగరెట్లను విక్రయిస్తే అది చట్టరీత్యా నేరమన్నారు. ధూమపానంతో కాలయం, గుండె, ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటుందని సి.ఐ. ఎం.విజయ్‌చరణ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

# డ్వాక్రా యానిమేటర్లకు వాలంటీర్లగా ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం



**కొల్లూరు, నవంబరు 2 (ప్రభాతవార్త) :** మండలంలోని డ్వాక్రా యానిమేటర్లకు వాలంటీర్లుగా ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం శనివారం మండల కేంద్రమైన కొల్లూరు మండల సమైక్య నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపిఎం గాలి రాము అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ యానిమేటర్లు గ్రూపులకు నవబర్ 5వ తేది నుండి రాత్రి 7గంటల నుండి ఎ 8గంటల వరకు ఆయా గ్రూపుల్లో ఉన్న మహిళకు వయోజన విద్య ఉల్లాస్ పై శిక్షణ ఇవ్వాలన్నారు. 2030నాటికి నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించే దిశలో పనియనించాలన్నారు. పాఠశాలలకి అనేక కారణాల వల్ల బడికెళ్ళని 15సంవత్సరాల లేదా ఆపైన అందరికి వయోజన విద్య అక్షరాలు నేర్పించే బాధ్యత మీపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైఖ్య సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు నడిపితే చట్టపరంగా చర్యలు : ఎక్సైజ్ సిఐ రవి



**వేమూరు నవంబరు 2 (ప్రభాతవార్త) :** గ్రామాలో బెల్ట్ షాపులు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ రవి హెచ్చరించారు. శనివారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో లిక్కర్ షాప్ లైసెన్సు దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ హేమంత్, నాగరాజు, అసిస్టెంట్ కమీషనర్ ఎన్ఫోర్మెంట్ విజయ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.దేవదత్ ఆదేశాల మేరకు వేమూరు, కొల్లూరు, అమృతలూరు, చుండూరు మండలాల పరిధిలోని లిక్కర్ షాపు లైసెన్సు దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. లాటరీ పద్ధతి ద్వారా లైసెన్స్ పొందిన లిక్కర్ షాపు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు పెట్టరాదు అన్నారు. షాపు ఏర్పాటుకు సంబంధించి సంబంధిత షాపు బిల్డింగ్ పర్మిషన్, బ్యాంకు గ్యారంటీ పొందుపరిచి పర్మినెంట్ లైసెన్స్ పొందాలన్నారు. నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలని, సమయపాలన ఎమ్మార్పీ రేట్లకే మద్యం విక్రయించాలని తెలియజేశారు. నిబంధనలను అతిక్రమించి బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తే షాపు లైసెన్స్ రద్దుతపాటు, బెల్ట్ షాపులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే వేమూరు, కొల్లూరు మండలాల్లో కేసులు నమోదు చేసినట్లు గుర్తు చేశారు. లిక్కర్ షాపు యజమానులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలని సిఐ రవి సూచించారు.

# చిన్నారులకు షాలెంరాజు ఆశీస్సులు



వేమూరు నవంబరు 2 (ప్రభాతవార్త) : వేమూరు గ్రామం బేతులుపురంలో శనివారం ప్రముఖ పాత్రికేయులు రాయల వినయ్ కుమార్తెల నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజు పాల్గొని చిన్నారులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలు బహుకరించి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలు బహుకరించి ఆశీస్సులు అందజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా ఎవరైనా ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే అభివృద్ధి వద్దని చెప్పడమే : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేటరూరల్, నవంబర్2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఒకవేళ ఇంకా ఎవరైనా ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తే అభివృద్ధి వద్దని చెప్పడమే అవుతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు, ఐదేళ్లలో రోడ్ల నిర్మాణాలకు గానీ, మరమ్మత్తులకు గానీ జగన్‌రెడ్డి ఏ గ్రామానికి నిధులు ఇవ్వలేదని, అయినా ఇంకాఎవరైనా ఆ పార్టీకి ఓట్లేసి వాళ్లు ఉంటే సిగ్గుపడాల్సిన పరిస్థితి అని అన్నారు. శనివారం మండలంలోని గొట్టిపాడు గ్రామంలో రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాల్గొన్నారు. రూ 35లక్షలతో ఆర్ అండ్ బి రోడ్లకు మరమ్మత్తుల పనులు ప్రత్తిపాటి ప్రారంభించారు. రూ 7.50లక్షలతో సిసి



రహదారులు, డ్రైన్ల నిర్మాణానికిభూమి పూజలు చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ ఎలాంటి పాలన అందించిందో చూసిన తర్వాత కూడా ఫ్యాన్‌కు ఓటేస్తున్నారంటే వాళ్లకు ఇంక రహదారులు, మంచినీళ్లతో సహ ఏదీ అవసరం లేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం 10-15 సంవత్సరాలు ఉంటేగానీ గ్రామాలన్నీ సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉందన్నారు. అభివృద్ధి చేయనివారికి, గుంతలు పడినా ప్రయాణానికి అసౌకర్యంగా ఉన్నప్పటికీ ఇంకా ఆఫ్యాన్‌కు ఓటేస్తున్నారంటే అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నామన్నారు. అలాంటి వారికి జ్ఞానోదయం కలుగచేయాలనీ అన్నారు. వైకాపాకు పల్లెలు అంటే నిర్లక్ష్యం, పల్లెలు అంటే తెలుగుదేశం, వాటిని అభివృద్ధి చేయకూడదు, చేసినా తమకు ఓటు వేయరనే ఉద్దేశంతో జగన్ ఉన్నారని తెలిపారు. గ్రామాలలో ఉంటున్న ప్రజలలో కూడా ఐక్యత రావాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్ర ప్రభుత్వంతో పొత్తులో ఉన్నాం కాబట్టే కేంద్రం ఆదుకోబట్టే నిధులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. సూపర్‌సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు సియం చంద్రబాబు సిద్దంగా ఉన్నారన్నారు. 5నెలల్లో సియం చంద్రబాబు ఎంత కష్టం చేశారో ఆలోచించాలన్నారు. నిధులు తేవడానికి గానీ, ప్రాజెక్టులు తేవడానికిగానీ, ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు గానీ సియం చంద్రబాబు నిద్రలేని రాత్రులు గడపటం వల్లనే ఇంతమేరకు అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. ఇది ఏ సియంకు సాధ్యపడదని, అదే చంద్రబాబు గొప్పతనమని ప్రత్తిపాటి కొనియడారు. ఏ చిన్న సంఘటన జరిగినా సియం చంద్రబాబు స్పందిస్తున్నారని, గతంలో ఎప్పుడైనా ఈ పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. రాక్షసపాలన నుంచిబయటపడినందుకు అందరూ సంతోషపడాలని అన్నారు. జగన్‌రెడ్డి లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి ఉండకూడదనే గత శాసనసభ ఎన్నికలలో ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి ఓట్లేసి పట్టం కట్టారని ప్రత్తిపాటి తెలిపారు. ఫ్యాను గుర్తుకు ఓటేస్తే అభివృద్ధిని అడ్డుకున్నట్లేనని, అటువంటి వారంతా ఇకనైనా ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు.

# ఇన్‌ఛార్జి ఎంఈఓగా శ్రీనివాసరెడ్డి బాధ్యతలు



కారంపూడి, నవంబరు 2 ప్రభాతవార్త: కారంపూడి మండల నూతన ఇన్‌ఛార్జి విద్యాశాఖాధికారిగా శ్రీనివాసరెడ్డిని శనివారం ఆర్‌జేడీ నియమించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాల అభివృద్ధి బాటలో నడిపిస్తానంటూ ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలతో విద్యార్థులు లబ్ధిపొందేలా కృషి చేస్తానన్నారు. మండలంలో పని చేస్తున్న ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.

# ఎంబిఏ, ఎంసిఏ విద్యార్థులకు కృష్ణవేణి కళాశాలలో అవగాహన సదస్సు


**నరసరావుపేట టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో శనివారం ఎంబిఏ, ఎంసిఏ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడారు. రాబోయే కాలంలో విద్య, ఉద్యోగ అవకాశాలు ఎలా ఉంటాయో తెలియజేశారు. హైదరాబాద్‌కు చెందిన శివాణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ఎస్.వి.రమణారావు మాట్లాడుతూ భవిష్యత్తు కోర్సులపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎటువంటి నైపుణ్యాలు కావాలో తెలిపారు. ప్రొఫెసర్ సుభాష్‌తేజ్ మాట్లాడుతూ ఏఏ సెక్టార్‌లలో డేటా సైన్స్ ఉపయోగించుకోవాలో, వాటి వలన కలిగే ప్రయోజనాలు ఏమిటో వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సతీష్‌బాబు, సర్ధార్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరాక్ట్ ఆఫ్ నరసరావుపేట ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమం

**నరసరావుపేట టౌన్, నవంబర్ 2 ప్రభాతవార్త :** ఎంఏఎం కళాశాలలో శనివారం రోటరాక్ట్ ఆఫ్ నరసరావుపేట ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమం, హిమోగ్లోబిన్ పర్సంటేజ్ గుర్తింపు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బందికి పరీక్షలు చేశారు. మొత్తం 200 మందికి పరీక్షలు జరిపి వారికి ఫలితాలను తెలియజేశారు. ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, డైరెక్టర్ డి.శ్రావ్య ఈ సందర్భంగా మాట్లాడారు. బ్లడ్ గ్రూపు తెలుసుకోవడం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. ప్రత్యేక క్యాంప్ ద్వారా సేవలందించిన రోటరాక్ట్ ఆఫ్ నరసరావుపేట ఫోనెక్స్ సభ్యులను అభినందించారు. అధ్యక్షులు సజాద్ఘని, డి.అశోక్‌కుమార్, స్వర్ణ రాజేంద్ర, అమర్, పవన్, మన్సూర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఫణి, ప్రిన్సిపాల్ రామారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మదిర సహన కుటుంబానికి అంబటి పరామర్శ

## -జగన్ ప్రతినిధిగా రూ.10లక్షలు చెక్కు అందజేత



**తెనాలి, నవంబరు 2 (ప్రభాతవార్త) :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మదిర సహన మృతి అనంతరం, ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, గుంటూరు జిజిహెచ్‌లో సహన కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంతరం తన వంతుగా పది లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని జగన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలైంది. మాజీ మంత్రి అంబటి రాంబాబు శనివారం తెనాలి పార్టీ కార్యాలయంకు చేరుకున్నారు. అనంతరం తెనాలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మాజీ మంత్రి అంబటి రాంబాబు, పార్టీ శ్రేణులతో కలసి మదిర సహన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సహన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం జగన్ ప్రకటించిన పది లక్షలు ఆర్థిక సహాయం చెక్కను అందజేశారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం అంబటి మీడియాతో మాట్లాడుతూ సహన హత్య అమానుషం అన్నారు. ఈ ఘాతుకం వెనుక మొత్తం ముగ్గురు ఉన్నట్లు బాధితులు చెబుతున్నారని, ఒక్కరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, మిగిలిన ఇద్దరిని తప్పించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ తమ నాయకుడు పరామర్శకు గుంటూరు రావడం వల్లనే ఈ ఘాతుకంలో ఒక్కరినైనా పోలీసులు అరెస్టు చేశారని అన్నారు. జరిగింది దారుణమని అన్నారు. పలువురు స్థానిక వైసిపి నాయకులు వెంట ఉన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' థియేట్రికల్ రిలీజ్ సంక్రాంతికే..



విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ అద్భుతమైన హ్యాట్రిక్ కొలాబరేషన్ తర్వాత మోస్ట్ ఎవైటెడ్ వెంకీ అనిల్3 చాలా క్యురియాసిటీని క్రియేట్ చేస్తోంది. ఈ డైనమిక్ కాంబినేషన్ ఇప్పటికే రెండు పెద్ద హిట్‌లను అందించింది. బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో అనిల్ రావిపూడి ది స్పెషల్ రికార్డ్. అప్ కమింగ్ మూవీ ఫుల్ ఫ్లెడ్జ్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని హామీ ఇవ్వడంతో పాటు, యూనిక్ ట్రైయాంగిల్ క్రైమ్ నెరేటివ్‌ని అందిస్తుంది. ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రానికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ టైటిల్ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సంక్రాంతి రిలీజ్‌కి పర్ఫెక్ట్ మూవీ అనిపించింది. టైటిల్ డిజైన్‌లో రంగోలి, తుపాకీ ఎలిమెంట్స్ ఫెస్టివల్, సినిమా క్రైమ్ థీమ్‌లను సూచిస్తుంది. టైటిల్ ఫాంట్ ఎట్రాక్టివ్‌గా వుంది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో, వెంకటేష్ లుంగీ ధరించి, స్పోర్టింగ్ షేడ్స్, తుపాకీ పట్టుకుని సీరియస్‌గా పోజ్‌లో కనిపించారు. అతని ఆన్- స్క్రీన్ భార్య ఐశ్వర్య రాజేష్ సాంప్రదాయ లుక్‌లో, ఎక్స్ లవర్ మీనాక్షి చౌదరి మోడరన్ అవతార్‌లో ఉన్నారు. వెంకటేష్ లుక్ సాంప్రదాయ, స్టైలిష్ ఎలిమెంట్స్‌తో కట్టిపడేసింది. పోస్టర్‌లో వెంకటేష్ చరిష్మా అదిరిపోయింది. బ్యాక్‌గ్రౌండ్‌లో క్లూస్, ముఖ్యమైన తేదీలు, వార్తపత్రికల క్లిప్పింగ్‌లతో నిండిన ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ బోర్డు ఉంది. ఇది మూవీ ఆసక్తికరమైన కథాంశాన్ని సూచిస్తుంది. మొత్తం మీద, ఫస్ట్‌లుక్ పోస్టర్ క్యూరియాసిటీని రేకెత్తిస్తుంది. పోస్టర్ డిజైన్‌లో అనిల్ రావిపూడి మార్క్ ఆకట్టుకుంది. ఇప్పటికే డబ్బింగ్ పనులు జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియో గ్రఫీ చేస్తున్నారు. తారాగణం: వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, విటి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నల గడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్‌రాజు, బ్యానర్: శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరిష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్‌ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి. వెంకట్, విఎఫ్ఎక్స్: నరేంద్ర లోగిసా, పీఆర్వో: వంశీ-శేఖర్, డిజిటల్: హాష్ ట్యాగ్ మీడియా: మార్కెటింగ్: నాని.

# ప్రేక్షకుల ప్రశంసలే మాకు ఆనందం

'క' చిత్ర దర్శకులు సుజీత్, సందీప్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క' రీసెంట్‌గా థియేటర్స్‌లోకి వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద దీపావళి విజేతగా నిలిచింది. థ్రిల్లర్ సినిమాల్లో ఓ సరికొత్త ప్రయత్నంగా 'క' సినిమా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. ఈ చిత్రాన్ని ప్రేక్షకుల్ని థ్రిల్ చేసేలా రూపొందించి దర్శకులుగా తొలి చిత్రంతోనే తమ ప్రతిభ నిరూపించుకున్నారు. సుజీత్, సందీప్. 'క' సినిమా సక్సెస్ పట్ల తమ సంతోషాన్ని లేటెస్ట్ ఇంటర్వ్యూలో పంచుకున్నారీ దర్శక సోదరులు. దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ, 'క' సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. ఈ ఫీలింగ్‌ను మాటల్లో చెప్పలేక పోతున్నాం. ఇక్కడ విజయం సాధిస్తేనే మనుగడ అనుకున్నాం. అందుకే పట్టుదలగా సినిమా చేశాం. ప్రేక్షకులు మేము ఆశించిన ఫలితాన్ని ఇచ్చారు. ఈ దీపావళిని ఎంతో స్పెషల్‌గా చేశారు. మా కుటుంబ సభ్యుల సంతోషానికి హద్దు లేదు. కిరణ్ మమ్మల్ని సోదరుల్లా చూశారు. ప్రొడక్షన్ నుంచి ప్రతి విషయం ఆయన దగ్గరుండి చూసుకున్నారు. మాదాకా ఏ ఒత్తిడి రానీయలేదు. 'క' సినిమా కథను పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో చెబితే మరింత ఎగ్జైటింగ్ ఉంటుందని అనిపించింది. ఎందుకంటే ఇప్పుడు మన జీవితాల్లో ప్రైవసీ లేదు. సోషల్ మీడియాలో ప్రతి విషయం తెలుస్తోంది. కానీ ఒకప్పుడు ఉత్తరాల ద్వారా తప్ప మరొకరి జీవితాల్లో ఏం జరుగుతోందో తెలుసుకునే వీలు లేదు. అందుకే హీరోకు పోస్ట్ మ్యాన్ క్యారెక్టర్ డిజైన్ చేశాం. కొన్ని ప్రత్యేకతలు ఉండేలా కృష్ణగిరి అనే ఊరిని తీసుకున్నాం. మధ్యాహ్నమే చీకటి పడటం అనేది తెలంగాణలో ఒకఊరిలో జరుగుతుందని చదివాను. ఆ పాయింట్‌ను కృష్ణగిరికి అడాప్ట్ చేశాం. ఈ బ్యాక్ డ్రాప్‌లో మేము అనుకున్న అంశాలు మరింత ఎగ్జైటింగ్‌గా మారాయి. క్లైమాక్స్ నుంచి కథను సిద్ధం చేసుకుని వాటికి ఒక్కోపాయింట్ జస్టిఫికేషన్ ఇస్తూ స్క్రిప్ట్ చేశాం. మా మూవీకి సామ్ సీఎస్ ఇచ్చిన మ్యూజిక్ పెద్ద ప్లస్ పాయింట్ అయ్యింది. సినిమా మొత్తం బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక సౌండ్ క్రియేట్ చేశారాయన. ఇకపై మేము చేసిన సినిమాలు కూడా స్ట్రాంగ్ కంటెంట్‌తోనే యూనిక్ స్టోరీస్‌తో ఇంటర్నేషనల్ రేంజ్ ఐడియాస్ ఉన్న సినిమాలు చేస్తాం. 'క' సినిమాకు పీక్వెల్ చేసే ఆలోచన ఉంది. కృష్ణగిరి ఊరు నేపథ్యం ఏంటి ఆ ఊరిలోని ప్రత్యేకతలకు కారణాలు ఏంటి అనే అంశాలు క ప్రీక్వెల్‌లో చూస్తారు. దర్శకుడు సందీప్ మాట్లాడుతూ, 'క' సినిమా ప్రేక్షలకు ఇచ్చిన విజయం ఎంతో సంతృప్తి ని, సంతోషాన్ని ఇస్తోంది. సోషల్ మీడియాలో ఎక్కడైనా మా సినిమా గురించి నెగటివ్‌గా వస్తే ప్రేక్షకులే వాటికి సమా ధానాలు ఇస్తున్నారు. నేను సుజీత్ తరచూ అనుకునే వాళ్లం. 'క' సినిమా స్క్రిప్ట్ వర్క్ సుజీత్ చేశాడు. నేను మిగతా ఎగ్జిక్యూషన్ చూసుకున్నాను. 'క' సక్సెస్ సందర్భంగా ప్రేక్షకులతో పాటు హీరో కిరణ్‌కి, మా ప్రొడ్యూసర్ గోపికి, డిస్ట్రిబ్యూటర్ వంశీకి థాంక్స్ చెబుతున్నాం. ఏ కథకైనా ప్రిమైజ్ ముఖ్యం. క సినిమాకు మేము చేసింది అదే. సాధారణంగా ఏ కథైనా ఫలానా ఏ,బీ,సీ ఆడియెన్స్‌కు నచ్చుతుందని విభజించుకుంటాం. క సినిమా మల్టీప్లెక్స్ ఆడియెన్స్ కన్నా ఎక్కువగా సినిమాను ఇష్టపడుతున్నారు. కిరణ్ మమ్మల్ని బ్రదర్స్‌లా చూసుకుని సపోర్ట్ చేశారు. ఆయన వల్లే ఇంత ఘన విజయం మాకు సాధ్యమైంది. డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మా ప్రాజెక్ట్‌లోకి వచ్చినప్పుడే మాకు ఎంతో నమ్మకం కలిగింది. ఆయన చాలా మంచి సజెషన్స్ ఇచ్చారు. ఇది తెలుగులోనే కాదే ఏ భాషలోనైనా మంచి విజయం సాధిస్తుందని అన్నారు. 'క' సినిమాకు ప్రేక్షకులదగ్గర నుంచి వస్తున్న రెస్పాన్స్ ఎక్కువ సంతోషాన్నిస్తోంది.




# 15న 'కుబేర' టీజర్ రిలీజ్

సూపర్ స్టార్ ధనుష్ కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర. ప్రొడక్షన్ చివరి దశకు చేరుకున్న ఈ చిత్రం సాంగ్ షాట్‌తో పూర్తవుతోంది. ఏకకాలంలో పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫస్ట్‌లుక్ పోస్టర్స్, గ్లింప్స్ చాలా బజ్ క్రియేట్ చేశాయి. ధనుష్, నాగార్జున, రష్మికమందన్ వరల్డ్స్ ని చూపించే ఫాసినేటింగ్ పోస్టర్ ద్వారా మేకర్స్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. నాగార్జున కూల్, కాన్ఫిడెంట్, వెల్త్‌తో కనిపించారు. ధనుష్ పేదరికంలో బలాన్ని చూపుతో కనిపించారు. మురికి వాడల్లో ఆడుకుంటున్న పిల్లల మధ్య రష్మిక కఠినమైన వాస్తవాలను రిఫ్లెక్ట్ చేస్తూ కనిపించారు. పోస్టర్ సూచించినట్లుగా, శేఖర్ కమ్ముల కుబేర యూనిక్ అండ్ ఇంట్రస్టింగ్ కాన్సెప్ట్‌ను ఎక్స్ ప్లోర్ చేస్తుంది. పాత్రలు, వారి నేపథ్యాలను లోతుగా ప్రెజెంట్ చేసే టీజర్ నవంబర్ 15న విడుదల కానుంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్‌పై సునీల్ నారంగ్, పుస్కురామ్ మోహన్ రావు హై బడ్జెట్, నిర్మాణ విలువలతో భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రంలో జిమ్ సర్భ్ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ మల్టీ లింగ్వెల్ ప్రాజెక్ట్ తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళంలో రూపొందిస్తున్నారు.



# పాన్ ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్‌స్టార్ ప్రభాస్

ప్రాంతీయ సినిమా హద్దులు దాటి పాన్ ఇండియా రేంజ్‌కు వెళ్లిన స్టార్‌హీరోస్ చాలా కొద్దిమందే కనిపిస్తారు. తన బ్లాక్ బస్టర్ సినిమాలు, రికార్డు బాక్సాఫీస్ వసూళ్లతో వారిలో ముందు నిలుస్తున్నారు. రెబెల్ స్టార్ ప్రభాస్. బాహుబలి సినిమాతో మొదలైన ప్రభాస్ పాన్ ఇండియా జర్నీ రీసెంట్‌గా కల్కితో దిగ్విజయంగా కొనసాగుతోంది. థియేట్రికల్, డిజిటల్, శాటిలైట్, ఓవర్సీస్ బిజినెస్.. ఇలా ఏ విషయంలో చూసిన ప్రభాస్ మరే స్టార్ హీరో అందుకోలేనంత స్థాయికి చేరుకున్నారు. ప్రభాస్ సినిమాలు బాలీవుడ్ స్టార్‌తో పోటీ పడేంతగా నార్త్‌లో కలెక్షన్స్ సాధిస్తున్నాయి. ఆయన స్క్రీన్‌పెజెన్స్, ఛరిష్మా ఉత్తరాది ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. అందుకే బాలీవుడ్‌లో తన సినిమాలతో బాక్సాఫీస్ రికార్డులు క్రియేట్ చేస్తున్నారు ప్రభాస్. తమిళ, మలయాళ, కన్నడలోనూ స్థానిక స్టార్ హీరోలతో ప్రభాస్ సినిమాలు పోటీపడడం నిజమైన పాన్ ఇండియా ట్రెండ్ నిదర్శనంగా నిలుస్తోంది. ఓవర్సీస్‌లోనూ ప్రభాస్ ఆకర్షణకు తిరుగులేదు. ఆయన సలార్, కల్కి సినిమాలు ఓవర్సీస్‌లో వసూళ్ల చరిత్ర సృష్టిం చాయి. డిజిటల్ మార్కెట్‌లో హిందీ, రీజనల్‌గా హక్కుల్ని తీసుకునే ట్రెండ్ ప్రభాస్ సినిమాలతో మరింతగా పెరిగిం ది. సలార్ హిందీ వెర్షన్ హాట్ స్టార్ తీసుకోగా, రీజనల్ లాంగ్వేజ్‌లు నెట్ ఫిక్స్ దక్కించుకుంది. కల్కి సినిమా రైట్స్ నెట్ ఫ్లిక్స్ తీసుకోగా, ప్రైమ్ వీడియో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ రైట్స్ కొనుగోలు చేసింది. ఇలా థియేట్రికల్, ఓటీటీ, ఇతర బిజినెస్‌ల ద్వారా ప్రభాస్ సినిమాలు నిర్మాణ వ్యయాన్ని ఎన్నో రెట్ల లాభాలు ఆర్జిస్తున్నాయి. నిర్మాతలకుప్రభాస్ సినిమాలు బెస్ట్ రిటర్న్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ తీసుకొస్తున్నాయి. ప్రభాస్ ప్రస్తుతం తన ప్రాంఛైజీ సినిమాలతో భారీ పాన్ వరల్డ్‌లైనప్ చేసుకున్నారు. ఆయన సలార్2, కల్కి2, స్పిరిట్ చిత్రాలు బాక్సా ఫీస్ వద్ద కొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతున్నాయి.






# 'బ్లాక్ మ్యాజిక్' మూవీ టైటిల్

ఏ2బీ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో 'బ్లాక్ మ్యాజిక్' చిత్రాన్ని ప్రకటించారు అభిరుచి గల రజత్‌రావు. దీపావళి సందర్భంగా ఈ మూవీ టైటిల్ అనౌన్స్మెంట్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ను లాంచ్ చేశారు. ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతుంది. ప్రముఖ మలయాళ దర్శకులు సురేష్ ఉన్నితన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. 'ప్రేమిస్తే' భరత్ హీరోగా నటిస్తున్నారు. లేఖ ప్రజాపతి, స్నేహ అజిత్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సీనియర్ నటులు లాలూ, అజ్మల్ అమీర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ కుమార్ కథ, స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. జెమిన్ జామ్ అయ్యనాథ్ సినిమాటోగ్రాఫర్. బిజిబాల్, ఆర్ సోమశేఖరన్, విష్ణు మోహన్‌సితార సంగీతం అందిస్తుండగా, గోపీ సుందర్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత రజత్‌రావు మాట్లాడుతూ, 'ఇప్పటికే ఈ చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. డిసెంబర్‌లో సినిమా రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నాం' అని చెప్పారు. దర్శకులు సురేష్ ఉన్నితన్ మాట్లాడుతూ, ఈ చిత్రంలో అద్భుతమైన ట్విస్ట్‌లు ఉంటాయి. థియేటర్స్‌లో ప్రేక్షకులు థ్రిల్ ఫీల్ అయ్యే సన్నివేశాలు చిత్రీకరించాం' అని అన్నారు. చిత్రం: బ్లాక్ మ్యాజిక్, నటీనటులు: 'ప్రేమిస్తే' భరత్, లేఖ ప్రజాపతి, స్నేహ అజిత్, లాల్, అజ్మల్ అమీర్ తదితరులు. బ్యానర్: ఏ2బీ ప్రొడక్షన్, నిర్మాత: రజత్‌రావు, దర్శకుడు: సురేష్ ఉన్నితన్, కథ, స్క్రీన్‌ప్లే: సురేష్ ఉన్నితన్, కథ, స్క్రీన్‌ప్లే: శ్రీకుమార్ ఆర్యూటీ: సినిమాటోగ్రాఫర్: జామ్ అయ్యనాథ్, సంగీతం: బిజిబాల్, ఆర్ సోమశేఖరన్, విష్ణుమోహన్ సితార, నేపథ్య సంగీతం: గోపీ సుందర్ తదితరులు.



# 'లక్కీ భాస్కర్' సక్సెస్ చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు

'మహానటి', 'సీతారామం' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ తెలుగులో నటించిన హ్యాట్రిక్ చిత్రం 'లక్కీభాస్కర్' ప్రతిభగల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయిక. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. జి.వి ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడు. దీపావళికానుకగా అక్టోబర్ 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలైంది. ఈ సినిమా పట్ల ఎంతో నమ్మకంగా ఉన్న నిర్మాతలు, అక్టోబరు 30వ తేదీ సాయంత్రం నుంచేప్రీమియర్ షోలు ప్రదర్శించారు. నిర్మాతల నమ్మకం నిజమై మొదటి షో నుంచే ఈ సినిమాకి పాజిటివ్ టాక్ లభించింది. షో షోకి వసూళ్లు భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు వెంకీ అట్లూరి ప్రెస్ మీట్ నిర్వహించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, 'సోషల్ మీడియాలో ఎక్కడా సినిమా గురించి ఒక్క నెగటివ్ కామెంట్ కూడా కనిపించలేదు. అంతలా సినిమాకి పాజిటివ్ టాక్ వచ్చింది. అందుకే ప్రేక్షకులకు థాంక్స్ చెప్పడం కోసం మీడియా ముందుకి వచ్చాము. థాంక్స్ అనేది చాలా చిన్నమాట. సినిమా పట్ల మీరు చూపిస్తున్న ప్రేమకు మాటల్లో చెప్పలేనంత సంతోషం కలుగుతోంది. అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. అన్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి, 'నాగవంశీ ఈ సినిమా మీద ఎంతో నమ్మకంగా ఉన్నారు. సినిమా విడుదలకు ముందే వంశీ చెప్పారు. సినిమాకి ఎక్కడైనా నెగటివ్ కామెంట్ వస్తే అడగండని. అయితే ఈ స్థాయి స్పందన లభిస్తుందని నేను కూడా ఊహించలేదు. నటుడు రాజ్ కుమార్ కశిరెడ్డి మాట్లాడుతూ, 'దుల్కర్ సల్మాన్ గారి స్నేహితుడి పాత్ర కోసం వెంకీ గారు నన్ను తీసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. కసిరెడ్డి కొత్తగా కనిపించాడు అని అందరూ చెబుతుంటే సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా మీడియా నుంచి ఎదురైన పలు ఆసక్తికర ప్రశ్నలకు నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు వెంకీ అట్లూరి సమాధానమిచ్చారు. దర్శకుడు వెంకీ అట్లూరి బ్యాంకింగ్ నేపథ్యంలో ఒక సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఉంది. ప్రేమకథలు చేసే నేను, కాస్త భిన్నంగా సందేశాత్మక సినిమా చేద్దామని 'సార్' కథ రాసుకోవడం జరిగింది. ఈసారి ఇంకా విభిన్నంగా ఏదైనా చేద్దామనుకున్నాను. ఆ ఆలోచన నుంచే 'లక్కీ భాస్కర్' కథ పుట్టింది. యువతతో పాటు కుటుంబ ప్రేక్షకుల నుంచి కూడా ఈ సినిమాకి ఆదరణ లభిస్తోంది. ఇంకో ఆశ్యర్యకర విషయమేంటంటే ఇందులో ఫైట్లు లేనప్పటికీ మాస్ ప్రేక్షకులు ఈ సినిమా నచ్చిందని చెబుతున్నారు. బ్యాంకింగ్, షేర్స్ గురించి కొంత రీసెర్చ్ చేశాను. మా నాన్న స్నేహితుడు కుటుంబరావుకి వీటిపై అవగాహన ఉంది. ఆయనతో కలిసి కొన్ని రోజులు ట్రావెల్ చేసి వాటికి సంబంధించిన విషయాలను తెలుసుకొని కథలో పొందుపరిచాను. సంభాషణలకు మంచి పేరు వస్తుండటం సంతోషంగా ఉంది. మణిరత్నం గారు, త్రివిక్రమ్ గారి స్ఫూర్తితోనే నేను సినీ పరిశ్రమలోకి వచ్చాను. దుల్కర్ గారు స్టార్ అయినప్పటికీ ఒక వ్యక్తి కాళ్లు పట్టుకునే సన్నివేశం చేయడానికి ఏమాత్రం వెనుకాడలేదు. ఇప్పుడు ఆ సన్నివేశానికి అంత మంచి పేరు రావడానికి కారణమే ఆయనే. నిర్మాత సూర్యదేవర నాగవంశీ తెలుగులో కొత్త జానర్ సినిమా చేశాము. ప్రేక్షకుల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. మొదటి రోజు కలెక్షన్లు చాలా బాగా వచ్చాయి. విడుదలకు ముందే 'లక్కీ భాస్కర్'కి నెగటివ్ రివ్యూలు రావని నేను నమ్మకం వ్యక్తం చేశాను. ఇప్పుడు ఆ నమ్మకం నిజమైనందుకు సంతోషంగా ఉంది. 'రాజవారు రాణిగారు' సినిమాలో కశిరెడ్డి నటన, డైలాగ్ డెలివరీ నచ్చింది. అప్పటి నుంచే అతనికి మా బ్యానర్‌లో అవకాశం ఇవ్వాలని అనుకన్నాము. లక్కీభాస్కర్ రూపంలో అది కుదిరింది.



# ఆకట్టుకుంటున్న 'జితేందర్ రెడ్డి' ట్రైలర్

రాకేశ్ వర్రే టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం జితేందర్ రెడ్డి, ఉయ్యాలా జంపాల, మజ్ను సినిమాలు తీసిన విరించి వర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం నవంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ ఇటీవలే విడుదలై అందరినీ ఆకట్టుకుంది. ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకునే అంశాలతో ఉండగా, ప్రధాన పాత్రలు పోషించిన రాకేష్ పర్ఫార్మెన్స్ హైలైట్‌గా నిలిచింది. నిజ జీవిత ఇన్సిడెంట్స్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అన్ని సన్నివేశాలను చక్కగా చిత్రీకరించారు. కాలేజీ రోజుల నుంచే ప్రజా సమస్య కోసం పోరాడుతూ దేశం కోసం ధర్మం కోసం నక్సలైట్లతో జితేందర్ రెడ్డి చేసిన పోరాటాన్ని ఈ సినిమాలో చూపించారు. అంతే కాకుండా, ఆ తర్వాత అతను రాజకీయాల్లోకి రావడం, అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న సీనియర్‌తో మాట్లాడటం ట్రైలర్‌లో చూపించారు. యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రంలో డైలాగ్స్ ప్రధాన ఆకర్షణగా ఉన్నాయి. చక్కని కెమెరా వర్క్‌కి నేపథ్య సంగీతం కూడా తోడవడం కలిసొచ్చే అంశం. టెక్నికల్‌గా ఈ సినిమా అన్ని విభాగాల్లో హైలైట్‌గా నిలిచింది. రాకేష్ ఇప్పటి వరకు పోషించిన అన్ని పాత్రల్లోకి ఇది చాలా డిఫరెంట్ అని తెలుస్తుంది. ఈ చిత్రం కోసం తన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కూడా మెచ్చుకొనే విధంగా ఉంది. 1980 కాలంలో జగిత్యాల చుట్టూ పక్కల జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన సినిమా 'జితేందర్ రెడ్డి'. ముదురుగంటి క్రియేషన్స్‌పై ముదురుగంటి రవీందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. జితేందర్ రెడ్డి సినిమాకి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ పాటికే విడుదలైన సినిమా టీజర్, గ్లిమ్స్, మూడు పాటలు ప్రేక్షకులని అమితంగా ఆకట్టుకున్నాయి. నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కడం ఆసక్తికర అంశం. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా వైశాలిరాజ్, రియాసుమన్, ఛత్రపతిశేఖర్, సుబ్బరాజు, రవి ప్రకాష్.. పలువురు ముఖ్య పాత్రలు పోషించారు. సాంకేతిక నిపుణులు: దర్శకుడు: విరించి వర్మ, నిర్మాత: ముదురు గంటి రవీందర్ రెడ్డి, సహ నిర్మాత: ఉమ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వాణిశ్రీ పొడుగు, ఛాయా గ్రాహకులు: వీ ఎస్ జ్ఞానశేఖర్, సంగీత దర్శకులు: గోపిసుందర్, ఎడిటర్: రామకృష్ణ అర్రం, పీఆర్: మధు విఆర్.



3-11Pg5.qxd:3-11Pg5.qxd 01/01/01 8:10 AM Page 1



# జార్ఖండ్‌లో ఇండియా కూటమి సీట్ల పంపకాలు ఖరారు

## జెఎంఎం 43 స్థానాలు, కాంగ్రెస్ 30 సీట్లకు పోటీ



**రాంచి, నవంబరు 2:** జార్ఖండ్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి విపక్ష ఇండియా కూటమి శనివారం తన సీట్ల పంపకాలను ఖరారు చేసింది. ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ ఆధ్వర్యంలోని జార్ఖండ్‌ముక్తిమోర్చా 43 స్థానాల్లో పోటీ చేస్తుంది. కాంగ్రెస్‌పార్టీ 30స్థానాల్లో పోటీచేస్తుండగా రాష్ట్రీయ జనతాదళ్ ఆరుస్థానాల్లో పోటీచేస్తుంది. ఇక వామపక్షాలు మూడుస్థానాల్లో పోటీచేస్తాయి. నిర్సా, సింద్రి, బాగోదర్ స్థానాలను వామపక్షాలకు వదిలేసారు. ఇండియా బ్లాక్ అభ్యర్థులపరంగా ధనవార్, ఛత్రాపూర్, విశ్రామ్‌పూర్ అసెంబ్లీ స్థానాల్లో స్నేహపూర్వక పోటీ ఉంటుందని వెల్లడించారు. ధన్వార్‌స్థానంలో బిజెపి సీనియర్ నాయకుడు మాజీ ఎంపి బాబూలాల్ మరాండిని పోటీచేయిస్తోంది. జెఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడి, సిపిఐఎంఎల్ సంయుక్తంగా జార్ఖండ్ ఎన్నికల్లో పోటీచేస్తున్నాయి. మూడుసీట్లను మినహాయిస్తే అంటే ఛతార్‌పూర్, బిశ్రామ్‌పూర్, ధన్వర్ స్థానాలనుమినహాయిస్తే ఇతర అన్ని స్థానాలకు సీట్ల పంపకాలను ఖరారుచేసారు. జెఎంఎం మాత్రం ధన్వర్ స్థానంలో సిపిఐంపై స్నేహపూర్వక పోట చేస్తోందని జెఎంఎం ప్రధాన కార్యదర్శి వినోద్‌పాండే తెలిపారు. అయితే ఇండియా బ్లాక్ మాత్రం అధికారికంగా సీట్ల పంపకాలపై ప్రకటన చేయలేదు. 82 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీకి రెండువిడతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఈనెల 13,20 తేదీల్లో పోలింగ్, 23వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. జెఎంఎం ఇప్పటికే తన మొదటి జాబితాను విడుదలచేసింది. ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ బర్హైత్ స్థానం నుంచి పోటీచేస్తుంటే ఆయన భార్య కల్పానా ముర్మసోరెన్ గాండీ అసెంబ్లీ స్థానంలోపోటీకి దిగారు. సోరెన్ ఇప్పటికే మీడియాతో మాట్లాడుతూ ఇండియా బ్లాక్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70స్థానాలకు పోటీచేస్తుందని ప్రకటించారు. 81 స్థానాల్లో 70స్థానాలు కాంగ్రెస్, జెఎంఎం సంయుక్తంగా పోటీ చేస్తాయన్నారు.

ఈ సందర్భంగానే సోరెన్ మాట్లాడుతూ కేంద్రం నుంచి జార్ఖండ్‌కు రావాల్సిన 1.36 లక్షలకోట్ల బకాయిలను విడుదలచేయాలని కోరారు. ఎన్నికల ప్రచారంకోసం ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు జార్ఖండ్‌కు రానున్నందున వారికి తమ రాష్ట్రానికి రావాల్సిన బొగ్గు రాయల్టీ బకాయిలు 1.36 లక్షల కోట్లు అందచేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే బిజెపి ఎంపిలు కూడా ఇందుకోసం కృషి చేయాలని కోరారు.

**బకాయిలు చెల్లించాలని చేతులు జోడించి అభ్యర్థిస్తున్నా: ప్రధాని మోడీని కోరిన జార్ఖండ్ సిఎం**

తమ రాష్ట్రానికి అందాల్సిన బకాయిలు వెంటనే అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కోరారు. వాటి ఆలస్యం కారణంగా తమ ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షాలకు చేతులు జోడించి అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల వేళ రాష్ట్రంలో అగ్రనేతలు పర్యటించనున్న నేపథ్యంలో సోరెన్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అలాగే ప్రధానికి రాసిన లేఖను పంచుకున్నారు. ప్రధాన మంత్రి, హోంమంత్రి రాష్ట్రానికి వస్తున్నారు. జార్ఖండ్‌కు రూ.1.36లక్షల కోట్లు బొగ్గు బకాయిలను క్లియర్ చేయమని మరోసారి చేతులు జోడించి అభ్యరిస్తున్నాను. రాష్ట్రానికి ఈ మొత్తం చాలా కీలకం. బిజెపి ఎంపిలు సైతం బకాయిలు వచ్చేందుకు కృషి చేయాలి అని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రధానికి రాసిన లేఖను పోస్ట్ చేశారు. ప్రధాని రాసిన లేఖలో బొగ్గు కంపెనీల నుంచి మాకు రూ.1.36లక్షల కోట్లు రావాలి. చట్ట నిబంధనలు,న్యాయపరమైన ప్రకటనలు ఉన్నప్పటికీ బొగ్గు కంపెనీలు ఎటువంటి చెల్లింపులు చేయడంలేదు. రాష్ట్రం లేవనెత్తిన న్యాయమైన డిమాండ్ చెల్లింపులో ఈజాప్యం ప్రజలకు కోలుకోని నష్టాన్ని కలిగిస్తోంది అని పేర్కొన్నారు. జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈనెల 13,20నరెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# రైతులకు ఇచ్చిన నోటీసులన్నీ వాపస్

## వక్ఫ్ భూముల వివాదంపై కర్ణాటక సిఎం సిద్ధరామయ్య



**బెంగళూరు, నవంబరు 2:** వక్ఫ్ భూముల వివాదంలో రైతులకు జారీ చేసిన అన్ని నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య శనివారం అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ, మెనారిటీ సంక్షేమ శాఖ, కర్ణాటక వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారులతో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. 'వక్ఫ్ ఆస్తులతో ముడిపడిన భూరికార్డులకు సంబంధించి రైతులకు అందించిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్ని డిప్యూటీ కమిషనర్లకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఆయన పేర్కొన్నారు' అని సిఎంఓ కార్యాలయం తెలిపింది. కాగా, విజయపుర జిల్లాకు చెందిన పలువురు రైతులకు తమ భూములు వక్ఫ్ ఆధీనంలోకి వస్తాయని వెంటనే ఖాళీ చేయాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో రైతులు తీవ్ర నిరసనలు తెలిపారు.

అయితే బిజెపి అధికారంలో ఉన్న 2019 నుంచి 2022 మధ్య విజయపుర జిల్లా లోని రైతులకు వక్ఫ్ బోర్డు నోటీసులు పం పించిందని కాంగ్రెస్ ఆరోపించింది.దీనిపై ఇటీ వల సిద్ధరామయ్య స్పందించి రైతులు ఎవరినీ ఖాళీ చేయబోమని, వారికి జారీ చేసిన నోటీసులను ఉపసంహరించుకుంటామని చెప్పారు. 50 యేళ్ల క్రితమే తమ పేరిట కొన్ని భూములు రిజిస్టర్‌అయినట్లు వక్ఫ్‌బోర్డు పేర్కొందని, అయితే, ఏదైనా క్లెయిమ్‌లు చెల్లుబాటు కావాలంటే వక్ఫ్, రెవెన్యూ రికార్డులు తప్పనిసరిగా సమ లేఖనం చేయాలని కర్ణాటక హోంమంత్రి జి.పర మేశ్వర తెలిపారు. లేదంటే రెవెన్యూ రికార్డులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

## అమెరికా, ఇజ్రాయెల్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే

# కోలుకోలేని దెబ్బ కొడతాం: ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరిక



**టెహ్రాన్, నవంబరు 2:** సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు పాల్పడటంపై ఆ దేశ సుప్రీం లీడర్ అయతొల్లా అలీఖమేని మండిపడ్డారు. తమ దేశంతోపాటు మిత్రపక్షాలపై దాడికి దిగితే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని ఇజ్రాయెల్, అమెరికాలను హెచ్చరించారు. ఇరాన్, రెసిస్టెన్స్ ఫ్రంట్ విషయంలో ఇజ్రాయెల్, అమెరికాలు చేస్తున్న పనులకు కచ్చితంగా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 'శత్రువులు జియోనిస్టులు అయినా అమెరికా అయినా, రెసిస్టెన్స్ ఫ్రంట్ విషయంలో వారు చేస్తున్న పనులకు తగిన ఫలితం అనుభవిస్తారు. మళ్లీ మాపై దాడులకు యత్నించిన వారిని కోలుకోలేని దెబ్బ కొడతాం' అని ఖమేనీ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అక్టోబరు 1న టెల్‌అవీవ్‌పై దాదాపు 200 క్షిపణులతో ఇరాన్ విరుచుకుపడింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఇటీవల ఇజ్రాయెల్ చేసిన దాడికి ఇరాన్ ప్రతీకారం తీర్చుకొనేందుకు సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. ఈ పత్రిక కథనం ప్రకారం ఇజ్రాయెల్‌లోని ఏయే లక్ష్యాలను ఢీకొట్టాలో ఇప్పటికే టెహ్రాన్ నిర్ణయించింది. దాడి ప్రణాళికను మాత్రం అమెరికా అధ్యక్ష ఎన్నికలైన తర్వాతే అమలుపరచాలని భావిస్తోంది. ఇటీవల ఓ సమావేశం సందర్భంగా ప్రతిదాడికి సిద్ధంగా ఉండాలని సైనిక అధికారులను ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ ఆదేశించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాక్ భూభాగం నుంచి ఇరాన్ తన అనుకూల మిలిటెంట్లతో దాడి చేయించొచ్చని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

# రష్యాపై క్షిపణులు ప్రయోగిస్తాం, అనుమతివ్వండి: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, నవంబరు 2:** రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న సుదీర్ఘ యుద్ధంలో రష్యా కీవ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. రాజధాని కీవ్‌ను నేలమట్టం చేయడమే లక్ష్యంగా గత నెలలో 20 సార్లు రష్యా డ్రోన్ దాడులకు పాల్పడినట్లు ఉక్రెయిన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌పై యుద్ధానికి రష్యాకు మద్దతుగా ఉత్తరకొరియా వేల సంఖ్యలో సైనికులను ఆ దేశానికి పంపింది. ఈ విషయంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ రష్యాపైకి క్షిపణులు ప్రయోగించడానికి తమ మిత్రదేశాలు అనుమతివ్వాలని కోరారు. రష్యాకు మద్దతుగా మోహరించిన ఉత్తర కొరియా సేనలను దీటుగా ఎదుర్కోవాలంటే క్షిపణులు ప్రయోగించాలన్నారు. రష్యా తన భూభాగంలో సిద్ధంగా ఉంచిన ఉత్తరకొరియా సైనికుల స్థావరాలను తాము చూసి, వాటిపై నిఘా పెడతామని జెలెన్‌స్కీ అన్నారు. తమ వద్ద సుదూర లక్ష్యాలను చేదించే క్షిపణుల సౌలభ్యం ఉంటే వారిని అడ్డుకోవడానికి వినియోగిస్తామని వెల్లడించారు. రష్యా కర్మాగారాల్లో ఉత్తర కొరియా ఆయుధాలు, సైనికులు మాత్రమే కాకుండా తమ ఆక్రమిత ప్రాంతాలైన కుర్స్క్‌లోను వారి సైనికులే ఉన్నారని వారు ఉక్రెయిన్‌పై దండెత్తడానికి సిద్ధమవుతున్నారని జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే మిత్రదేశాలు తమకు ఆయుధ సహాయం చేయకుండా ఉత్తరకొరియా సైన్యం మాపై దాడి చేసేవరకు వేచి చూద్దాం అనే ధోరణిలో ఉన్నారని జెలెన్‌స్కీ మండిపడ్డారు. అక్టోబర్‌లో ఉక్రెయిన్‌పై 2 వేల డ్రోన్లతో దాడి చేసినట్లు రష్యా వెల్లడించింది. నెలరోజుల వ్యవధిలో రష్యా 2,023 డ్రోన్లను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో 1,185 డ్రోన్లను సమర్ధంగా అడ్డుకున్నట్లు చెప్పారు. మరో 738 డ్రోన్ల వల్ల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఈ యేడాది ప్రారంభం నుంచి ప్రత్యర్థి రష్యా మా దేశంపై 6,987 డ్రోన్లను ప్రయోగించింది. జనావాసాలు, మౌలిక సదుపాయాలను దెబ్బతీయడమే లక్ష్యంగా దాడులు చేస్తోంది అని తెలిపారు. అయితే ఉక్రెయిన్ ఆరోపణలను రష్యా ఖండించింది. జనావాసాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నామనడం సరికాదని స్పష్టం చేసింది. తమ దేశానికి ముప్పు పొంచి ఉందనే కారణంతో ఉక్రెయిన్ మిలిటరీ మౌలిక సదుపాయాలను, ఇంధన వ్యవస్థను దెబ్బ తీసేందుకే దాడులు చేస్తున్నామని పేర్కొంది.


# 205కు పెరిగిన స్పెయిన్ వరద మృతులు




**మ్యాడ్రిడ్, నవంబరు 2:** యురోప్ దేశం అయిన స్పెయిన్ ప్రస్తుతం భారీ వర్షాలు వరదలతో అతలాకుతలం అవుతోంది. గతంలో ఎన్న డూ లేని విధంగా మెరుపువరదలు స్పెయిన్‌లో విలయం సృష్టించాయి. ఆదేశంలోని తూర్పు, దక్షిణప్రాంతాన్ని ముంచెత్తాయి. గ్రామాలు, పట్టణాలు మొత్తం నీటమునిగాయి. ఇక మూడు రోజులక్రితం సంభవించిన ఈ మెరుపు వరదలకు మరణించినవారి సంఖ్య 200 దాటిందనే తెలుస్తోంది. దేశవ్యాప్తంగా 205 మంది మృత్యువాతపడినట్లు అధికార గణమే ప్రకటించింది. వారిలో ఒక్క వాలెన్సియా నగరంలోనే 202 మంది మరణించారు. మరో ఇద్దరు కాస్టిల్లా మంచా రీజియన్‌లోను, మరొకరు యాండలూసిలో మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. ఈ వరదలకు డజన్లకొద్దీ ప్రజల ఆచూకీ ఇప్పటికీ తెలియడంలేదు. గ్రామాలు పట్టణాలు మొత్తం నీటమునిగిపోయాయి. ప్రధాన నగరాల్లోను నదులను తలపించేవిధంగా రోడ్లు ఉన్నాయి. కార్లు, పెద్దపెద్ద కంటైనర్లు వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి. ముఖ్యంగా వాలెన్సియా ప్రాంతం ఈ వరదలకు తీవ్ర ప్రభావితం అయింది. ఇక్కడ అంచనాలకు మించి వర్షపాతం నమోదయిందని అధికారులు తెలిపారు. ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో ఏడాదికి కురిసే వర్షం ఎనిమిది గంటల్లోనే కురిసిందని వాతావరణశాఖ ప్రకటించింది. భారీ వృక్షాలు విద్యుత్‌లైన్లు తెగిపడ్డాయి. ఇళ్లల్లోని సామాగ్రి కొట్టుకుపోగా దుకాణాలుకూడా బురదలో కూరుకుపోయాయి. రహదారులుసైతం గుర్తుపట్టకుండా మారిపోయాయి. ప్రస్తుతం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరదలు సంభవించి మూడురోజులైనా అనేక నగరాలు గ్రామాలు ఇంకా నీటమునిగే ఉన్నాయి. గల్లంతయిన వారికోసం అధికారులు తీవ్రంగా గాలింపుచేపడుతున్నారు. ఇప్పటివరకూ 4500 మందిపౌరులను సివిల్‌గార్డులు రక్షించినట్లు అంతర్గత మంత్రి ఫెర్నాండోగ్రాండే మర్లాస్కా తెలిపారు. సుమారు 3 వేల మంది అధికారులు సిబ్బంది రక్షణ సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కార్లు, శిథిలభవనాల్లోని మృతదేహాలను వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నారు. డ్రోన్లు, హెలికాప్టర్లు, స్నిఫర్‌డాగ్‌ల సాయంతో సహాయక చర్యలు చేపడుతున్నారు.

# ఉగ్రవాదులకు దీటుగా బదులిస్తాం

## హెచ్చరించిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



**లక్నో, నవంబరు 2:** జమ్మూకశీనమర్‌లో వరుస ఉగ్ర ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాద్ సింగ్ స్పందించారు. జమ్మూకశ్మీర్‌లో ఇలాంటి దాడులు దురదృష్టకరమని అన్నారు. ఉగ్రవాదులకు దీటైన బదులు ఇస్తామని హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో రాజ్‌నాథ్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు నిజంగా దురదృష్టకరం. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఈ దాడులు తగ్గుముఖం పట్టాయి. స్థానికంగా భద్రతాపరంగా ఎటువంటి లోపాలు లేవు. మన భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటి వరకు ఎందరో ఉగ్రవాదులను మట్టుపెట్టాం అని రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. కాగా నేటి తెల్లవారుఝామున బందిపోరా జిల్లాలో ఉగ్రవాదులు, భారత సైన్యానికి మధ్య ఎదురుకాల్పులు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అంతకుముందు అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనం పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇటీవల కాలంలో వరుసగా జరుగుతోన్న ఈ ఘటనపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది.

# కెనడాతో క్షీణిస్తున్న భారత్ సంబంధాలు

## నిజ్జర్ హత్యపై అమిత్‌షా ప్రమేయం అన్న విమర్శలపై భారత్ కౌంటర్



**న్యూఢిల్లీ, నవంబరు 2:** భారత్‌తో దౌత్యసంబంధాలు క్షీణిస్తున్నప్పటికీ కెనడా వైఖరిలో మార్పు రాడంలేదు. మరోసారి పేట్రేగింది. ఆదేశ మంత్రి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై అసంబంధమైన ఆరోపణలు చేసారని భారత్ తీవ్రంగా ఖండించింది. కెనడా హైకమిషన్‌ప్రతినిధిని పిలిపించి తీవ్ర నిరసన తెలిపింది. కెనడాలో ఖలిస్థానీ సానుభూతిపరులపై దాడుల వెనక భారత్ పాత్ర ఉందంటూ ఆదేశ మంత్రి ఆరోపణలు చేసారు. ఈ వ్యవహారంలో కెనడా అధికారికి సమన్లు జారీ చేసామని, అట్టావాలో పబ్లిక్‌సేఫ్టీ అండ్ నేషనల్ సెక్యూరిటీకి సంబంధించిన స్టాండింగ్‌కమిటీ ముందు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై కెనడా డిప్యూటి మంత్రి డేవిడ్ మోరిసన్ నిరాధారమైన ఆరోపణలుచేసారు. దానిపై తీవ్రనిరసన తెలుపుతూ అలాంటి బాధ్యతారాహిత్యమైన ప్రవర్తన దౌత్యసంబంధాలపై తీవ్రప్రభావంచూపిస్తుందని చెప్పామని భారత విదేశాంగప్రతినిధి రణదీర్‌జైస్వాల్ వెల్లడించారు. మోరిసన్ వ్యాఖ్యలపై అమెరికా కూడా స్పందించింది. ఈ ఆరోపణలు ఆందోళనకరమని తాము కెనడా ప్రభుత్వంతో సంప్రదిస్తున్నట్లు ప్రకటించింది. ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్యవెనుక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో గత ఏడాదిచేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాలమధ్య దౌత్య బంధాలు భగ్గుమన్నాయి. ఈక్రమంలోనే నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్‌వర్మ పేరును చేర్చడంతో ఉద్రిక్తతలు తీవ్రం అయ్యాయి. దీనితో సంజయ్‌వర్మతోసహా ఆదేశంలోని మన దౌత్యవేత్తలందరినీ భారత్ వెనక్కి పిలిపించింది. ఢిల్లీలోని కెనడా తాత్కాలిక రాయబారిసహా ఆరుగురు దౌత్యవేత్తల్ని కూడా భారత్ బహిష్కరించింది. తాజాగా కెనడా డిప్యూటీ విదేశాంగ మంత్రి డేవిడ్‌మోరిసన్ ఆదేశ పౌరరక్షణ జాతీయ భద్రతాకమిటీముందు తానే చెప్పినట్లు అంగీకరించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఈ కమిటీ ఉపాధ్యక్షురాలు కన్సర్వేటివ్ ఎంపి రాక్వెల్ డాంచో కెనడాలో పౌరజాతీయ భద్రతపై ప్రశ్నలు కురిపించారు. కెనడా ఎన్నికల్లో భారత ఏజెంట్ల జోక్యం, నేరకార్య కలాపాలపై కెనడాలోని పౌరరక్షణ జాతీయ భద్రతా స్టాండింగ్ కమిటీ విచారణ జరిపింది. భారత హోంమంత్రి ప్రమేయం ఉందని వాషింగ్టన్ పోస్టుకు ప్రభుత్వం నుంచి ఎవరు సమాచారం ఇచ్చారని కెనడా జాతీయభద్రతా సలహాదారు నథాలియా డ్రైయిన్‌ను రాక్వెల్ ప్రశ్నించారు. అయితే ఈ సమాచారం తానే చెప్పినట్లు డిప్యూటి మంత్రి వెల్ల డించారు. జర్నలిస్టులకు చాలా చోట్లనుంచి సమాచారం వస్తుందని, ఆ వ్యక్తిగురించి ధృవీకరించాలని కోరారని, తాను ధృవీకరించినట్లు మంత్రి కమిటీ ప్రతినిధి రాక్వెల్‌కు జవాబిచ్చారు.



# కేదార్‌నాథ్ దర్శనాలు నిలిపివేత

## శీతాకాలంతో ఆలయ తలుపులు మూసివేతకు ఏర్పాట్లు

**డెహ్రాడూన్, నవంబరు 2:** కేదార్‌నాథ్‌దామ్ ఆలయ తలుపులు ఆదివారంనుంచి మూసివేస్తున్నారు. శీతాకాలం వస్తున్న నేపథ్యంలో తగిన ఆచారాలన్ని ముగించి బంద్‌చేస్తారు. చివరిరోజు కావడంతో వేలాది మంది భక్తులు భూకుంత్ భైరవనాథుని ఆశీస్సులు అందుకుంటారు. శతాబ్దాలుగా అనుసరిస్తున్న కేదార్‌నాథ్‌ధామ్ తలుపులు మూసేముందు ప్రత్యేకపూజలుచేస్తారు. భాయ్‌దూజ్ పండుగ సోదరసోదరీమణుల మధ్య పవిత్ర బంధాన్ని సూచిస్తుంది. ఈరోజున సోదరీమణులు తమ సోదరుల నుదుటిపై తిలకందిద్ది వారి దీర్ఘాయువు శ్రేయస్సు కోసం ప్రార్థనలుచేస్తారు. నిబంధనలప్రకారం లార్డ్‌కేదార్‌నాథ్ ద్వారపాలకుడయిన భుకుంత్‌భైరవనాథ్ ఆలయ తలుపులు ఆరునెలలపాటుమూసేస్తారు. శనివారంప్రత్యేక పూజలు అనంతరం ఆలయంలో కేదార్‌బాబా పంచముఖి డోలీని ప్రతిష్టిస్తారు. ఆ తర్వాత ఆరునెలలపాటు ఉఖిమర్‌లోని ఓంకారేశ్వర్ ఆలయంలో భోలేబాబా ఆరాధన, దర్శనం జరుగుతాయి. అదేసమయంలో బద్రీకేదార్ ఆలయ కమిటా ఆలయ తలుపులు మూసివేయడానికి సన్నాహాలు చేస్తుంది. కేదార్‌నాథ్ ఆలయ పూజారి శివశంకర్ లింగ్‌తోపాటు బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయకమిటీ తీర్థపురోహిత్ సమాజ్, పంచపాండకమిటీ అధికారులు ఇప్పటికే భైరవనాథ్ ఆలయానికిచేరుకున్నారు. భైరవనాథ్ జలాభిషేకం తర్వాత అన్నదానం ప్రార్థనలు సమర్పించి హవన యాగం, ప్రత్యేక పూజలుచేస్తారు. ఈసారికేదార్‌నాథ్‌ధామ్‌కు చేరిన యాత్రీకులు సంఖ్య 15.5లక్షలు దాటింది. దర్శనంకోసం ప్రతిరోజు సుమారు 20వేల మంది వరకూ భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకున్నారు.

# ఎలాన్ మస్క్‌కు బహిష్కరణ గండం

## అవన్నీ రాజకీయ ప్రేరేపిత యత్నాలు



**వాషింగ్టన్, నవంబరు 2:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అమెరికా ఎన్నికల్లో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కోసం విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన అమెరికాలో అక్రమంగా నివాసం ఉన్నారంటూ కొన్ని కథనాలు వెలువడ్డాయి. అవి నిజమని తేలితే మస్క్‌కు బహిష్కరణ ముప్పు ఉండొచ్చన్న వార్తలు వచ్చాయి. అవన్నీ తనను అణచివేసేందుకు రాజకీయంగా ప్రేరేపితమైన ప్రయత్నాలంటూ ఆయన స్పందించారు. 1990లో ఎలాన్ మస్క్ తన ఉద్యోగ జీవిత ప్రారంభంలో అమెరికాలో అక్రమంగా నివాసం ఉన్నారంటూ వార్తలు వచ్చాయి. అవే నిజమైతే.. మస్క్ బహిష్కరణక గురికావచ్చొ లేకపోతే ఆయన అమెరికా పౌరసత్వం రద్దు కావొచ్చంటూ న్యాయనిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దక్షిణాఫ్రికాలో జన్మించిన మస్క్‌కు తన తల్లి ద్వారా కెనడా పౌరసత్వం లభించింది. ఇప్పుడాయన అమెరికా పౌరుడిగా ఉన్నారు. ఇక ఈ వార్తలపై మస్క్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'నవంబర్ ఐదున జరిగే ఎన్నికల్లో డెమోక్రాట్లు గెలిస్తే నన్ను అణచివేసేందుకు చేయాల్సిందంతా చేస్తారు. నేను అదే విషయం చెపుతుంటే ఆ మాటలను ఇంకా చాలామంది నమ్మడం లేదు' అని పేర్కొన్నారు.

# పీకే జన్‌సురాజ్‌కు స్కూల్ బ్యాగ్ గుర్తు




**పాట్నా, నవంబరు 2:** ఎన్నికల వ్యూహకర్తనుంచి రాజకీయ పార్టీని స్థాపించి పార్టీ అధినేతగా మారిన ప్రశాంత్‌కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీకి ఎన్నికల గుర్తుగా స్కూల్‌బ్యాగ్‌ను ఎన్నికల సంఘం కేటాయించింది. బీహార్ ఉప ఎన్నికల్లో ఈగుర్తుపై ఆపార్టీచేస్తోంది. తరారీ, రామ్‌గఢ్, బెలగంజ్, ఇమామ్‌గంజ్ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలోప్రశాంత్‌కిశోర్ విస్తృతంగా ప్రచారంచేస్తున్నారు. శనివారం గయాలో ఆయన మీడియాతోమాట్లాడుతూ జన్‌సురాజ్‌పార్టీ గుర్తుగా స్కూల్ బ్యాగ్‌ను ఎంచుకోవడంలో గల ఆంతర్యాన్ని వివరించారు. గడచిన 35 ఏళ్లలో ఆర్జేడి, జెడియు అధ్యక్షులు లాలూప్రసాద్‌యాదవ్, నితీశ్‌కుమార్‌ల ప్రభుత్వ హయాంలలో బీహార్ పిల్లల వెనక నుంచి స్కూలు బ్యాగ్‌లు తొలగించారని ప్రశాంత్ ఆరోపించారు. వారిని బాల కార్మికులుగా చేసి బస్తాలను వారి వీపులకు కట్టారని విమర్శించారు. బీహార్‌ప్రజల పేదరికాన్ని అంతంచేసే మార్గం స్కూల్‌బ్యాగ్ అని ఉపాధికి మార్గం స్కూలు బ్యాగ్ అన్నారు. బీహార్‌లో వలసలను ఆపాలంటే స్కూలు బ్యాగ్ ఒక్కటే మార్గమన్నది జన్‌సురాజ్ ఆలోచనగా చెప్పారు. అందుకే ఎన్నికల చిహ్నంగా స్కూలు బ్యాగ్‌ను జన్ సురాజ్ ఎంచుకున్నది. ఎందుకంటే విద్య ద్వారా మాత్రమే ప్రజలు అభివృద్ధిచెందుతారని, పేదరికాన్ని నిర్మూలించ వచ్చని ప్రశాంత్‌చెప్పారు. కులం, ఉచితరేషన్ ఆధారంగా రాజకీయ పార్టీలకు మద్దతు ఇవ్వడం మానేయాలని బీహార్ ప్రజలను ప్రశాంత్ కిశోర్ కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న వెనుకబాటుకు ఈఓటింగ్ ప్రవర్తన కారణమని ఆరోపించారు. మీకు మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే మీరు జాత్, భాత్‌కు ఓటువేయడం మానేయాలని బీహార్ ప్రజలకు ప్రశాంత్ కిశోర్ పిలుపునిచ్చారు.

# అన్మోల్ కోసం భారత్ వేట ప్రారంభం



**ముంబయి, నవంబరు 2:** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ కదలికలపై అమెరికా అప్రమత్తంచేయడంతో ఇపుడు భారత్ ఆతడిని స్వదేశానికి రప్పించే యత్నాలు ముమ్మరంచేసింది. బాలివుడ్‌నటుడు సల్మాన్‌ఖాన్ ఇంటిబయట కాల్పులఘటన సహా పలు కేసుల్లో అన్మోల్‌పై ఆరోపణలున్నాయి. అలాగే ఇటీవల ముంబయిలో సంచలనం సృష్టించిన బాబా సిద్ధిఖీ హత్యకేసు నిందితులతో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు కూడా వెల్లడించారు. దాంతో ఆతడిని భారత్‌కు రప్పించే ప్రక్రియను ప్రారంభించేందుకు అనుమతి కోరుతూ గతనెల ముంబయి పోలీసులు ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్‌వేసారు. లారెన్స్ తరఫున అన్మోల్ పలు చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో భాగమయ్యాడని ఆ సందర్భంగా పోలీసులు తెలిపారు. ఈనేపథ్యంలో అన్మోల్ కద లికలపై అమెరికా అధికారులు సమాచారం ఇవ్వడంతో ముంబయి క్రైమ్‌బ్రాంచ్ ఆతడిని భారత్‌కు రప్పించే ప్రయత్నాలు మొదలుపెట్టింది. గత ఏడాది ఏప్రిల్ 14న సల్మాన్‌ఖాన్ ఇంటివద్ద కాల్పులుజరిగాయి. అందుకు బాధ్యత వహిస్తూ అన్మోల్ సామాజిక మాధ్యమాల్లో పోస్టుపెట్టాడు. ఆకేసు విచారణలోభాగంగా ముంబయి పోలీసులు ఆతడిపై లుకౌట్ నోటీసులు జారీ చేసారు. అలాగే 2022లో ప్రముఖ పంజాబిగాయకుడు సిద్ధూ మూసేవాలా హత్యలో కూడా అన్మోల్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఆతడిపై సుమారు 18కి పైగా కేసులున్నాయి. భాను పేరుతో చెలామణి అవుతున్న అన్మోల్ నకిలీపాస్‌పోర్టును ఉపయోగించి దేశం వీడి పారిపోయాడు. అన్మోల్ గురించి సమాచారం ఇచ్చినవారికి రూ.10 లక్షల రివార్డు ఇస్తామని ఇటీవలే జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఏ ప్రకటించింది.

# దర్గాగా ప్రభుత్వ భూములు కబ్జా.. ఆపై అమ్మకాలు

## - వైఎస్సార్సీ నాయకుడు షామీర్ బాషా ఇంట్లో రెవెన్యూ పోలీసు అధికారుల సోదాలు

## - భారీగా నకిలీ, ఒరిజినల్, పట్టాదారు పాసుపుస్తకాలు స్వాధీనం

**కదిరి, నవంబర్ 2 ప్రభాతవార్త:** పేదలకు కాసింత స్థలం ఇచ్చేందుకు దీర్ఘకాలికంగా ఆలోచించే అధికారులు.. ప్రభుత్వ భూములను ఎకరాలకు ఎకరాలుగా కబ్జాలు చేసి ఆపై పట్టాలుగా విభజించి, విచ్చల విడిగా అమ్మేస్తున్నా రెవెన్యూ శాఖ అధికారులకు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కదిరి చుట్టుపక్కల ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఆక్రమించుకున్నారు. అమాయకపు ప్రజల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారు. కదిరి పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు షామీర్‌బాషా ప్రభుత్వ భూములను క బ్జా చేసి పట్టాలను పెద్ద ఎత్తున ఇతరులకు అమ్మేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత షామీర్ బాషాపై ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ అధికారుల్లో కదలిక వచ్చింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే అత్తారు ఛాంద్‌బాషా ప్రధాన అనుచరుడు షామీర్ బాషా ఇంటోల రెవెన్యూ, పోలీసు అధికారులు సోదాలు నిర్వహించి భారీగా నకిలీ, ఒరిజినల్ పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. షామీర్ బాషాను అదుపులోకి తీసుకుని విచారణ చేపడుతున్నారు. ఇప్పటికే ఆ నాయకునిపై కేసు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలుపుతున్నారు. ఇది లా ఉండగా వైసీపీ నాయకుడు అక్రమాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. బైపాస్ రోడ్డు, ఆర్డిఓ కార్యాలయం, కుటాగుల, జగనన్న కాలనీల్లో ప్రభుత్వ భూములను కబ్జా చేశారన్న ఆరోపణలు లేకపోలేదు. ఒక్కొక్క పట్టాను 3 నుంచి ఐదు లక్షల వరకు అమ్మినట్లు తెలుస్తోంది. వైసీపీ నాయకునికి కీలక నేతలు అండదండలు ఉండటంతో ఇష్టాను సారంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో రికార్డులను స్వాధీనం చేసుకుని విచారణ చేపడుతున్నారు. యకుల అవినీతి అక్రమాలపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో కాలసర్పదోషపూజలు



**శ్రీకాళహస్తి, నవంబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. కార్తీక మాసం ప్రారంభం కావటంతో ఆలయానికి భక్తుల సంఖ్య పెరిగింది. అమావాస్య రెండవ రోజు ఆలయానికి వచ్చిన మహిళా భక్తులు విశేషంగా దీపాలను వెలిగించి శివయ్యను కొలిచారు. శనివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 26వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ, నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. రాహుకేతుదోష నివారణ పూజలకు సంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. గత రెండు రోజులుగా ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకునే మండపాల్లో తట్టలకు స్వస్తి చెప్పారు. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆలయంలో పారదర్శక పరిపాలన అందించుటకు పలు సంస్కరణలను సూచించారు. అవి అమలు జరుగుతున్నాయి. శనివారం ఆలయానికి వచ్చిన భక్తులు ప్రశాంతంగా దర్శనాలు చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని స్థానికులు కూడా చెబుతున్నారు. రూ.200దర్శన టిక్కెట్లు 1407 రూ.50ల టిక్కెట్లు 2878 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో పిఆర్ఓ కార్యాలయం వద్ద ఉన్న సిబ్బంది టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్ళటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది. శ్రీకాళ హస్తీశ్వ రాలయం లో నిర్వహిస్తున్న రాహు కేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. శనివారం మధ్యా హ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2621 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1141, రూ.1500ల టిక్కెట్లుతో 304మంది., రూ.2500ల టిక్కెట్లు 240, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 55 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు ఒకూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 137 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 71. శనీశ్వరాభిషేకాలు 87 రికార్డు స్థాయిలో నిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిటితో కిట కిట లాడింది.

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా కార్తికమాస పూజలు

## -15 ఉదయం గిరి ప్రదక్షిణ, సాయంత్రం జ్వాలాతోరణం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 2, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ వారు ఆదివారం నాడు గాజుల అలంకరణలో భక్తులను అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా గాజులతో ముచ్చటగా అలంకరించారు. ఇఓ కెఎస్ రామారావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. దుర్గమ్మ వారి ఆలయంలోని ఉపాలయాలైన శ్రీ కామధేను మాత, శ్రీ నటరాజస్వామి వారి ఆలయ ప్రాంగణంలో కూడా గాజుల అలంకరణ చేశారు.

**- శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు శనివారం వేదోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని ఈవో వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహా నివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్ సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఈవో కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 3న శ్రీ అమ్మవారికి గాజుల అలంకరణ ఉత్సవం, ఈనెల 5న నాగుల చవితి సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ స్వామివార్లకు పంచామృతాభిషేకం, భక్తులచే ప్రతిరోజూ సాయంత్రం 6.30గంలకు ఆర్జితసేవగా దీపోత్సవం, ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వ దినాన కోటి దీపోత్స వం, జ్వాలాతోరణం, పూర్ణిమ సందర్భంగా గిరి ప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 4, 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు. 1000, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు.



సహస్రదీపాలంకార సేవలో భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ గంగాభవానీ సమేత శ్రీ మల్లేశ్వర స్వామివార్లు

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానపథకానికి రు.1,11,116ల విరాళాన్ని విజయవాడకు చెందిన నందిగం వేంకట రమణ, మధు తమ కుటుంబసభ్యులతో కలిసి శనివారం ఆలయాధికారులకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- 3న గాజుల ఉత్సవ ఏర్పాట్లపై ఈవో పరిశీలన:** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 3న నిర్వహించబోయే గాజుల ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు ఇఓ కెఎస్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా దండలుగా రూపొందించిన గాజులను పరిశీలించారు.

**- దుర్గమ్మకు నృత్యనీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో శనివారం సాయంత్రం కళావేదికపై నృత్యనీరాజనం సమర్పించారు. విజయవాడకు చెందిన శ్రీ నటరాజ ఇనిస్టిట్యూషన్స్ ఆచార్యులు ఎంఎస్ఎం సాత్విక నేతృత్వంలో ఆమె శిష్యబృందం భజమానస, వినరో భాగ్యము, అయిగిరి నందిని, నగుమోము, నమఃశ్శివాయ, బాలకనకమయ, శివశివ యనరాదా, కులుకుల నడవర, కొండలలో నెలకొన్న, బ్రహ్మాంజలి లకు అనుగుణంగా కళాకారులు ఎంఎస్ఎం సాత్విక, నందిత, విజయ, దీప్సిక, వాణి, భార్గవి, కన్యాల, జ్ఞానదీపిక, పల్లవి, అనితలు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి అలరించారు.

# కొనుగోలు కేంద్రాల్లో 150 లక్షల మె.ట. ధాన్యం అమ్మకాల అంచనా

## ధాన్యం సేకరణకు రూ.30వేల కోట్లు అంచనా వ్యయం

## పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** ఖరీఫ్‌లో దిగుబడైన ధాన్యంలో దాదాపు 150లక్షల మె.ట ధాన్యం అమ్మకానికి వస్తుందని అంచనా వేస్తున్నామని రైతుకు ఏలాంటి అన్యాయం జరగకుండా క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రప్రభుత్వం అప్రతిష్ట తీసుకొచ్చేలా ఎవరు కూడా ఉదాసీనంగా వ్యవహరించకూడదని రాష్ట్రనీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హితవు చెప్పారు. ఖరీఫ్ సీజన్ పంట కొనుగోళ్ళపై ఎర్రమంజిల్ కాలనీలోని పౌరసరఫరాలశాఖ కార్యాలయం నుంచి రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఆయన నిర్వహించారు. రాష్ట్రంలో రైతుల నుంచి సేకరించబోయే ధాన్యంకు రూ.30వేల కోట్లు అవసరమవుతాయని అంచా వేశామని ఆయన కలెక్టర్లకు వివరించారు. ఇప్పటికే కొనుగోలు ఏజెన్సీలకు అందుబాటులో రూ. 20వేల కోట్లు నిధులు కేటాయించామని ఉత్తమ్ ప్రకటించారు. ధాన్యం కొనుగోలుకు 7572కొనుగోలు కేంద్రాలను తక్షణమై ప్రారంభించాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 4598 కొనుగోలు కేంద్రాలు ప్రారం భించా మని ఇక దీపావళి నుంచి వరికోతలు కూడా వేగం పెరుగుతుందని ధాన్యం పెద్దఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తుందని కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో తరుచు పర్యటనలు చేయాలని మంత్రి నల్లమడ ఉత్తమ్ అప్రమత్తం చేశారు. ధాన్యం నిల్వకు 30లక్షల మె.ట సామర్థ్యం కలిగిన గోదాములను కూడా సిద్దం చేశామని ఆయన తెలిపారు. మొదటిసారి తెలంగాణలో ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తుందని ఆయన తెలిపారు. ఇది చారిత్రాత్మక నిర్ణయం అని ఆయన స్వోత్వర్షలు చెప్పుకున్నారు. సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి చేరగానే మిల్లర్లకుబిజిరిలీజ్ చెల్లిస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మిల్లర్ల డిమాండ్ మేరకు సన్నాలకు 10 నుంచి 50రూపాలయు, దొడ్డురకానికి రూ.40 క్వింటాల్‌కు మిల్లింంగ్ చార్జీలు పెంచామని ఆయన వివరించారు. ప్రభుత్వం రైసుమిల్లర్లు పరస్పరం సహకరించుకొని ధాన్యం కొనుగోళ్ళు సజావుగా జరిగేలా చూడాలని ఆయన కోరారు. కరీంనగన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జివో 27 పై విక్రయానికి రైస్‌మిల్లర్లతో అవగాహన సమావేశం నిర్వహించి అండ్‌టేకింగ్, బ్యాంకు గ్యారెంటీ వంటివి తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే 340కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 303 కొనుగోలుకేంద్రాలకు రైతులు 22600 క్వింటాళ్ళ పంటను విక్రయానికి తీసుకొచ్చారని ఆమె తెలిపారు. 28 కొనుగోలు కేంద్రాలను సందర్శించానని మంత్రికి ఆమె తెలిపారు. 153 మిల్లులకు ధాన్యం తరలింపు చేస్తున్నామని పమేలా వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యకార్యదర్శి డిఎస్‌చౌహాన్, కమీషనర్, జాయింట్ సెక్రటరీ ప్రియాంక అలా డైరెక్టర్ మార్కెటింగ్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



యలమంచిలి మండలం, అడవిపాలెంలో మంత్రి రామానాయుడు

# గుంతల రోడ్లకు రూ.800 కోట్లతో మోక్షం

## సంక్రాంతి నాటికి రోడ్ల బాధలు తీరుతాయి : మంత్రి రామానాయుడు

**పాలకొల్లు,2 నవంబరు,ప్రభాతవార్త.** పాలకొల్లు నియోజకవర్గంలో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు-దొడ్డిపట్ల రహదారి మరమత్తు పనులను అడవిపాలెం వద్ద రూ.30లక్షలు వ్యయంతో పనులకు భూమి పూజలు చేసి, గుంతల పూడ్చే కార్యక్రమాన్ని రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి రామానాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఏ ప్రాంతం అయినా వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, శాంతి భద్రతలతో పాటు రహదారులు బాగుంటేనే ప్రాంతాలు, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. చంద్రబాబు నాయడు హయాంలో ఇంటింటికి, వాడ వాడకు సిమెంటు రోడ్లు వేసి అభివృద్ధి చేశారన్నారు. గ్రామాలు నుండి మండలాలకు, జిల్లాలకు అనుసంధానం చేస్తూ రహదారులకు చంద్రబాబు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఆనాడు ప్రధాన మంత్రి అటల్ బీహార్ వాజ్‌పాయ్ సహకారంతో చంద్రబాబు కృషితో రాష్ట్రంలో నాలుగు లైన్లు, ఆరు లైన్లను జాతీయ రహదారులను అభివృద్ధి జరగాయన్నారు. విశాఖపట్నం వెళ్లాలంటే 12 గంటలు నుండి 18 గంటలు పట్టేదని, జాతీయ రహదారులు అభివృద్ధితో విశాఖ పట్నంకు 5 గంటలు, హైదరాబాదుకు 8 గంటల లోపుగా చేరుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో రూ.800 కోట్లతో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని, సంక్రాంతి లోపుగా ప్రమాదం లేని ఆరోగ్యకరమైన రహదారులుగా తీర్చిదిద్దుతామన్నారు. దురదృష్టవశాత్తు ఒక్క ఛాన్స్‌తో గత ఐదేళ్లగా అన్ని వ్యవస్థలతో పాటు రహదాలుల వ్యవస్థ చాలా అధ్వానంగా తయారయిందన్నారు. ప్రపంచ మ్యాపుని గానీ ఇండియా మ్యాపు గానీ చూసి కాకుండా గుంతల రోడ్లను చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించే స్థాయికి గత ప్రభుత్వం అధినేత తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. సాక్షి ప్రకటనలకు ఖర్చుపెట్టిన రూ.300 కోట్లు కూడా కనీసం రోడ్లకు ఖర్చు పెట్టలేదని మంత్రి తెలిపారు. గత ఐదు సంవత్సరాల పాలనలో అధ్వాన రోడ్లతో ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవడం, వాహన మరమ్మతులకు జేబులు గుల్లవడం చూసామని, పాలకొల్లులో అయిదు మంది గుంతల రోడ్డులకు ప్రమాదంతో మరణించి, ఎంతో మంది ఆసుపత్రి పాలయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, డిఇలు, బి.వి.రమణ, సి.హెచ్. వెంకట నారాయణ, సి.హెచ్. సత్యనారాయణ, తహశీల్దార్ గ్రంధి పవన్, ఎంపిడివో యన్.ప్రేమాన్విత, వివిధ శాఖల మండల అధికారులు, నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, మామిడిశెట్టి పెద్దిరాజు, కోడి విజయ భాస్కర్, గొట్టుముక్కల సూర్య నారాయణరాజు, మహమ్మద్ జానీ, పొట్నూరి శ్రీనివాసరావు, చెరుకూరి అంజిబాబు, అంతర్వేది విఘ్నేశ్వరరావు, గుడాల అన్నవరం, గ్రంధం శ్రీనవాసు, కాపుశెట్టి సోంబాబు, ఆరిమిల్లి రామ శ్రీనివాసు, రుద్రరాజు సత్యనారాయణరాజు, పీతల శ్రీనివాసు, పాలవలస తులసిరావు, చిట్టూరి సీతారామాంజనేయులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసంలో శివకేశవులకు విశేష పూజలు

**తొట్టంబేడు, నవంబర్ 2 ప్రభాతవార్త** కార్తీకమాసం శివకేశవులకి ప్రీతిపాత్రం ఈమసంలో దేశంలో నలుమూలలా ఉన్న ఆలయాల్లో రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చనలు, రుద్రపూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు అనుగ్రహించి వారి అభీషాటలను నెరవేర్చుతాడని నమ్మకం. అందుకే స్వామికి 'అశుతోషుడు' అన్న పేరు వచ్చింది. 'అభిషేక ప్రియ శివః' శివునికి అలంకారాలతో రాజోపచారాలతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడిని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతిపాత్రుడవుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలిగిస్తుంది. ఈమాసంలో శివార్చన చేసే వారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని బిల్వపత్రాలు(శ్రీవృక్ష పత్రములు)తో పూజించిన స్వర్గంలో లక్ష సంవత్సరాలు జీవించవచ్చను ప్రతీతి. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండు రూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతీ, కుడిభాగాన పరమేశ్వర రూపంగా అర్ధనారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయమే ప్రదోషకాలంగా చెప్పబడుతుంది. తులసీ దళాలతో శ్రీమహావిష్ణువుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం. ఈమాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడుతాడు. 'కార్తీక దామోదర ప్రీత్యర్థం' అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. సత్యనారాయణవ్రతం, విష్ణుసహస్రనామపారాయణం చేయడం శ్రేష్టం. శివానుగ్రహానికి, విష్ణువు అనుగ్రహానికి ఈమాసం ఎంతో మంచిది. ఈమాసం మొదటి నుంచి సూర్యోదయానికి పూర్వమే నదీస్నానం అత్యంత ఫలప్రదం. కార్తీకనదీ స్నాన విషయంలో ఆరోగ్యసూత్రం కూడా ఇమిడి ఉంది. నదీజలాలు కొండలలోను, కోనలలోను, చెట్టుపుట్టలను తాకుతూ ప్రవహిస్తాయి. అలా ప్రవహించడం ద్వారా ఎన్నో వనమూలికల రసం నదీ జలాల్లో కలుస్తుంది. ఈమాసంలో గృహిణులు, యువతులు వేకువనే స్నానం చేసి తులసికోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే ఈశ్వరాను గ్రహంతో సౌభాగ్యాన్ని, సకల శుభాలను పొందుతారు. కార్తీకమాసం మొదలు నుంచే 'ఆకాశదీపం' ప్రారంభమవుతుంది. ఉభయ సంధ్యలలో గృహమునందు, పూజా మందిరంలోను, తులసి సన్నిధిలోను, ఆలయాల్లోను దీపారాధన, ఇహ, పరసౌఖ్యాలను కలగజేస్తుంది.

# భక్తులతో పోటెత్తిన శైవ క్షేత్రాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 2, ప్రభాతవార్త:** కార్తీక మాసం శనివారం నుంచి ప్రారంభం కావడంతో మండలంలో పలు గ్రామాల్లో ఉన్న శైవ క్షేత్రాలు వేకువ జాము నుండి భక్తులతో శివనామ స్మరణతో ఆలయ ప్రాంతాలు మార్మోగాయి. మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా పార్వతి సమేత వీరేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అలాగే మాచవరంలో శ్రీ పార్వతి రాజేశ్వర స్వామి, కందుల మల్లేశ్వర స్వామి వార్ల ఆలయంలో పూజలు చేశారు. మండలంలోని పుల్లేటికుర్రు, వ్యాఘ్రేశ్వరం, కె.పెదపూడి, నందంపూడి, తొండవరం, గంగలకుర్రు, ముక్కామల, మొసలపల్లి, ఇరుసుమండ, చిరతపూడి, వాకలగరువు తదితర గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వేకువ జాము నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించారు.

# నాగార్జునసాగర్-శ్రీశైలం లాంచీ ప్రయాణం

## 120 కిలోమీటర్లు, 6 గంటల ప్రయాణం

## నాగార్జునకొండ, నందికొండ, సలేశ్వరం

## నల్లమల్ల అటవీఅందాల మధ్య ప్రయాణం

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు శనివారం పర్యాటకశాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్లాన్ చేస్తున్నప్పటికీ నాగార్జునసాగర్ డ్యాం లో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జునసాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ (లాంచ్ ) ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ లాంచ్ ప్రయాణానికి మొట్టమొదటి రోజున తెలంగాణ రాష్ట్రం తో పాటు పరిసర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు. పర్యాటకులు నాగార్జున సాగర్ నుండి నందికొండ మీదుగా, ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను చూసేలా లాంచీ ప్రయాణానికి పర్యాటక శాఖ నేడు శ్రీకారం చుట్టింది. మరొక టూరిజం ప్యాకేజి, నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చిం ది.. కొల్హాపూర్ మండలం సోమశిల తీరంలో 120మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు నేడు ప్రారంభించారు. శ్రీశైలం వరకు (120 కిలోమీటర్లు) 7 గంటల పాటు లాంచీ ప్రయాణం ఉంటుంది. ఈ లాంచీ ప్రయాణానికి పెద్దలకు 2 వేల రూపాయలు, పిల్లలకు 1,600 రూపాయల టికెట్ ధర నిర్ణయించారు. ఒకవైపు మాత్రమే. ఇది కేవలం జర్నీకి సంబంధించిన రుసుము మాత్రమే. శ్రీశైలంలో రూమ్, ట్రాన్స్ పోర్ట్ వంటివి ఎవరికివారే భరించాల్సి ఉంటుంది.

# హామీలు అమలుచేసి ఉంటే పాదయాత్ర చేయండి

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్

**హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు ఆరు హామీలు అమలు చేశామన్న నమ్మకంటే పాదయాత్ర చేపట్టాలని, ప్రజల్లోకి వెళ్లాలని, నిజాలు ఏంటో మీరే తెలుసుకోవాలంటూ కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మాకు అచ్చువేసి ఇచ్చినటువంటి హామీలు ఆచరణకు నోచుకోలేదన్నారు. షరతులు వర్తిస్తాయి అనే గ్యారెంటీ కార్డు వచ్చిందని అమాయకులైన తెలంగాణ ప్రజలకు తెలియదన్నారు. ఆరు హామీలు అనేవి అవాస్తవం, వాటిని నెరవేర్చడానికి 100రోజులు, వెయ్యిరోజులు లేదంటే పదివేల రోజులు అయినా సరిపోవన్నారు. మీరు యావత్ తెలంగాణను మోసం చేశారన్నారు. మీ అవాస్తవ హామీలు రాష్ట్రాన్ని, ప్రజలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయన్నారు.

మీ గ్యారెంటీ కార్డు ప్రకారం ప్రతి కుటుంబానికి రూ.2.50లక్షల లక్షల లబ్ది చేకూరుతుందని, కానీ గతంలో కెసిఆర్ వల్ల తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డపై లక్షభారం పడినట్లే, మీవల్ల ప్రతి తెలంగాణ వ్యక్తిపై రూ.2.50లక్షల అప్పు భారం పడుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చి, చాలా మంది రైతులను అందుకు మినహాయిం చారన్నారు. కాంగ్రెస్ హామీ అంటే నీటి మీద బుడగ అని నిరూపించారన్నారు. ఈ సీజన్‌లో రైతు భరోసా ఆగిపోయింది, తక్కువ సమయంలో మీరు వ్యవసాయ సంక్షోభాన్ని సృష్టించారన్నారు. రూ.500బోనస్ అనేది ఓ బోగస్ అని చంటి పిల్లవాడిని అడిగినా తెలుస్తోందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సక్రమంగా ప్రారంభం కాలేదన్నారు.

రూ.500లకు గాస్ సిలిండర్లు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌లో అర్హులైన అనేక మంది లబ్దిదారులకు వదిలేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు శూన్యం అనడానికి ఇది నిదర్శనం అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పిఎం ఆవాస్ యోజన ద్వారా పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తుంటే మీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పేదల ఇళ్లను కూల్చివేస్తుందన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆదేశాలు హైదరాబాద్‌లో తూచ తప్పకుండా పటిస్తున్నమీకు పాలన చేతకావడం లేదన్నారు. హాస్టల్లలో భోజనం సరిగా లేదని విద్యార్థులు ఆందోళనకు దిగారు.

ప్రభుత్వ ఉద్యోగార్థుల మాట వినకుండా లాఠీచార్జ్ చేశారన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు కోసం విద్యార్థులు, కళాకారులు చుట్టూ చక్కర్లు కొడుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా తుంగలో తొక్కారన్నారు. ఈ నీచమైన నిర్లక్ష్యం ప్రభుత్వ అసలు ప్రాధాన్యతలను తెలియజేస్తుందన్నారు. దేవాలయాలపై దాడులు జరుతున్నాయని, శాంతిభద్రతల పరిరక్షణలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ పురోగమించడం లేదు. కానీ మీరిచ్చిన హామీలు అబద్దాలుగా మార్పు చెందుతున్నాయని, కాంగ్రెస్ అబద్దపు హామీల జాబితా ఎప్పటికీ ఆగదు, అవి ఈ జన్మలో నెరవేరవు. కెలంగాణ పునర్నిర్మాణానికి బదులు విధ్వంసాన్ని సృష్టిస్తూ గతంలో ఎన్నిడూ లేనంతగా తెలంగాణాను అందకారంలోకి నెడుతున్నారన్నారు.

# పశు సంపదలో గత పదేళ్లూ పండగే

## మాజీమంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 2:** పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపదలోనూ గత పదేళ్లూ పండగే అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. కులవృత్తులకూ కేసిఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశు సంపదలోనూ గణనీయ వృద్ధి జరిగిం దన్నారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం ఉండిందన్నారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా, ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం, ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి పదేళ్లలో కళ్లెం వేసిందన్నారు.

## రోడ్ల మరమ్మత్తులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :** రోడ్లను బాగు చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం రోడ్ల మరమ్మత్తుల కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసిందన్నారు. కనీసం రోడ్లు ఎలా ఉన్నాయో పట్టించుకోలేదన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. గుంటలు లేని రోడ్లను కూటమి ప్రభుత్వం చేసి చూపుతుందన్నారు. అర్హులైన వారికి ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నామన్నారు. ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా సాగిన నారా లోకేష్ అమెరికా పర్యటన



పెదకూరపాడు, నవంబర్ 2 ప్రభాతవార్త : 2024 ఎన్నికల్లో ఎన్నో ఆశలతో అఖండ విజయాన్ని అందించిన తెలుగు ప్రజలు, ముఖ్యంగా యువత కోసం పెట్టుబడులు, ఉపాధి కల్పనా లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన దిగ్విజయంగా సాగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేగాన్ని, ఆయనలో ఉన్న దార్శనికతను పుణికి పుచ్చుకున్న వారసుడిగా, యువ నేతగా నారా లోకేష్ అమెరికా పర్యటన ఫలితాలు త్వరలో ఆంధ్ర రాష్ట్ర పురోగతికి ఇతోధికంగా సహకరిస్తుంది.

## రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**రాజుపాలెం, నవంబర్ 2 ప్రభాతవార్త :** రాజుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ పేదల కుటుంబాలలో వెలుగులు నింపుతుందన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా 1వ తేదీనే ఇంటి వద్దకు వచ్చి పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు పెన్షన్లను సక్రమంగా అందించాలని అధికారులకు, సిబ్బంది ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, తహశీల్దార్ దుర్గేశ్వరరావు, ఎంపిపి పి.రాజేశ్వరి, టిడిపి నాయకులు పల్లపాటి పెద్దిరాజు, ప్రభుదాను, నరసింహారావు, అశోక్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, పేతురు తదితరులు పాల్గొన్నారు.

## జంగా కృష్ణమూర్తికి సత్కారం

**సత్తెనపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యునిగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గుంటూరులోని వారి స్వగృహంలో సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలబొకేలతో ఘనంగా సత్కరించారు. మాజీ జెడ్పీటీసీ మర్రి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో బలమైన బీసీ నాయకునిగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు టిటిడి బోర్డు మెంబర్‌గా జంగా కృష్ణమూర్తిని నియమించడం సంతోషమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదమంచి రాంబాబు, మాజీ వైస్ ఛైర్మన్ గర్లపాటి ప్రభాకర్, బీసీ నాయకులు ఆళ్ల సుబ్బారావు, అంకమ్మరావు, దస్తగిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఆర్ఓ ను కలిసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం



**గుంటూరు విద్య, నవంబర్ 2, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారిగా ఎస్.ఖాజావలి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్‌భాషా నేతృత్వంలో సంఘం నాయకులు జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చాంద్ భాషా రెవెన్యూ అధికారి దృష్టికి వచ్చిన ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారు స్పందించి తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని చాంద్ బాషా తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ భాష జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరీముల్లా షాఖాదరి నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, నీలిమా, రోజా, శ్రీనివాసరావు సహాయ అధ్యక్షులు సిద్దార్థ, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రామరాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15 నాటికి రోడ్ల ప్యాచ్ వర్క్‌లు పూర్తి : కమిషనర్

**గుంటూరు సిటీ, నవంబర్ 2 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో డిసెంబర్ 15 నాటికి రోడ్ల ప్యాచ్ వర్క్‌లను పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామని, అందులో భాగంగా ఇప్పటివరకు గుర్తించి 3 వేల ప్యాచ్ వర్క్‌ల్లో సుమారు 500 పూర్తి చేశామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌తో కలిసి పాత



గుంటూరు, బాలాజీనగర్ మెయిన్‌రోడ్‌లో రోడ్ల మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో రహదారులపై వార్డు సచివాలయాల వారీగా 3 వేల వరకు ప్యాచ్‌లు, రోడ్డు మరమ్మత్తులు చేయాల్సిన వాటిని గుర్తించామని, వాటికి డివిజన్ల వారీగా అంచనాలు సిద్ధం చేసుకొని డిసెంబర్ 15 నాటికి పూర్తి స్థాయిలో చేపట్టడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు. ఇప్పటికే 500 వరకు మరమ్మత్తులు చేశామన్నారు. ప్రజలు రోడ్ల మీద గోతుల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయిలో వాటి మరమ్మత్తులపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో ప్రజలు గోతులతో కూడిన రోడ్ల వలన తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పి.జ్యోతి, వై.అశోక్, ఈఈ సుందర్‌రామిరెడ్డి, డిఈఈ నాగభూషణం, ఏఈ వెంకటేశ్వర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి పాలనలో రోడ్లకు మహర్దశ : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్, నవంబర్ 2, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో గత 5సంవత్సరాల వైసిపి పాలనలో నిర్వీర్యం చేసినరోడ్లకు, ఎన్డీయే కూటమి పాలనలో రోడ్లకు మహర్దశ పట్టిందని యుద్ధప్రాతిపదికన రూ.860కోట్లతో జనవరి 15నాటికి రాష్ట్రంలోని అన్ని రోడ్లను గుంతల రహితంగా మార్చాలనే లక్ష్యంగా "మిషన్ పాత్‌హోల్ ఫ్రీఏపి"పేరిట రోడ్ల మరమ్మత్తులు చేపడుతుందని పశ్చిమ ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. శనివారం గుంటూరు శ్రీనివాసరావుపేట ఐటిసి కంపెనీ వద్ద మెయిన్‌రోడ్డులో గుంతలు లేని రోడ్లు సాధనంగా ప్రభుత్వ ముందడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి మాల్గొని ప్యాచ్ వర్క్ పనులను నగర కమీషనర్ పులి శ్రీనివాసులుతో కలసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి లోభాగమైన గుంటూరు నగర ప్రతిష్టతను దెబ్బతీసేలా గత వైసీపి ప్రభుత్వం "గుంటలూరు" అంటూ అవహేళన చేసేలా ప్రధాన రహదారులతో పాటు అంతర రహదారుల వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, అప్పటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రతి డిసెంబర్ నెలలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి నెలలోపు గుంటలు పుడుస్తామంటూ ప్రజలను మభ్యపెట్టారే తప్ప ఒక్క గుంతను పూడ్చలేదని ఎమ్మెల్యే మండిపడ్డారు. తాము అధికారంలోనికి వచ్చిన తర్వాత గుంటూరు కలెక్టరేట్ రోడ్డు నుండి 3బొమ్మల సెంటర్ వరకు బిటి రోడ్డుపూర్తి చేసి చూపించామని, నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్లు వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నేడు ఆర్ అండ్ బి డివిజన్ గుంటూరు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గంలో రూ.38లక్షలతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించామని జనవరి 15లోపు రోడ్లను గుంతల రహితంగా మార్చటమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఈ లోపు నియోజకవర్గ వ్యాప్తం గా గుంటలను పూడ్చేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేస్తామని ఎమ్మెల్యే మాధవి ధీమా వ్యక్తంచేశారు.

## గ్రాడ్యుయేట్స్ అభ్యున్నతికి కృషి

**గుంటూరు విద్య, నవంబర్ 2, ప్రభాతవార్త :** గ్రాడ్యుయేట్స్ అభ్యున్నతికి కృషి చేయనున్నట్లు కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గ అభ్యర్థి, హైకోర్టు న్యాయవాది గుమ్మా శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం టార్గెట్ ఐఏఎస్ స్టడీ సర్కిల్లో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడారు. ఏళ్ళ తరబడి గ్రాడ్యుయేట్స్ సమస్యలు ఇటు పోటీ పరీక్షల పరంగ అటు ఉపాధి పరంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనా సమస్యలు పేరుకుపోతున్నాయని, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా పోటీలో నిలబడి విజేతగా నిలిచిన అంశాల్లో గ్రాడ్యుయేట్స్ అభ్యున్నతికి మరింతగా కృషి చేయనున్నట్లు గుమ్మా శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. పది అంశాల సొంత మేనిఫెస్టోతో ఎన్నికల బరిలోనికి రానున్నట్లు పేర్కొన్నారు. 2024మార్చిలో జరగనున్న గుంటూరు కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓటు గా గ్రాడ్యుయేట్స్ ఓట్లు వేసి నన్ను బలపరచినట్లయితే నూరు శాతం గ్రాడ్యుయేట్స్ సామాజిక, సాంఘీ, ఆర్థిక, ఉద్యోగ, ఉపాది తదితర అంశాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

# ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో చిన్నారి మృతి

**-ఆటో ఢీకొని 8నెలల బాలుడు మృతి**
**- బోరున విలవిలలాడిన తల్లిదండ్రులు**
**-పోలీసు అదుపులో ఆటో డ్రైవర్**



మృతి చెందిన 8నెలల ప్రకాష్ బాబు

**బాపట్ల రూరల్, నవంబర్2, ప్రభాతవార్త:** ప్రవేట్ పాఠశాల ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో 8 నెలల బాలుడు మృతి. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న ఒక్కగానొక్క కొడుకును ఆటో డ్రైవర్ రూపంలో కబలించింది. పట్టణంలోని బెస్ట్ చైల్డ్ స్కూల్ పాఠశాల ఆటో డ్రైవర్, ఎపి07టివి1378ఆటోను వేగంగా నడపడంతో చిన్నారి మృతి చెందిన సంఘటన మండలపరిదిలోని జమ్ములపాలెంలో శనివారం ఉదయం చోటుచసుకంది. ప్రవేటు పాఠశాలల నిర్వహణ పై విద్యాశాఖాదికారులు మొక్కుబడి తనీకీలు, అదే విధంగా ప్రవేటు పాఠశాలల బస్సులు, ఆటోల ఫిట్ నెస్, డ్రైవర్‌లకు లైసెన్సలు ఉన్నాయి, అసలు డ్రైవర్‌లు అనుభవం ఉన్నవారా వంటి విషయాలను పట్టించుకోని రవాణా శాఖా అధికారుల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులుసమాచారం మేరకు పిల్లలను తీసుకొని వెళ్ళే ఆటో తగిలి 8నెలల బాలుడు మృతి చెందిన సంఘటన బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామం ఆనంద్‌నగర్‌లో శనివారం చోటు చేసుకుంది. బాపట్ల రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన 8నెలల ప్రకాష్ బాబు తల్లిదండ్రులకు బందువైన మహిళ బాలుడుని ఎత్తుకొని రోడ్డు ప్రక్కన ఉండగా స్కూల్ పిల్లలను తీసుకెళ్లందుకు వచ్చిన ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో పాటు వేగంగా నడపడంతో ఆటో మహిళ తగిలి సైడ్ కాల్వలో పడి బాలుడిని రోడ్డు పై వదిలేసింది. దీంతో ప్రమాదవశాత్తు బాలుడికి ఆటో తగిలి తలకు బలమైన గాయం కావడంతో బాలుడు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ చూసుకోవకపోవడం, నిర్లక్ష్యంగా అతివేగంతో ఆటో నడపడం వలనే బాలుడు ఈ ప్రమాదానికి గురై అక్కడిక్కడే మృతి చెందటం జరిగిందన్నారు. ఈ మేరకు మృతి చెందిన బాలుడు ప్రకాష్ బాబు తల్లిదండ్రులు మోచర్ల కృప శేఖర్, సౌమ్య సుసన్నలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని బాలుడి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదన చూపరులను కలిచి వేసింది. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకోని బాలుడి మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరిలించి అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడి మృతికి కారణమైన ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కాలనీ వాసులు అధిక సంఖ్యలో ఏరియా వైద్యశాల వద్ద కొద్దిసేపు ధర్నా నిర్వహించారు.

**బోరున విలవిలలాడిన తల్లిదండ్రులు.. గ్రామంలో విషాద ఛాయలు :** 8నెలల బాలుడు ప్రకాష్ బాబు తల్లిదండ్రులకు ఎకైక కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. తల్లిదండ్రులు రోజువారి కూలీపనులు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తుంటారు. తల్లిదండ్రులను బంధువులు ఓదార్చినప్పటికి బాలుడి మృతితో విలవిలలాడి పోయారు. జమ్ములపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## వైకాపా పాలనలో స్థంభించిన అభివృద్ధి

**-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**



**పొన్నూరు, నవంబర్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనుకబాటు తనానికి గురైందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం నిడుబ్రోలు కల్పనా బిల్డింగ్ సెంటర్ వద్ద ఆర్అండ్‌బి రోడ్డు మరమ్మత్తులకు నరేంద్రకుమార్ శ్రీకారం చుట్టారు. అందుకు సంబంధించిన పనులను స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ వైకాపా పాలనలో అభివృద్ధి పూర్తిగా అటకెక్కిందన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు బటన్ నొక్కుడు పేరుతో విడుదల చేసిన నిధులు ఎవరి ఖాతాల్లో పడ్డాయో తెలియడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని రకాలుగా అభివృద్ధి ఆగిపోయిందన్నారు. రాష్ట్రంలో రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. కూటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో 66కిలో మీటర్ల మేర రహదారుల అభివృద్ధికి రూ.3.60కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. జూపూడి, సీతారామపురం గ్రామాల్లో పనులకు రూ.80లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. పొన్నూరు పట్టణంలో రూ.6.10కోట్లుతో చేపట్టిన రహదారి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పొన్నూరు-పాండ్రపాడు రోడ్డు రూ.1.86కోట్లతో, పొన్నూరు-చందోలు రోడ్డు రూ.3.50కోట్లతో నిర్మాణ పనులు చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. పొన్నూరు-బాపట్ల రోడ్డును జాతీయ రహదారి కింద మార్చి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరడం జరిగిందన్నారు. రాష్ట్రంలో నిలిచిపోయిన అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో జాగర్లమూడి సుధీర్, పఠాన్ అహమ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, ఎద్దు సోంబాబు, పాములపాటి సాయికృష్ణ, పొన్నగంటి వాసు, జనసేన నాయకులు వడ్రాణం మార్కండేయబాబు, వాసంతి, దేశంశెట్టి సూర్య, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగ ముఖ్యమంత్రి సహాయనిధి

**-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**




పొన్నూరు, నవంబర్ 2, ప్రభాతవార్త: నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులో శనివారం జరిగిన కార్యక్రమంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ది చేకూర్చేందుకు అవకాశం ఉందన్నారు. చేబ్రోలుగ్రామానికి చెందిన జంపని సురేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చు పెట్టి వైద్యం చేయించుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.3,04,409చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండలాధ్యక్షుడు రాజు, కార్యకర్తలు నాయకులున్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాపై సందేహాలుంటే తెలియజేయాలి

**- తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్**

పొన్నూరు, నవంబర్ 2, ప్రభాతవార్త: గత నెల 29వ తేదీన ప్రచురించి అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాపై ఆక్షేపణలు, అభ్యంతరాలుంటే



నవంబర్ 29వ తేదీ లోపు తెలియజేయాలని, అందుకు సంబంధించిన అర్జీలను స్వీకరిస్తామని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన వివిధ రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబరు డిసెంబరు 24వ తేదీ వరకు వచ్చిన అభ్యంతరాలను విచారణ చేసి జనవరి ఆరవ తేదీన ఓటర్ల తుదిజాబితాను ప్రకటిస్తామన్నారు. అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రస్తుతం అర్హులైనవారి వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఈ నెల ఆరో తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా అర్హులైనవారి చేత దరఖాస్తు చేయించాలని కోరారు. నీటి సంఘాల ఎన్నికలకు సంబందించి ఆకట్టు వివరాలను రాజకీయ పార్టీల నాయకుల సమర్పించడం జరిగిందన్నారు. ఆయకట్టు రైతుల్లో జాగృతి కల్పించి ఆయకట్టు టీసి పరిధిలో ఓటర్లుగా నమోదు చేసుకొనేవిధంగా రైతుల్లో అవగాహన, చైతన్యం తీసుకురావాలని కోరారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ కె.రాజా రమేష్ మోహన్, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, అప్పారావు, గోపిశెట్టి వాసు, యాతాటి కిషోర్ తదితరులున్నారు.

## హైకోర్టు జడ్జి ప్రత్యేక పూజలు



**పొన్నూరు, నవంబర్ 2, ప్రభాతవార్త:** పట్టణంలోని అతిపురాతనమైన దేవాలయం శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామి వారి దేవాలయం లోనూ, శ్రీ సహస్రలింగేశ్వం స్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయం లోనూ హైకోర్టు జడ్జి గోపాలకృష్ణారావు దంపతు లు, కుటుంబ సభ్యులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. జడ్జి గోపాలకృష్ణారావుకు అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. రెండు దేవాలయాల్లో అర్చకస్వాములు వివిధ రకాల పూజాకార్యక్రమాలను నిర్వహింపచేశారు. దేవాలయం కార్యనిర్వహణాధికారులు స్వామివారి శేషవస్త్రాన్ని జడ్జి గోపాలకృష్ణారావు దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎం.అంజనీప్రియదర్శిని, కోర్టు సూపరింటెండెంట్ మల్లంపాటి హరీష్‌బాబు, ప్రొటోకాల్ ఇన్‌చార్జి ఎం.సాయికృష్ణ, తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, అర్బన్ సిఐ కేశన రవికిరణ్ తదితరులున్నారు.

## మొక్కుబడిగానే అల్లూరులో ఉపాధి హామి గ్రామ సభ



**పిట్టలవానిపాలెం, నవంబర్2, ప్రభాతవార్త:** పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు గ్రామం సచివాలయం వద్ద శనివారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామి పథకంలో గ్రామంలో జరిగిన ఉపాధి హామి పనులపై గ్రామ సభను ఇటు ఎన్ఆర్‌జిఎస్ ఉపాధి హామి పథకం అధికారులు ఇటు గ్రామ పంచాయతీ అధికారులు మొక్కుబడిగా తూతూ మంత్రంగానే నిర్వహించారు. ఈ గ్రామ సభపై గ్రామంలో కనీసం దండోరా అవగాహన కల్పించలేదు. ఇటు గ్రామ ప్రజలకు కానీ వార్డు మెంబర్లకు కానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు కనుసన్నాలల్లోనే తూతూ మంత్రంగా నిర్వహించి చివరికీ చేతులు దులుపుకున్నారు. అంటే అధికారులు పనితీరుకు అతి ఉత్సాహానికి అద్దం పడుతుంది. ఈ విషయంపై ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శివరావును వివరణ కోరగా గ్రూపులో మెసేజ్ పెట్టామని గ్రామ సభపై గ్రామాలల్లోని గ్రూపు లీడర్లకు మాత్రమే తెలియపరిచాము అందరూ మనవాళ్లే కదా అని చేతులు దులుపుకున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి ఆట్ల పద్మావతి వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆమె ఫోన్ కాల్ తీసి మరల ఫోన్ కట్ చేశారు. తర్వాత అందుబాటులోకి రాలేదు. ఈ విషయంపై మండల పరిషత్ అభివృద్ధి అదికారి సత్యనారాయణ ను వివరణ కోరగా ఆయన వెంటనే స్పందిస్తూ గ్రామ సభపై గ్రామ ప్రజలకు వార్డు మెంబర్లకు తెలియజేయవలసిన బాధ్యత ఉందన్నారు. ఈ విషయంపై ఏపిఓ సుబాషిణి, పంచాయితీ కార్యదర్శి పద్మావతిని వివరణ అడుగుతానని ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తామని అన్నారు.

## ఐటిడిపి ఉపాధ్యక్షుడు కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు



**కర్లపాలెం, నవంబర్2, ప్రభాతవార్త:** బాపట్ల నియోజకవర్గ ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాలశంకర్ రెడ్డి తాతయ్య ఆట్ల సాంబిరెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన పార్థీవ దేహాన్ని కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిబోయిన బుల్లియ్య మరియు ఎక్స్ యంపిటిసి అంగలకుదురు ప్రకాశ్ రావు సందర్శించి పూలమలాలు వేసి నివాళులరినపంచారు. బాలశంకర్ కుటుంబాన్ని ఓదార్చారు.

## వైద్యశాలకు వెళ్లి పింఛన్ అందజేసిన సచివాలయం సిబ్బంది



**కర్లపాలెం, నవంబర్2, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం, యేట్రావారిపాలెం గ్రామానికి చెందిన ఏట్రా వెంకమ్మ అనారోగ్యంతో గుంటూరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈమెకు ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెన్షన్ స్కీమ్ ద్వారా వచ్చు వృద్ధాప్య పెన్షన్ ను ఏట్రావారిపలెం సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌గ ఆపనిచేస్తున్న కృష్ణా రెడ్డి శనివారం గుంటూరు హాస్పిటల్‌కి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డిని పలువురు అభినందించారు. తన సొంత ఖర్చులతో వైద్యశాలకు వెళ్లి పెన్షనన అందించడం పట్ల రోగులు ధన్యవాదాలు తెలిపారు.

# బాధితులకు అండగా ఉంటాం

**-ప్రతి కార్యకర్తకు భరోసాగా నిలుస్తాం -వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు**

పొన్నూరు, నవంబర్ 2, ప్రభాతవార్త: బాధితులకు అండగా ఉంటామని....ప్రతి కార్యకర్తను కడుపులోపెట్టుకొని చూసుకొంటామని, జరుగుతున్నా పట్టించుకోక పోవడం రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనడానికి నిదర్శనమన్నారు. ఇప్పటికే చాలా మంది వైకాపా



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్‌బుక్ పాలన సాగుతోందని వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు అన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని కొత్తరెడ్డిపాలెంలో పేరిపోగు శైలజ అనే విద్యార్థిని హత్యకు గురైన నేపథ్యంలో వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి బాధిత కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించారన్నారు. ఆ ఆర్థిక సహాయాన్ని శనివారం బాధిత కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై హత్యలు, అత్యాచారాలు నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై కేసులు నమోదు చేయడం, ఇతరత్రా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామిని అమలు చేయలేదన్నారు. వైకాపా పూర్వవైభవానికి ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. జగన్మోహనరెడ్డి గ్రీన్‌బుక్ ఓపెన్ చేశారని, ఎవరైతే పార్టీకి అంకితభావంతో పనిచేస్తారో వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్చియార్డు మాజీ ఛైర్మన్ నిమ్మకాల రాజనారాయణ యాదవ్, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, ఎంపిపి కొక్కిలిగడ్డ సాహితి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, పల్లి కోటేశ్వరరావు, ఎంపీటీసిలు విజయకుమార్, జైపాల్‌రెడ్డి, బండిబాబు, చందు సాంబశివరావు తదితరులున్నారు.

## మాజీ విలేకరి జింకా రామారావు మృతి



**సత్తెనపల్లి, నవంబర్ 2 ప్రభాతవార్త :** ప్రముఖ చిత్రకారుడు, విలేకరి జింకా రామారావు (76) శనివారం కనుమూశారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని పద్మశాలి కుటుంబంలో ఆయన 1946 నవంబర్ 26న జన్మించారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రమణా స్టూడియో పేరుతో స్టూడియోను నిర్వహించారు. ఆయన చిత్రకళకు ఎన్నో అవార్డులు లభించాయి. ఆయన మృతిపట్ల పద్మశ్రీ కన్నెగంటి బ్రహ్మానందం, ఎడిటర్ మారూరి పుల్లారెడ్డి, జర్నలిస్ట్ మందా సాంబశివరావు, ప్రముఖులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ఈ స్టార్ ప్లేయర్లు నో యూజ్



అర్ష్‌దీప్ సింగ్



యజ్వేంద్ర చాహల్



ఇషాన్ కిషన్




కెఎల్ రాహుల్



మ్యాక్స్‌వెల్



రిషబ్ పంత్



మిచెల్ స్టార్క్



షమి



శ్రేయస్ అయ్యర్



మహ్మద్ సిరాజ్

## దిగ్గజాలు 10 మందికి బిగ్ షాక్

## నట్టేట ముంచిన ఫ్రాంచైజీలు

**న్యూఢిల్లీ:** ఫ్రాంచైజీలను నమ్ముకున్న పలువురు స్టార్ ప్లేయర్లకు వాటి నుండి అవమానాలు తప్ప లేదు. ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో పాటు పలు ఫ్రాంఛైజీలు ఊహించని, ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకుని నమ్ముకున్న వారిని నట్టేట ముంచాయి. కొందరు స్టార్ ప్లేయర్లవల్ల ఉపయోగంలేదని ఫ్రాంచైజీల యాజమాన్యాలు వారిని బలవంతంగా బయటకు పంపాయి. అత్యంత ఖరీదైన ఆటగాడు మిచెల్ స్టార్క్‌తో సహా రిషబ్ పంత్, శ్రేయస్ అయ్యర్ వంటి 10 మంది దిగ్గజాలు విడుదల చేసి షాకిచ్చాయి. ఐపీఎల్‌న చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడు మిచెల్ స్టార్క్‌ను కోల్‌కత్తా నైట్ రైడర్స్ విడుదల చేసింది. ఐపీఎల్-2024 వేలంలో కోల్‌కతా అతడిని రూ.24.75 కోట్లకు కొనుగోలు చేసింది. స్టార్క్ మొత్తం 14 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు తీశాడు. మొదటి క్వాలిఫయర్, ఫైనల్స్‌లో అతడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కోల్‌కతా ఛాంపియన్‌గా నిలవడంలో స్టార్క్ పాత్ర కీలకం. అటువంటి ప్లేయర్‌ను ఇప్పుడు బయటకు పంపింది. ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీని అవసరం లేదంటూ గుజరాత్ టైటాన్స్ విడుదల చేసింది. గాయం కారణంగా, వన్డే ప్రపంచ కప్ ఫైనల్ నుండి క్రికెట్ ఫీల్డ్‌కు దూరంగా ఉన్న షమీ, గత ఐపీఎల్‌లోనూ ఆడలేకపోయాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తన స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్‌ను విడుదల చేసింది. గత ఐపీఎల్‌లో 10 మ్యాచ్‌ల్లో 5.78 సగటుతో 52 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కాగా ఆరు వికెట్లు తీశాడు. ఐపిఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన లెగ్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్‌ను కూడా రాజస్థాన్ రాయల్స్ బయటకు పంపింది. ఐపిఎల్‌లో 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా చాహల్ చరిత్ర సృష్టించాడు. టి20 ప్రపంచ ఛాంపియన్ భారత్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌ను పంజాబ్ కింగ్స్ విడుదల చేసింది. అతను జట్టు ప్రధాన బౌలర్ కావడం విశేషం. 2019లో పంజాబ్ టీమ్‌లో చేరాడు. గత సీజనులో 19 వికెట్లు తీశాడు. ఇక వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్‌ను ముంబై ఇండియన్స్ విడుదల చేసింది. ఐపిఎల్-2022కు ముందు కిషన్‌తో మళ్లీ రూ.15.25 కోట్లకు ముంబై ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో యువరాజ్ సింగ్ తర్వాత వేలంలో రెండవ అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. అయితే 14 మ్యాచ్‌ల్లో ఒక అర్థ సెంచరీతో సహా 320 పరుగులు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తన స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను విడుదల చేసింది. ఐపిఎల్‌లో సిరాజ్‌కు 93 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అతను 93 ఇన్నింగ్స్‌లో 30.34 సగటుతో 93 వికెట్లు తీశాడు. 21 పరుగులకే 4 వికెట్లు పడగొట్టి అత్యుత్తమ ప్రదర్శన చేశాడు.

కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్ అయ్యర్ హయంలో గత ఐపిఎల్‌లో టైటిల్‌ను గెలుచుకుంది. అయినా అతన్ని బయటకు పంపించింది. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కెఎల్ రాహుల్‌ను కూడా ఆ ఫ్రాంచైజీ విడుదల చేసింది. లక్నో తొలి సీజన్ నుండి దానితో అనుబంధం కలిగి ఉన్నాడు. అతని కెప్టెన్సీలో గత ఐపిఎల్‌లో ఆ టీమ్ 7వ స్థానంలో ఉండగా, మొదటి, రెండు సీజన్లలో ప్లే ఆఫ్‌లకు చేరుకుంది. రిషబ్ పంత్‌ను ఢిల్లీ క్యాపిటల్ బయటకు పంపింది. పంత్ కెప్టెన్సీలో ఢిల్లీ గత ఐపిఎల్‌లో 6వ స్థానంలో నిలిచింది.



# మూడో టెస్టులో 143 పరుగుల ఆధిక్యంలో కివీస్

## 263 పరుగులకు భారత్ ఆలౌట్

**న్యూఢిల్లీ:** టీమిండియాతో జరుగుతున్న మూడో టెస్టులో రెండో రోజు ఆట ముగిసింది. రెండో రోజు మ్యాచ్ ముగిసిన సమయానికి న్యూజిలాండ్ 143 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. ముంబైలో శనివారం నాడు జరిగిన సెకండ్ ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 9 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. క్రీజులో అజాజ్ పటేల్ 7 పరుగులతో కొనసాగుతున్నాడు. భారత్ బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లు, రవిచంద్రన్ అశ్విన్ 3 వికెట్లు, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. 28 పరుగుల వెనుకంజతో న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. తొలి ఓవర్‌లోనే టామ్ లేథమ్‌ను ఒక పరుగుకే ఆకాశ్ దీప్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఆతర్వాత పిచ్ నెమ్మదిగా స్పిన్నర్లకు సహకరించింది. దీంతో జడేజా, అశ్విన్ చెలరేగిపోయారు. వీళ్ల దెబ్బకు న్యూజిలాండ్ బ్యాటింగ్ కుదేలైంది. డేవన్ కాన్వే 22 పరుగులు, రచిన్ రవీంద్ర 4 పరుగులు, డారిల్ మిచెల్ 21 పరుగులు, టామ్ బ్లండెల్ 4 పరుగులు, గ్లెన్ ఫిలిప్ 26 పరుగులు, ఇష్ సోథి 8 పరుగులు, మ్యాట్ హెన్రీ 10 పరుగుల స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 86 పరుగులతో రెండో రోజు ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియా 263 పరుగులకు ఆలౌట్ అయింది. శుభమన్ గిల్ 90 పరుగులు, రిషభ్ పంత్ 60 పరుగులతో హాఫ్ సెంచరీలతో రాణించారు. వాషింగ్టన్ సుందర్ 38 పరుగులతో ఆకట్టుకున్నాడు. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 28 పరుగుల స్వల్ప ఆధిక్యం సాధించింది. న్యూజిలాండ్ తొలిరోజు 10 వికెట్లు నష్టానికి 235 పరుగులు, రెండో రోజు 9 వికెట్లు నష్టానికి 171 పరుగులు చేయగా, భారత్ 10 వికెట్ల నష్టానికి 263 పరుగులతో కొనసాగుతోంది. ఇక న్యూజిలాండ్ రెండోఇన్నింగ్స్ దాదాపు ముగిసినట్లే. దీంతో మూడోరోజు ఆదివారం మ్యాచ్ ముగిసే అవకాశం ఉంది.

## సియోల్ ఓపెన్ టెన్నిస్‌లో సెమీస్‌కు భారత్ జోడీ



**న్యూఢిల్లీ:** సియోల్ ఓపెన్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-100 ఛాలెంజర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ జోడీ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెన్నిస్ ప్లేయర్ మైనేని సాకేత్-రామకుమార్ రామనాథన్ జోడీ సెమీఫైనల్స్‌లోకి చేరుకుంది. దక్షిణ కొరియాలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో పురు షుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్-రామకుమార్ జంట 6-3, 6-1తో దక్షిణ కొరియాకు చెందిన యోంగ్ సియోక్ జియోంగ్-యుసంగ్ పార్క్ జోడీపై గెలుపుసాధించింది. 59 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సాకేత్-రామ్ జంట 4 ఏస్‌లు సంధించి, ప్రత్యర్థి సర్వీస్‌ను 4 సార్లు బ్రేక్ చేసింది. ఇదే టోర్నీలో ఆడుతున్న హైదరాబాద్ ప్లేయర్ అనిరుధ్ చంద్రశేఖర్ భారత్‌కే చెందిన తన భాగస్వామి నిక్కీ కలియంద పునాచా జోడీ పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్లో మూడో సీడ్ అనిరుధ్-నిక్కీ జంట 1-6, 3-6తో దక్షిణ కొరియాకుచేందిన జిసుంగ్ నామ్-బ్రిటన్‌కు చెందని జోషువా పారిస్ జోడీ చేసిలో ఓటమిపాలైంది.

# వరల్డ్ రెజ్లింగ్‌లో భారత్‌కు ఏకైక కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు ఏకైక కాంస్య పతకం లభించింది. నాన్ ఒలింపిక్ వెయిట్ కేటగిరీల్లో ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించారు. అల్బేనియా రాజధాని టిరానాలో శనివారం ముగిసిన సీనియర్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో మహిళల ఫ్రీస్టయిల్ 59 కేజీల విభాగంలో మాన్సి అహ్లావత్ కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది.

కాంస్య పతక బౌట్‌లో మానిస 5-0తో కెనడా రెజ్లర్ లారెన్స్ బ్యూరెడార్డ్‌ను ఓడించింది. సెమీ ఫైనల్లో మాన్సి 1-4తో మంగోలియాకు చెందిన సుఖీ సెరెన్ చిమెడ్ చేతిలో ఓడిపోయింది. 65 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో మనిషా భన్వాలా 2-8తో జపాన్‌కు చెందిన మివా మొరికావా చేతిలో పరాజయం పాలైంది. కాగా పారిస్ ఓపెన్ మాస్టర్స్-1000 టెన్నిస్ టోర్నీలో భారత్‌కు చెందిన రోహన్ బోపన్న-ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్ ద్వయం కథ ముగిసింది. డబుల్స్ ఫైనల్లో బోపన్న-ఎబ్డెన్ జోడీ 6-7 (13/15), 5-7తో నెదర్లాండ్స్‌కు చెందిన వెస్లీ కూలాఫ్-క్రొయేషియాకు చెందిన మెక్‌టిక్ జంట చేతిలో ఓడింది.

# నివాబుపా హెల్త్ ఇన్సూరెన్స్ రూ.2,200 కోట్ల ఐపిఒ

**ముంబై, నవంబరు 2:** ప్రముఖ ప్రైవేటు బీమా సంస్థ 'నివాబుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్' ఐపిఒ త్వరలోనే మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనుంది. రూ.2,200 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఐపిఒకు రానుంది. ఈ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ నవంబరు 6న ప్రారంభమై 8న ముగుస్తుంది. ఐపిఒ ద్వారా రూ.800 కోట్ల విలువ చేసే తాజా ఈక్విటీ షేర్లను జారీచేయనున్నట్లు నివా బుపా తెలిపింది. రూ.1,400 కోట్లవిలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్‌లో భాగంగా ప్రమోటర్ బుపా సింగపూర్ హోల్డింగ్స్ లిమిటెడ్, ఇన్వెస్టర్ ఫెటిల్ టోన్ ఎల్‌ఎల్‌పి తమ వాటాలను విక్రయించనున్నారు. ప్రమోటార్లకు కంపెనీలో 89.07శాతం వాటా కలిగి ఉన్నారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధుల్లో కొంత మొత్తాన్ని కంపెనీ నికర ఆదాయాన్ని బలోపేతం చేయడానికి, మిగిలిన డబ్బుని కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించనున్నట్లు వెల్లడించింది. నవంబరు 13న దలాల్ స్ట్రీట్‌లో షేర్లు లిస్ట్ కానున్నాయి. ధరలశ్రేణి వివరాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది. స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూ రెన్స్, ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూ రెన్స్, ది న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ తర్వాత దేశీయంగా ఐపిఒకు రానున్న నాలుగో ఆరోగ్య బీమా సంస్థనే నివా బుపా. 2024 ఆర్థిక సంవత్సరంలో వార్షిక ప్రాతిపదికన సంస్థ నికర లాభం రూ.12.5 కోట్ల నుంచి రూ.81.85 కోట్లకు చేరింది. జూన్ త్రైమాసికంలో కంపెనీ రూ.18.8 కోట్ల లాభాన్ని




ఆర్జించింది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ, కోటాక్ మహీంద్రా కేపిటల్ కంపెనీ, యాక్సిస్ కేపిటల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మోతీలాల్ ఓస్వాల్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# 'ఎక్స్'లో ఇంజినీరింగ్ ఉద్యోగుల కోత

**వాషింగ్టన్, నవంబరు 2:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. అయితే ఎక్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇంజినీరింగ్ విభాగపు ఉద్యోగులకు పెద్ద మొత్తంలో లే ఆఫ్‌లు ప్రకటించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. రెండు నెలల క్రితం కంపెనీకి సంబంధించిన విషయాలపై ఎక్స్ యాజమాన్యం ఉద్యోగులను ఓ పేజీ నివేదిక కోరింది. ఈ నేపథ్యంలో తాజాగా మెయిళ్ల ద్వారా ఉద్యోగులకు సమాచారం అందించినట్లు తెలిసింది. అయితే ఉద్యోగుల తొలగింపుపై యాజమాన్యం బహిరంగంగా స్పందించలేదు. 2022 అక్టోబరులో ఎలాన్ మస్క్ ఎక్స్‌ను కొనుగోలు చేసినప్పుడు కంపెనీ విలువ సుమారు 44 బిలియన్లు. అప్పట్లో ఈ సంస్థలో ఉన్న 6వేల మంది ఉద్యోగుల్లో దాదాపు 80శాతం మందిని తొలగించారు. ఈ యేడాది జనవరిలో ఆన్‌లైన్‌లో విద్వేషపూరిత కంటెంట్ రాకుండా పర్యవేక్షించే వెయ్యి మంది సేఫ్టీ సిబ్బందిని ఎక్స్ తొలగించింది. కాగా సంస్థలో వస్తున్న వివిధ ఒడుదుడుకుల కారణంగా ప్రస్తుతం ఎక్స్ విలువ 9.4 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఎలాన్ మస్క్ సామాజిక మాధ్యమం ఎక్స్‌కు ఉన్న విలువను అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సంబంధించిన సోషల్ మీడియా ట్రూత్ అధిగమించినట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. సోషల్ మీడియా ఎక్స్ కంటే ట్రంప్ ట్రూత్ మీడియా విలువైనదిగా రికార్డ్ సృష్టించింది. ట్రంప్‌నకు సంబంధించిన ట్రూత్ సోషల్ మీడియా షేర్లు దూసుకుపోతున్నట్లుగా ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ ఫిడిలిటీ వెల్లడించింది. ప్రస్తుతం ఎక్స్‌కు 9.4బిలియన్ డాలర్ల విలువ ఉండగా, ట్రంప్ ట్రూత్ 10బిలియన్ డాలర్లతో ముందు స్థానంలో ఉందని పేర్కొంది. కాగా ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ త్వరలో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కు మద్దతుగా భారీఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ, పెద్ద మొత్తంలో విరాళాలు కుమ్మరిస్తున్న విషయం విదితమే.



# కార్లకు బీమాతో నో టెన్షన్!

**ముంబై, నవంబరు 2:** ఇటీవల వచ్చిన దానా తుపాను కారణంగా ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్‌లోని పలు ప్రాంతాలకు నష్టం వాటిల్లింది. ఇళ్లు, కార్లు, ఇతర ఆస్తులు ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా కార్లకు సంబంధించి ఇలాంటి సమయంలో బీమా అనేది బాధితులను ఆదుకుంటుంది. అయితే ఆ బీమాలో ప్రతి వైపరీత్యాలకు కవరేజీ ఉండడం చాలా ముఖ్యం. ఆ అంశాన్ని కారు బీమా తీసుకునే ముందే గమనించాలి. అన్ని రకాల పాలసీల్లో దీన్ని అమలు చేయకపోవచ్చు. ప్రస్తుతం కార్ల వినియోగం బాగా పెరిగింది. వాటిని కొనడంతో పాటు విపత్తు సమయంలో రక్షణకు అవసరమైన బీమా తీసుకోవడం చాలా అవసరం. సాధారణంగా కార్లు కొనుగోలు చేసినప్పుడు బీమా పాలసీ తీసుకుంటాం. ఆ సమయంలో బీమా కవరేజీని పూర్తిగా పరిశీలించాలి. అలాగే అనేక కంపెనీల బీమాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే మనకు అనుకూలమైన దాన్ని ఎంపిక చేసుకోవాలి.

ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలపై అందించే కవరేజీపై నిబంధనలను స్పష్టంగా చదవాలి. వాటిలో షరతులను కూడా తెలుసుకుని, పూర్తి కవరేజీ ఉంటేనే బీమా తీసుకోవాలి. సమగ్ర కవరేజ్ పాలజీ ద్వారా వివిధ ప్రకృతి వైపరీత్యాల వల్ల కారుకు కలిగే నష్టాలకు బీమా అందిస్తుంది. సుడిగాలులు, వర్షాలు, వరదల సమయంలో కారుకు కలిగే నష్టాలకు పరిహారం అందచేస్తుంది. అయితే పాలసీ, బీమా ప్రొవైడర్‌పై ఆధారపడి కొన్ని షరతులు, నిబంధనలు ఉంటాయి. బీమా తీసుకునే ముందు వాటిని సమగ్రంగా పరిశీలన చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా కారు దెబ్బతింటే బీమా క్లెయిమ్ చేసుకోవడానికి ఒక నిర్దిష్ట విధానం అనుసరించాలి. ముందుగా ప్రమాదం జరిగిన తీరును, కలిగిన నష్టాన్ని బీమా కంపెనీకి తెలియచేయాలి. వాహనం దెబ్బతిన్న వెంటనే వీలైనంత త్వరగా ఈపనిచేయాలి. అలాగే మీ ఫిర్యాదు బీమా కంపెనీకి అందినట్లు నిర్ధారణ చేసుకోవాలి. పెండింగ్‌లో ఉన్న మునుపటి మొత్తాన్ని చెల్లించాలి. అనంతరం బీమా కంపెనీ తమ నిబంధనలు, షరతుల ఆధారంగా నష్టాన్ని అంచనా వేసి చెల్లింపును విడుదల చేస్తుంది.



# యుపిఐ లైట్‌తో ఇక చెల్లింపుల వెల్లువ

**ముంబై, నవంబరు 2:** సామాన్యులు కూడా మరింత సులువుగా లావాదేవీలు జరిపేందుకు యుపిఐ లైట్ అనే వెర్షన్ కూడా అందుబాటులోకివచ్చింది. చిన్న మొత్తాల చెల్లింపుల కోసం ఆన్ డివైస్ వాలెట్‌గా ఇది పనిచేస్తుంది. లింక్ చేసిన బ్యాంకు ఖాతా నుంచి డబ్బులను యుపిఐ లైట్‌కు పంపించుకోవచ్చు. ఇప్పుడు కొత్తగా యుపిఐ లైట్‌లోకి డబ్బు ఆటోమెటిక్‌గా ట్రాన్స్‌ఫర్ అవుతుంది. నవంబర్ ఒకటి నుంచి కొత్త విధానం అమల్లోకి వచ్చింది. యుపిఐ లైట్‌లో సొమ్ము నిర్ణీత పరిమితి కన్నా తక్కువగా ఉంటే గతంలో మాన్యువల్‌గా టాప్ అప్ చేసుకోవాల్సి వచ్చేది. కానీ నవంబరు ఒకటి నుంచి కొత్త విధానం అమల్లోకి వచ్చింది. వాలెట్‌లో బ్యాలెన్స్ తక్కువగా ఉంటే కొత్త ఫీచర్ సాయంతో ఆటోమేటిక్‌గా టాప్ అప్ అవుతుంది. దీంతో మీ డిజిటల్ చెల్లింపులకు అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త ఆటో టాప్ ఫీచర్ తీసుకువచ్చింది. ఉదాహరణకు మీ యుపిఐ లైట్ వాలెట్‌లో రూ.100 సెట్ చేసుకున్నారు. అంటే మీ ఖాతాలో రూ.100 కంటే తక్కువ మొత్తం ఉంటే లింక్‌చేసిన బ్యాంకు ఖాతా నుంచి ఆటోమేటిక్‌గా డబ్బులు యాడ్ అవుతుంది. గతంలో అయితే పరిమితి కన్నా తక్కువ డబ్బులు ఉంటే మీరు మాన్యువల్‌గా ట్రాన్స్‌ఫర్ చేసుకోవాల్సి వచ్చేది. యుపిఐ లైట్ ద్వారా డబ్బును మాత్రమే పంపే వీలుంటుంది. ఈ ఖాతాలోకి నేరుగా వేరొకరు డబ్బులు పంపడానికి వీలుండదు. లింక్ చేసిన బ్యాంకు ఖాతా నుంచి మాత్రమే డబ్బులు జమ చేసుకునే అవకాశం ఉంది. యుపిఐ లైట్‌ను చాలా సులభంగా వినియోగించుకోవచ్చు. చిన్న మొత్తాల లావాదేవీలు నిర్వ హించడానికి బాగా ఉపయోగపడు తుంది. పిన్ లేకుండా చెల్లింపులు జరపవచ్చు. నెట్‌వర్క్ తక్కువగా ఉన్న ప్రాంతా ల్లో కూడా సురక్షితంగా పనిచేస్తుంది. ఇది ఒక ఆన్ డివైస్ వాలెట్ లాంటిది. గతంలో యుపిఐ లైట్ ద్వారా గరిష్ఠంగా రూ.500 విలువైన లవాదేవీలు నిర్వహించే వారుండేది. వాలెట్‌లో గరిష్టంగా రూ.2 వేలు ఉంచుకోవాలి. కొత్తగా వచ్చిన ఆటో టాప్ నేపథ్యంలో వాటిని సవరించారు. ఇప్పుడు గరిష్టంగా రూ.4వేలు ఉంచు కునే అవకాశం లభించింది. లావాదేవీ గరిష్ట పరిమితిని పెంచాలని ఆర్‌బిఐ ప్రతిపాదించింది.




# వాణిజ్యం

# మారుతి ఫస్ట్ 'ఈవీ' రెడీ టు లాంచ్

**ముంబై, నవంబరు 2:** భారతీయ మార్కెట్లో అమ్మకాలపరంగా అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఎలక్ట్రిక్ వాహన విభాగంలోకి అడుగు పెట్టడానికి సన్నద్ధమైంది. ఇందులో భాగంగానే కంపెనీ టయోటాలో కలిసి ఇవిఎక్స్ పేరుతో ఎలక్ట్రిక్ కారును లాంచ్ చేయడానికి సన్నద్ధమైంది. టయోటా కిర్లోస్కర్ మోటార్, మారుతి సుజుకీ ఇండియా రెండూ కలిసి మొదటి ఎలక్ట్రిక్ కారును 2025లో ఇవిఎక్స్ కారును లాంచ్ చేయనున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉండనుంది. కంపెనీ ఈ ఎలక్ట్రిక్ కారును గుజరాత్‌లోని తయారీ కర్మాగారంలో ఉత్పత్తి చేయనుంది. మారుతి సుజుకీ తయారీ కర్మాగారం, గుజరాత్ హన్సల్‌పూర్‌లో ఉంది. దీని వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 7,50,000 యూనిట్లు. ప్రస్తుతం ఇక్కడ బాలెనో, స్విఫ్ట్, డిజైర్, ఫ్రాంక్స్ వంటి మోడల్‌లు తయారవుతున్నాయి. ఈ కార్లను సంస్థ దేశీయ విఫణిలో మాత్రమే కాకుండా, విదేశాలకు కూడా ఎగుమతి చేయనుంది. మారుతి సుజుకీ లాంచ్ చేయనున్న కొత్త ఇవిఎక్స్ కారు 60 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ పొందుతుంది. ఇది ఒక ఫుల్ చార్జీతో 500 కిలోమీటరు నుంచి 550 కిలోమీటర్ రేంజ్ అందిస్తుందని తెలుస్తోంది. ఇవిఎక్స్ ఆల్ వీల్ డ్రైవ్ సిస్టం పొందనున్నట్లు తెలిసింది. లాంచ్‌కు సిద్ధమవుతున్న మారుతి సుజుకీ ఎలక్ట్రిక్ కారుకు సంబంధించిన చాలా వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.




# పోర్ట్ ఫోలియో స్టాక్‌లో కోటి షేర్లు విత్‌డ్రా!

**ముంబై, నవంబరు 2:** దేశీయ ప్రముఖ పెట్టుబడిదారు విజయ్‌కేడియా పోర్ట్ ఫోలియో స్టాక్ గడచిన వారంలో దేశీయ స్టాక్ మార్కెట్లో పటేల్ ఇంజినీరింగ్ లిమిటెడ్ కంపెనీ షేర్లు మంచి పెరుగుదలను చూడడంతో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించిన విషయం విదితమే. ఈ వారం పటేల్‌ఇంజినీరింగ్ ఒక ఒప్పందం గురించి స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. నాన్-కోర్ ఆస్తులను ఆఫ్ లోడ్ చేసే వ్యూహంలో భాగంగా వెల్స్పన్ మిచిగాన్ ఇంజినీర్స్ లిమిటెడ్‌లో మిగిలిన 9.99శాతం ఈక్విటీ వాటాను రూ.100 కోట్లకు విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. డీల్ విజయవం తంగా పూర్తికావడంతో అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయం కంపెనీకి నగదు ప్రవాహాలకు గణనీయంగా పెంచడంలో దోహదపడుతుదని పటేల్ ఇంజినీరింగ్ వెల్లడించింది. కంపెనీ వ్యూహాత్మక ప్రాధాన్యతలకు మద్దతు ఇవ్వడానికి అదనపు ఆర్థిక బలాన్ని అందిస్తుందని పేర్కొంది. ఈ ఆదాయాన్ని ఉపయోగించడం వల్ల కంపెనీ బ్యాలెన్స్ షీట్ బలోపేతం అవుతుంది. కీలక రంగాల్లో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టడం ద్వారా, కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, ఆవిష్కరణలను నడపడం, మార్కెట్ ఉనికిని విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ తెలిపింది. వెల్స్పన్ మిచిగాన్ ఇంజినీర్స్ లిమిటెడ్‌లో వాటాను వెల్స్పన్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కొనుగోలు చేసిందని వెల్లడైంది. అయితే సెప్టెంబరు 2024లో ప్రముఖ ఇన్వెస్టర్ విజయ్ కేడియా పటేల్ ఇంజినీరింగ్ కంపెనీలో ఉన్న 1.20 కోట్ల షేర్లను విక్రయించినట్లు వెల్లడైంది. దీంతో కంపెనీలో ఆయనకున్న 1.42 శాతం వాటాలు చేతులు మారాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం సెప్టెంబర్ 2024 నాటికి పటేల్ ఇంజినీరింగ్ ప్రమోటర్ల వాటాలో 88.7 శాతం తాకట్టులో ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14